WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, ఏప్రిల్ 3, 2024 | సంపుటి - 20 | సంచిక 203 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar



## భూకబ్జా కేసులో కెసిఆర్ అన్న కుమారుడు

### కన్నారావును అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్, నినాదం న్యూస్ :

అవినీతి, అక్రమాల కేసులు కల్వకుంట్ల కుటుంబంలో అరెస్టు లకు దారితీస్తున్నాయి. ఇటీవల ఎమ్మెల్సీ కవిత లిక్కర కేసులు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకరు అరెస్ట్ అయ్యారు. మాజీ సీఎం కేసీఆర్ సోదరుడి కుమారుడు కల్వకుంట్ల తేజేశ్వర్ రావు అలియాస్ కన్న రావును ఆదిభట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను పోలీసులు రిమాండ్ చేయనున్నారు.

02

# టార్గెట్ 400 సీట్లు

## లక్ష్యంగా బిజెపి పావులు

- విపక్ష పార్టీలకు ఊపిరి సల్పని విధంగా కేసులు
- నిధులు లేక నీరసిస్తున్న కాంగ్రెస్
- బిజెపి 50 శాతం ఓట్లను సాధించగలదా అనే చర్చ

దేశంలో 400కు పైగా సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ ఎప్పుడూ 50 శాతం ఓట్లు సాధించలేకపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ తన లక్ష్యాన్ని ఎలా చేరుకోగలదా లేదా అనేది ఆసక్తి రేపుతోంది.

400 సీట్లను గెలుచుకోవాలనే లక్ష్యంతో బిజెపి వ్యూహాలను సిద్ధం చేస్తోంది. మరోవైపు ఓట్ల శాతాన్ని 50 శాతానికి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. 400 సీట్లు వచ్చినా బీజేపీ 50 శాతం ఓట్లను సాధించగలదా అనేది రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. 400 సీట్లు ఒక పార్టీ సాధించడం ప్రస్తుత పరిస్థితుల్లో అసాధ్యం గతంలో కాంగ్రెస్‌కు పోటీగా ఇతర పార్టీలు అంతగా ప్రభావం చూపించకపోవడంతో ఆ పార్టీ ఎక్కువ సీట్లతో అధికారాన్ని చేపట్టగలిగింది.

న్యూఢిల్లీ,ఏప్రిల్2 (నినాదం న్యూస్):

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు బిజీగా ఉన్నా యి. అధికారం కోసం ఎన్డీయే, ఇండియా కూటమి పోటీపడుతు న్నాయి. వరుసగా మూడోసారి విజయం సాధించి.. హ్యాట్రిక్ కొట్టే లక్ష్యంతో బీజేపీ దూసుకె ళ్తోంది. అడ్డుగా ఉన్న విపక్ష పార్టీలను బొక్కలో తోసే ప్రయ త్నాలు మరోవైపు చురుకుగా సాగుతున్నాయి. కేజ్రీవాల్‌ను ఇప్పటికే లోపలేశారు. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఊచలు లెక్కించేలా చేశారు. కాంగ్రెస్ మెడలు వంచి ఐటి కేసులతో ముప్పుతిప్పలు పెడుతున్నారు. మరోవైపు కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు జీవన్మ రణ సమస్యగా మారాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవకుంటే మరో ఐదేళ్లు ఆగాల్సి ఉంటుంది.

తరువాయి 2లో..



## సైబర్ పోలీసు తోడు.. కేటుగాళ్లకు ముకుతాడు

- ఇకపై సైబర్ బాధితులకు సత్వరసాయం
- లక్షకు పైన సొమ్ముకో ల్పోయిన నేరాలకూ పరిష్కారం
- సైబర్ క్రైం పోలీసు స్టేషన్ ప్రారంభంలో సిపి శ్రీనివాస్



02

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి02(నినాదం న్యూస్):

ఈ మధ్యకాలంలో ప్రతీ చోటా వినబడుతున్న మాట సైబర్ క్రైం. ఎక్కడికక్కడ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా క్షణకాలంలో లక్షలాది రూపాయలు ఖాతాల్లోంచి కళ్లముందే ఖాళీఅ వుతున్నాయి. ఈ తరహా నేరాలను అదుపుచేసి సైబర్ కేటుగాళ్లకు ముకుతాడు బిగించేం దుకు రామగుండం పోలీసు సైతం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు కమిషనరేట్ పరిధి పెద్దపల్లి మంచిర్యాల జిల్లాలకు కలిపి ఓ సైబర్ క్రైం స్టేషన్ ను ఏర్పాటుచేసింది. బాధ్యునిగా ఓ సమర్ధతగల అధికారిని ఏసిపిగా నియమించింది.

### రామగుండంలో సైబర్ పోలీసు సేవలు

ఎలాంటి అశాంతికి తావులేకుండా ప్రస్తుతం కొనసాగుతున్న శాంతిభద్రతల మాదిరిగానే ఇకపై సైబర్ క్రైం సేవల్ని సైతం కమిషనరేట్ పోలీసు అందిస్తుందని రామగుండం సిపి ఎం శ్రీనువాస్ తెలిపారు పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు, బాధితులకు సత్వర సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించడం జరిగిందన్నారు. సదరు స్టేషన్ కు పర్యవేక్షణాధికారిగా ఏసీపీ ఎం వెంక టరమణను నియమించినట్లు పేర్కొన్నారు.

# భయపెడుతున్న ఎండలు

### రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

### పలు ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ

హైదరాబాద్,ఏప్రిల్2(నినాదం న్యూస్):

వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగు తూనే ఉన్నాయి. ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట



ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటిపోగా, వాతావరణ శాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో ..

పలు ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ.. ఇళ్ల నుంచి బయటికి రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే ముమ్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు.

తరువాయి 2లో..

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

### మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సీరియస్

### కోర్టుకు వెళతానని

హైదరాబాద్:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతోనే తమ ఫోన్‌లను ట్యాపింగ్ చేశారంటూ ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో సంచలనం రేపుతు న్నాయి. ఫోన్ ట్యాపింగ్ వార్తలపై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ నేతలు, మంత్రిపై తీవ్రస్థాయిలో విరుచుకుప డ్డారు. అవసరమైతే కోర్టుకు వెళ్తానంటూ హెచ్చరించారు. నాపై ఫోన్ ట్యాపింగ్ ఆరోప ణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్



నేతలు, మంత్రి కొండా సురేఖ పై కోర్టుకు వెళ్తానని అన్నారు. న్యాయపరంగా నాపై చేస్తున్న అబద్ధపు ఆరోపణలు ఎదు ర్కొంటానని తెలిపారు.

02

## ఖమ్మం, కరీంనగర్‌లపై వీడని ఉత్కంఠ

### ఖమ్మం విషయంలో పెరిగిన పోటీ

### కడియం కావ్యకు సీటుతో వరంగల్‌లో మారుతున్న సమీకరణాలు

న్యూఢిల్లీ, నినాదం న్యూస్:

వరంగల్ లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కడియం కావ్యకు కేటాయించింది. అయితే ఖమ్మం విషయంలో మాత్రం ఎలాంటి స్పష్టత రావడం లేదు. ఇక్కడ పోటీ ఎక్కువగా ఉండడం కారణంగా చెబుతున్నారు. వరంగల్‌లో కావ్యకు సీటుతో సమీకరణాలు మారుతు న్నాయి. ఈ మేరకు సోమవారం రాత్రి ఏఐసీసీ అధికారిక ప్రకటన చేసింది. భారాస అభ్యర్థిగా ప్రకటిం చిన తర్వాత ఆ అవకాశాన్ని వదులుకొని తండ్రి కడియం



శ్రీహరితోపాటు కాంగ్రెస్‌లో చేరిన ఆమెకు అనుకున్నట్లు గానే సీటు కేటాయించారు. దీంతో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలోని 14 సీట్లకు

తరువాయి 2లో..

## కిషన్ రెడ్డితో ఒరిగిందేమీ లేదు

- తెలంగాణకు ఆయన చేసింది శూన్యం
- దానం నాగేందర్‌ను గెలిపించే బాధ్యత నాదే
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్: సికింద్రాబాద్ ఎంపిగా, మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని అందుకే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ పార్టీదే నని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి ఈ దఫ గెలవడం అసాధ్యమని అన్నారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని అన్నారు. ఇదే సమయంలో కేంద్రమం త్రిగా ఉండి సికింద్రా బాద్‌కు కిషన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.

## ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు

### హరీష్, కొత్త ప్రభాకర్‌లపై ఆరోపణలు

### మెదక్ ఎంపి అభ్యర్థి రఘునందన్‌పై కేసు

వివరాలు 2లో..



## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయిన రైతులు

### రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

### రూ.2లక్షల రుణమాఫీ ఏమయ్యిందో చెప్పాలి

### కరీంనగర్ రైతుదీక్షలో ఎంపి బండి సంజయ్

కరీంనగర్,ఏప్రిల్2(నినాదం న్యూస్):

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ విమ ర్శించారు. కరీంనగర్ లో ఆయన రైతు దీక్ష చేపట్టారు. వంద రోజుల్లో రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తానన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదని, పంట నష్టపోయిన రైతులకు పరిహారంలో జాప్యమెందు కని నిలదీశారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టడంతో రైతులకు భరోసా ఇచ్చేందుకే 'రైతు దీక్ష' చేపట్టి నట్లు చెప్పారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో రైతులతో కలిసి బండి సంజయ్ 'రైతు దీక్ష' కొనసాగిం చారు.




## లోక్‌సభలో బిఆర్ఎస్‌తోనే మా పోటీ

### వరంగల్‌లో బిజెపికి అడ్రస్ లేదు

### అందరినీ కలుపుకొని వెళతాను

### లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్య వెల్లడి

వరంగల్, నినాదం న్యూస్:

లోక్‌సభ ఎన్నికల్లో తమకు బీఆర్ఎస్‌తోనే పోటీ అని, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పోటీలోనే లేదని, బీఆర్ఎస్ ఆరోపణలను పట్టించు కోమని వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ.. తనకు ఎంపీ టికెట్ రావడంపై కాంగ్రెస్‌లో ఎలాంటి అసంతృప్తి లేదని.. ఎన్నికల్లో అందరినీ కలుపుకుని వెళ్తామని స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్యం, విద్యపై దృష్టి పెడతామని, వరంగల్ సమస్యలపై పోరాడతామని కావ్య అన్నారు.

తరువాయి 2లో..

## నా అనుకున్న వాళ్లను నాశనం చేశాడు

04

### వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు



# టార్గెట్ 400 సీట్లు

**మొదటిపేజీ తరువాయి**

విక్ష పార్టీలతో కలసి ఇండియా కూటమి ఏర్పాటు చేసినందున గెలుపు లక్ష్యంగా పోరాడుతోంది. అయితే నిధుల సమస్య కూడా తీవ్రంగా వెన్నాడుతోంది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడంతో పాటు.. స్వతంత్ర భారత దేశంలో ఇప్పటివరకు 17 సార్లు లోక్‌సభ ఎన్నికలు జరగాయి. 10 సార్లు మాత్రమే పూర్తి మెజారిటీతో ఒకే పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోగలిగింది. కాంగ్రెస్ ఏడుసార్లు, బీజేపీ రెండుసార్లు, జనతా పార్టీ ఒకసారి పూర్తిస్థాయి మెజార్టీ సీట్లు గెలుపొందాయి. 7 సార్లు లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాలేదు. దేశంలో ఇప్పటి వరకు అత్యధిక సీట్లు, ఓట్లు 1984లో కాంగ్రెస్ పార్టీ సాధించింది. అదికూడా ఇందిర హత్యానంతరం రాజీవ్ పగ్గాలు చేపట్టినప్పుడు మాత్రమే సాధ్యం అయ్యింది. ఇందిరా గాంధీ హత్యానంతరం 1984లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 48.1 శాతం ఓట్లతో 415 సీట్లు గెలుచు కోగలిగింది. 415 సీట్లను గెలుచుకున్నప్పటికీ కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లు 50 శాతం దాటలేదు. ఇందిరా గాంధీ హత్య తర్వాత దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ 48.1 శాతం ఓట్లతో 415 సీట్లు గెలుచు కోగలిగింది, ఇది ఇప్పటి వరకు అతిపెద్ద రికార్డు. కాంగ్రెస్ 7 సార్లు పూర్తి మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా ఒక్కసారి కూడా 50 శాతం ఓట్లు సాధించలేకపోయింది. ప్రస్తుతం బీజేపీ మాత్రం 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలవడమే కాకుండా 50 శాతం ఓట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2024 ఎన్నికల్లో తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు బీజేపీ అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. 50 శాతం ఓట్లు దాటాలంటే బీజేపీకి 2019 కంటే 12 శాతం అధికంగా ఓట్లు రావాలి. దీనికోసం ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు చిన్న పార్టీలతో బీజేపీ చేతులు కలిపింది. ఇప్పటి వరకు ఉత్తరాదిలోనే అత్యధిక సీట్లు సాధించిన బిజెపి ఇప్పుడు దక్షిణాదిలో కూడా సీట్లు సాధించేలా పొత్తులకు శ్రీకారం చుట్టింది. అయోధ్యతో కొంత మార్పు వచ్చిందని భావిస్తోంది. ఈ ఎన్నికల్లో కమలం పార్టీ తన లక్ష్యాన్ని చేరుకుంటుందా లేదా అనేది జూన్4న తేలిపోనుంది.

# భయపెడుతున్న ఎండలు

**మొదటిపేజీ తరువాయి**

సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయంటే సూర్యుడి విశ్వరూపం ఏ రేంజ్‌లో ఉందో అర్థంచేసుకోవచ్చు. ఒకవైపు ఎండలు దంచికొడుతుంటే, ఇంకోవైపు వడగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ తెలంగాణలో 16 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 37 మండలాలకు వార్నింగ్ ఇచ్చింది. అత్యవసరమైతే తప్ప, మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావొద్దని ఐఎండీ చెబుతోంది. ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది ఇప్పుడున్న ఉష్ణోగ్రతలు శాంపిల్స్ మాత్రమేనని, ముందుముందు ఇంకా పెరుగుతాయంటోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తోంది వాతావరణశాఖ. అందుకే అత్యవసరమైతే తప్ప, మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావొద్దని చెబుతోంది. తెలుగు రాష్టాల్లో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. సాధారణం కంటే 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్టాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఏపీలో మంగళవారం 37 మండలాల్లో వడగాల్పుల ముప్పు అధికంగా ఉంటుందని వెల్లడిరచారు. అటు, తెలంగాణలోని 15 జిల్లాల్లో వడగాల్పుల ముప్పు ఎక్కువగా ఉంటుందని ఐఎండీ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు అధికారులు అలర్ట్ జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరం అయితే తప్ప పగటిపూట బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో సగటున 40 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని.. రాబోయే 5 రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ బయటకు వచ్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంచినీరు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని.. ఎక్కువగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

**మొదటిపేజీ తరువాయి**

నిరాధారమైన, మతిలేని ఆరోపణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు మంత్రి కొండా సురేఖ, కేకే మహేందర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లీగల్ నోటీసులు.. పరువు నష్టం దావాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాస్తవాలను సరి చూసుకోకుండా... ఇలాంటి వార్తలను ప్రచురించే మీడియా సంస్థలకు కూడా లీగల్ నోటీసులు పంపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపుతుందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో తవ్వే కొద్దే అనేక సంచనల విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ అయ్యారు. అలాగే ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు ఏ1 నిందితుడిగా ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌పై కేసు నమోదైన వెంటనే ఆయన అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్ ఆదేశాల మేరకే హార్డ్ డిస్కులను ప్రణీత్‌రావు ధ్వంసం చేసినట్లు విచారణలో నిర్ధారణ అయ్యింది. ప్రస్తుతం వాటిని రికవరీ చేసిన పోలీసులు.. డిస్కుల నుంచి సమాచారాన్ని రిట్రీవ్ చేసే పనిలో పడ్డారు. మరోవైపు ప్రణీత్ రావుతో పాటు మాజీ అధికారి రాధాకిషన్ రావును కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన రిమాండ్ రిపోర్టులో పోలీసులు సంచలన విషయాలు బయటపెట్టారు. బీఆర్ఎస్ కోసం పోలీసులు డబ్బును తరలించడం.. ప్రత్యర్థి పార్టీలకు సంబంధించిన నగదును సీజ్ చేయడం వరకు ప్రభాకర్‌రావు 'స్పెషల్ ఆపరేషన్ టీమ్' విధులను రాధాకిషన్ వివరించినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది. పదవీ విరమణ చేసిన ప్రభాకర్‌రావును ఇంటెలిజెన్స్ చీఫ్(ఓఎస్‌డీ)గా నియమించడం గత ప్రభుత్వ పెద్దల వ్యూహాత్మక చర్య అని రాధాకిషన్‌రావు పేర్కొన్నట్లు దర్యాప్తు అధికారులు రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడిరచారు. ఈ క్రమంలో కేటీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటూ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు బీఆర్ఎస్‌లో తీవ్ర కలవరాన్ని రేపుతున్నాయి. అవి నిరాధారమైన ఆరోణలని కేటీఆర్ చెప్పినప్పటికీ ఈ వ్యవహారనికి సంబంధించి పార్టీ అధినేత కేసీఆర్ నుంచి ఎలా స్పందిస్తారన్నది చూడాలి.

# సైబర్ పోలీసు తోడు.. కేటుగాళ్లకు ముకుతాడు

**మొదటిపేజీ తరువాయి**






ఇన్‌స్పెక్టర్ కృష్ణ మూర్తితో పాటు హెచ్‌సీలు, ఏడుగురు కానిస్టేబుళ్ల బృందం సైబర్ బాధితులకు అందుబాటులో ఉంటారని తెలిపారు.బాధితులకు సత్వర సహాయం అందించడం, సైబర్ క్రైమ్ కేసులు నమోదు చేయడం, ఆపై దర్యాప్తు చేసి నేరస్థులను అరెస్టు చేయడం మొదలగునవి వీరి ప్రధాన బాధ్యతలుగా ఉంటాయని సిపి తెలిపారు. అదేవిదంగా బాధితులు లక్ష రూపాయలకు మించి సైబర్ మోసాలకు గురైతే ఈ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, సదరు ఫిర్యాదులపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేస్తామన్నారు. అంతకన్నా తక్కువగల సైబర్ నేరాలపై బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లోనే ఫిర్యాదు చేయవచ్చని సీపీ తెలిపారు. సైబర్ మోసానికి గురైన బాధితులు వెంటనే 1930కి కాల్ చేయడం లేదా www.cybercrime. gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయొచ్చని ఆయన వివరించారు. అంతకు ముందు కమిషనరేట్ ఆవరణలోని పాత కమిషనరేట్ భవనంలో నూతనంగా ఏర్పాటుచేసిన సైబర్ క్రైం పోలీసు స్టేషన్ ను సిపి ఎసిపి,ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు.

**వ్యక్తిగత వివరాలు ఎవ్వరికీ ఇవ్వకూడదు**

**- సైబర్ క్రైం ఎసిపి ఎం వెంకటరమణ**

ఈ సందర్భంగా ఏసిపి వెంకటరమణ మాట్లాడుతూ.. ఏ బ్యాంకూ ఎవరి వ్యక్తిగత వివరాలు అడగదన్నారు. తమరిని ఎవరైనా ప్రలోభపెట్టే ప్రయత్నం చేసినా అనుమానం వచ్చేట్టు ప్రవర్తించినా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ ని సంప్రదించాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు గోప్యంగ ఉంచుకోవటంమంచిదని వాట్స్ అప్, పేస్ బుక్ లలో వచ్చే అనవసరమైన లింక్ లు ఓపెన్ చేయటం, అతి తక్కువ ధరకు వచ్చే వస్తులకోసం తమ ఖాతా వివరాలు ఇవ్వడం అత్యంత ప్రమాదమే అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రయోగాల్లో ప్రాధాన్యం**

**'ప్రభావిత' పనితనం..**

ప్రస్తుత సైబర్ క్రైం ఏసిపి వెంకటరమణకు రామగుండం కమిషనరేట్‌లో ప్రత్యేక మార్కు ఉంది. 1991 ఎస్సై బ్యాచ్ కు చెందిన వెంకటరమణ ప్రస్తుత కమిషనరేట్ పరిధిలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన పెద్దపల్లి,మంచిర్యాల రెండుజిల్లాల్లోని పెద్దపల్లి,కమాన్ పూర్,గోదావరిఖని 2 టౌన్,చెన్నూర్ తదితర ప్రాంతాల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి తనపనితనాన్ని నిరూపించుకున్నారు. ఇక ప్రయోగాల విషయానికొస్తే కమిషనరేట్ ఏర్పాటు అనంతరం వినియోగంలోకి తెచ్చిన ఎస్బీ,ట్రాఫిక్ మొదలగు విభాగాలకు బాధ్యునిగా తన ఘనతను ఇదివరకే రుజువు చేసుకున్నారు. ప్రస్తుతం నూతనంగా ఏర్పాటైన సైబర్ క్రైం స్టేషన్ కు సైతం తొలి ఏసిపి గా నియమితులైన సందర్భంగా ఇక తమకు సైబర్ సమస్యల బాధలుండవని కమిషనరేట్ పరిధి ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# భూకబ్జా కేసులో కెసిఆర్ అన్న కుమారుడు

**మొదటిపేజీ తరువాయి**

హై కోర్టులో కన్నారావు బెయిల్ తిరస్కరణకు గురయ్యింది. రెండుసార్లు ముందస్తు బెయిల్ కోసం కన్నా రావు ప్రయత్నం చేశాడు. మన్నెగూడలో 2 ఎకరాల భూమి కబ్జాకు కన్నారావు అండ్ గ్యాంగ్ యత్నించింది. కన్నారావుతో పాటు 38 మందిపై కేసులు నమోదయ్యారు. కన్నారావు కోసం పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. కన్నారావుపై వివిధ సెక్షన్ల సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. ఓ భూఆక్రమణ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కన్నారావు సింగపూర్ పరారైనట్టు కొద్ది రోజుల క్రితం వార్తలొచ్చాయి. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మన్నెగూడ పరిధి సర్వే నంబర్ 32లో ఉన్న 2.15ఎకరాలకు సంబంధించిన భూవివాదంపై ఓఎస్ఆర్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ శ్రీనివాస్ ఈ నెల 3న ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కల్వకుంట్ల కన్నారావు సహా 38 మందిపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కన్నారావు ప్రధాన అనుచరుడు డేనియల్ సహా ఎనిమిది మందిని ఇప్పటిదాకా రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో జక్కిడి సురేందర్‌రెడ్డి, జక్కిడి హరినాథ్, కల్వకుంట్ల తేజేశ్వర్‌రావు అలియాస్ కన్నారావు, శివ, డేనియెల్ ప్రధాన నిందితులుగా ఉన్నారు. వీళ్లలో నలుగురిని ఇప్పటికే రిమాండ్ చేశారు. అయితే, తనపై ఆదిభట్ల పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేసేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కన్నారావు ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేసింది. ఆ సమయంలో కన్నారావు పరారీలో ఉన్నారు. పోలీసుల అదుపులో ఉన్న డేనియల్ ఇచ్చిన సమాచారం ప్రకారం కన్నారావు సింగపూర్ పారిపోయినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో కల్వకుంట్ల కన్నారావును పట్టుకునేందుకు అప్పటి నుంచి ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఎట్టకేలకు ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు.



# ఖమ్మం, కరీంనగర్‌లపై వీడని ఉత్కంఠ

**మొదటిపేజీ తరువాయి**

అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ స్థానాలపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. ఖమ్మం స్థానంపై కాంగ్రెస్‌లోని అన్నివర్గాలూ గురిపెట్టడంతో పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయానికి రాలేకపోతోంది. ఇప్పటివరకు ఈ స్థానం కోసం వరంగల్ మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురామిరెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ్‌కుమార్ పోటీపడుతున్నారు. తాజాగా అదే జిల్లాకు చెందిన ఓ మీడియా సంస్థ అధిపతి కూడా రంగంలోకి దిగినట్లు సమాచారం. దీంతో ఈ సీటుపై నెలకొన్న ఉత్కంఠ మరింత ఎక్కువైంది. సీఈసీ సమావేశానంతరం రేవంత్‌రెడ్డి, మల్లు భట్టివిక్రమార్క.. కేసీ వేణుగోపాల్ ఇంటికివెళ్లి ఈనెల 6న తుక్కుగూడలో తలపెట్టిన కాంగ్రెస్ జనజాతర సభ సన్నాహక ఏర్పాట్లపై చర్చించారు. సభ నాటికి అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని పార్టీ వర్గాలు వెల్లడిరచాయి. సోమవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్లమెంటరీ పార్టీ నేత సోనియాగాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో జరిగిన కేంద్ర ఎన్నికల కమిటీ(సీఈసీ) సమావేశంలో పెండిరగ్ స్థానాలపై చర్చించారు. ఇందులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీలు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేశారు. కమిటీ సభ్యుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇతర పనుల వల్ల హాజరుకాలేకపోయారు. వరంగల్ అభ్యర్థిపై మాత్రమే ఏకాభిప్రాయం కుదరడంతో అధికారికంగా ప్రకటించారు. మిగిలిన మూడు స్థానాలకు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పేర్లు పరిశీలనలో ఉండటంతో వాటి ప్రకటనను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ స్థానానికి ఇబ్రహీం అలీ మస్కతీ, సమీర్‌ఖాన్‌లలో ఎవరో ఒకరి పేరును ప్రకటించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. కరీంనగర్ అభ్యర్థిత్వం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు, తీన్మార్ మల్లన్నల మధ్య దోబూచులాడుతోంది. ఇందులో రాజేందర్‌రావుకు సిటింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల మొగ్గు కొంత ఎక్కువగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో స్థానిక సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని ఎవరో ఒకరి పేరును ఖరారు చేయొచ్చన్న అభిప్రాయం పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది.

# కిషన్ రెడ్డితో ఒరిగిందేమీ లేదు

**మొదటిపేజీ తరువాయి**



సికింద్రాబాద్ ఎంపీగా దానం నాగేందర్‌ను గెలిపించడమే మా బాధ్యత అని వ్యాఖ్యలు చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం తుక్కుగూడలో కాంగ్రెస్ బహిరంగ సభ ఏర్పాటుపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ..'సభకు 10 లక్షల మందిని తరలిస్తాం. ఏప్రిల్ ఎనిమిదో తేదీన నాంపల్లిలో ఫిరోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఉంటుంది. బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం. భువనగిరి, నల్లగొండలో ఖచ్చితంగా గెలుస్తాం. సికింద్రాబాద్‌లో కూడా దానం నాగేందర్‌ను గెలిపిస్తాం. దానం గెలుపు బాధ్యత మాదే. తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా ఈసారి గెలిచాం. బీఆర్ఎస్ పార్టీది కుటుంబ పాలన. మాజీ మంత్రి హరీష్‌రావు మాటలకు అర్థం లేదు. కేసీఆర్ చేసిన పాపాలకు వర్షాలు కూడా పడటం లేదు. కేసీఆర్ కేబుల్ బ్రిడ్జి వేసి హైదరాబాద్ అభివృద్ధి అంటున్నాడు. 40వేల కోట్లతో మూసి ప్రాజెక్ట్‌ను ప్రక్షాళన చేసి అభివృద్ధి చేస్తాం. కేంద్రమంత్రిగా ఉండి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌ను పట్టించుకోలేదు. ఎలాంటి అభివృద్ధి చేయలేదు. కిషన్ రెడ్డి మతాల మధ్య గొడవలు పెట్టి గెలవాలని చూస్తున్నాడు. అది సాధ్యం కాదు. కాంగ్రెస్ కచ్చితంగా 14 సీట్లు గెలుస్తుంది' అని కామెంట్స్ చేశారు. దానం నాగేందర్ మాట్లాడుతూ..'సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి కోమటిరెడ్డి ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాను. రాబోయే ఎన్నికల్లో నేను గెలవడానికి అందరి సహకారం కావాలి. తుక్కుగూడ సభ విజయవంతం చేయడానికి సమావేశమయ్యాం' అని వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి, ఏప్రిల్ 2: తుక్కుగూడలో ఈనెల 6న బహిరంగ సభకు కాంగ్రెస్ సన్నాహాలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యేలు, మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తుక్కుగూడలో బహిరంగ సభ ఏర్పాట్లపై సమావేశం అయ్యామని.. 10 లక్షల మందిని బహిరంగ సభకు తరలిస్తామని తెలిపారు. సికింద్రాబాద్ ఎంపీగా నాగేందర్‌ను గెలిపించడమే తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. 8న నాంపల్లిలో ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఉంటుందన్నారు. బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని.. భువనగిరి, నల్లగొండ ఖచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లో నాగేందర్‌ను కూడా గెలిపిస్తామన్నారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శించారు. కాంగ్రెస్ 10 ఏండ్లు అధికారంలో లేకున్నా ఈసారి గెలిచామన్నారు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా సికింద్రాబాద్‌ను పట్టించుకోలేదని, అభివృద్ధి చేయలేదని అన్నారు. కిషన్ రెడ్డి మతాల మధ్య గొడవలు పెట్టి గెలవాలని చూస్తున్నారని.. అది సాధ్యం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 40 వేల కోట్లతో మూసీ ప్రాజెక్టును ప్రక్షాళన చేసి అభివృద్ధి చేస్తామన్నారు. కేసీఆర్ కేబుల్ బ్రిడ్జ్ వేసి హైదరాబాద్ అభివృద్ధి అని అంటున్నారని.. హరీష్ రావు మాటలకు అర్థం లేదని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన పాపాలకు వర్షాలు పడటం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# లోక్‌సభలో బిఆర్ఎస్‌తోనే మా పోటీ

కాంగ్రెస్ పార్టీలో చేరిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యను వరంగల్ అభ్యర్థిగా నిర్ణయించింది. సోమవారం జరిగిన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఆమె పేరును ఖరారు చేశారు. మొత్తం నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండగా.. కేవలం వరంగల్‌కు మాత్రమే ఖరారు చేసి మరో 3 స్థానాలను పెండిరగ్‌లో పెట్టారు. కడియం కావ్య తొలుత వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపిక కాగా, ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు ఆ పార్టీకి ప్రతికూలంగా మారడంతో పోటీ నుంచి విరమించుకుని తండ్రితోపాటు కాంగ్రెస్‌లో చేరారు. కాగా.. కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఖమ్మం నుంచి రెడ్డి వర్గానికి చెందిన నేతను ఎంపిక చేస్తే.. కరీంనగర్ నుంచి బీసీ వర్గానికి చెందిన నేతను బరిలోకి దించే అవకాశాలున్నాయి. అయితే కరీంనగర్ నుంచి ఇప్పటివరకూ చర్చకు వచ్చిన బీసీ, రెడ్డి, వెలమ సామాజికవర్గాల నేతల పేర్లను సీఈసీ భేటీలో నేతలు తిరస్కరించినట్లు సమాచారం. దీంతో ఆ స్థానానికి బీసీ అభ్యర్థిని ఎంపిక చేసి గెలిపించే బాధ్యతను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అప్పజెప్పాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కరీంనగర్‌కు బీసీ అభ్యర్థి ఖరారైతే.. ఖమ్మం నుంచి రెడ్డి సామాజికవర్గం నేతను అభ్యర్థిగా ఖరారు చేయడం ఖాయమని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఖమ్మం రేసు నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తన భార్య నందిని పేరును ఉపసంహరించుకున్నట్లు తెలిసింది. ఈ రీత్యా ఖమ్మం నుంచి పొంగులేటి ప్రసాద్ రెడ్డినే ఖరారు చేసే అవకాశాలు లేకపోలేదని పార్టీ వర్గాలు తెలిపాయి.

# కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయిన రైతులు

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి ఓటేసిన రైతులు మోసపోయారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చేతులెత్తేసిందన్నారు.కోట్లాది రూపాయల ప్రకటనలతో 6 గ్యారంటీలను అమలు చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు?. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదు?. వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ ఏమైందని బండి సంజయ్ ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనయ్ వెంటనే బోనస్ ప్రకటించాలన్నారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు తీసుకురాలేదు?. అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికందిన పంట నీళ్లపాలైందన్నారు. అకాల వర్షాలకు రాలిపోయిన మామిడి పిందెలను, రాలిన వడ్ల కంకులను మీడియాకు చూపిస్తూ. సాగునీరు లేక పంట ఎండిపోయి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.10 వేల సాయం ప్రకటించిన ప్రభుత్వం ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేస్తోందని, రైతులు కష్టాల్లో ఉన్నారని, రూ.10 వేల సాయం సరిపోదన్నారు. తక్షణమే ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని,అట్లాగే రైతు భరోసా పేరుతో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు చెల్లించాల్సిందేనన్నారు. రైతు కూలీలకు సైతం ఏటా రూ.12 వేల ఇవ్వాల్సిందే. కేంద్రం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయరు? పంటల బీమాను అమలు చేయరు.. రైతులెలా బతకాలన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా తక్షణమే వడ్ల కొనుగోలు చేయాల్సిందేనని బండి సంజయ్ స్పష్టం చేశారు. వడ్ల కల్లాల వద్ద బస చేసి.. రైతులు పడుతున్న బాధలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, వడ్ల కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు.

## ఎన్నికలు వచ్చాయి కాబట్టి కేసీఆర్ వచ్చాడు

**మీడియా సమావేశంలో మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ ఓసిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ కొత్త డ్రామాకు తెర తీశారు. గతంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన వారికి ఆర్థిక సహాయం చేయలేదు. 100 రోజులో 5 గ్యారెంటీలను అమలు చేశాం. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలైందని, కవిత మద్యం కేసులో జైలులో ఉందని, కేటీఆర్ ఫోన్ టాంపరింగ్‌లో సిని హిరోయిన్ లను బెదిరింపులకు పాల్పడ్డారని, రైతులకు రాయితీలను ఎత్తివేసి, రైతు భీమా ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు కేసీఆర్ కు లేదని, మంత్రి విమర్శించారు. ఎన్నికలు వచ్చాయి కాబట్టి కేసీఆర్ ఫాంహౌస్ ను విడిచి వచ్చాడు. ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసి, రాష్ట్రంను అప్పులపాలు చేశారని, మంత్రి అన్నారు. రాబోయే పార్లమెంట్ లో ఎన్నికల్లో భారాసకు ఓటమి తప్పదని, కాళేశ్వరం ప్రాజెక్టు భారాస పాలనలో దెబ్బతిందని, దెబ్బతిన్న రెండు ప్రాజెక్టుల రూపకల్పన చేసింది ఇంజనీర్ కేసీఆరే అని మంత్రి అన్నారు. నిర్మాణ లోపంతోనే కాళేశ్వరం దెబ్బతిందని, అధికారం కోల్పోవడం తో కేసీఆర్, కేటీఆర్ అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. భారాస పార్టీ త్వరలో కనుమరుగవుతుందని, కేసీఆర్ పాలనలో విద్యుత్ సంస్థలు అప్పులపాలైయ్యాయని, త్వరలో కేసీఆర్ కూడా శ్రీకృష్ణ జన్మస్థానానికి పోయే అవకాశం ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ మాట తీరు మానుకోవాలని మంత్రి ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, కాంగ్రెస్ నాయకురాలు కడియం కావ్య, పాల్గొన్నారు.

## బిజెపి పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం: హాజరైన ఆలూరి



**పరకాల ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించేందుకు బిజెపి ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని దేశంలో డబుల్ ఇంజన్ సర్కారు రావడం ఖాయమని పరకాల గడ్డ బిజెపి అడ్డ అని రొమ్ము బిగించి చెప్పుకోవాలని వరంగల్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని మహాదేవ్ కన్వర్షన్ హాల్లో వరంగల్ పార్లమెంటు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ బిజెపి పరకాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ కాళీ ప్రసాద్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మరియు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి మరియు రాష్ట్ర నాయకులు మురళీధర్ రావు సభాధ్యక్షులు ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరూరి మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడం ఖాయమని ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా మన గెలుపు ఎవరు ఆపలేరు అని బూత్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ సన్నాక సమావేశానికిపరకాల నియోజకవర్గ పరిధిలోని పరకాల మున్సిపాలిటీ, నడికూడ, పరకాల రూరల్ మండలాల బూత్ అధ్యక్షులు, బూత్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురు ప్రసాద్, రాష్ట్ర నాయకులు కాలి ప్రసాద్, కౌన్సిలర్ జయంత్ లాల్, ఎస్సీ మోర్చ అధ్యక్షులు రాజ భద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవీరు, జిల్లా కార్యదర్శి రామన్న, బాబు యాదవ్, పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, రూరల్ అధ్యక్షుడు ముస్కే దేవేందర్, మండల అధ్యక్షులు రాజిరెడ్డి, నాయకులు కుక్కల విజయ్ కుమార్, వేనిశెట్టి శారద, పాల్గొన్నారు.

## పోలీస్ కస్టడీ నుంచి ఇద్దరు దొంగల పరారీ

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ఇద్దరు దొంగలు పరారీ అయ్యారు. ఈ సంఘటన మంగళవారం తెల్లవారు జామున జరిగింది.. ఇటీవల ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ఇళ్ళలో దొంగతనం చేసిన ముగ్గురిని సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని కస్టడీలో తీసుకొని విచారణ జరుపుతున్నారు. అందులో నుంచి మహారాష్ట్ర లోని నాందేడ్ జిల్లాకు చెందిన షేక్ సిరాజ్, నగరంలోని ఆటోనగర్ అక్బర్ బాగ్ చెందిన సయద్ జీషన్ పరారీ అయ్యారు. రాత్రి విధుల సమయంలో పోలీసులు ఏమార్పాటు గా ఉండడానికి గమనించి పోలీస్ పోలీస్ కస్టడి నుంచి ఇద్దరు దొంగలు పరారీ అవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వారికోసం గాలింపు జరుగుతోంది. పోలీసులు శివారు ప్రాంతాలకు చెందిన పోలీస్ స్టేషన్ ల అధికారులకు సమాచారం అందించి పరారీ అయిన వారిని పట్టుకుని ప్రయత్నంలో ఉన్నారు.

# కోరలు చాస్తున్న... బెట్టింగ్ మాఫియా

- ఒకపక్క రాజకీయ హోరు మరోపక్క బెట్టింగ్ జోరు
- వ్యసనంగా మారిన ఐపీఎల్ బెట్టింగ్
- ఈజీ మనీ కోసం యువకుల ఆరాటం
- ప్రతీ సంవత్సరం రూ. లక్షల్లో బెట్టింగ్
- వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే
- జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో నిఘ
- బెట్టింగ్ ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు
- సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



**కోదాడ, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):** సప్త వ్యాసనాలల్లో లేని కొత్త వ్యసనం ఒకటి.. దశాబ్ద కాలంగా రాష్ట్రంలోని పట్టణ , గ్రామీణ ప్రాంత యువతను పెడదోవ పట్టిస్తూ .. పీల్చి పిప్పి చేస్తోంది. ఆ వ్యసనం పేరే క్రికెట్ బెట్టింగ్ . గత పది పదిహేనేళ్ల క్రితం మొదలైన ఈ క్రికెట్ బెట్టింగ్ వ్యసనం.. మొదట్లో కేవలం ఇండియా టీమ్ ఆడే మ్యాచ్ లకు మాత్రమే ఉండేది. రాను రాను ఇది మరింత ముదిరి పాకాన పడింది. ఆడేది వన్డే నా.. ? లేక టెస్ట్ మ్యాచ్ అనే బేధం లేకుండా.. ఆడేది భారత జట్టా .. విదేశీ జట్టా అని చూసుకోకుండా గుడ్డెద్దు చేలో పడ్డ సామెతగా కొందరు క్రికెట్ ఆటపై పూర్తిగా అవగాహన లేకుండానే బెట్టింగ్ లకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా టి -20 మ్యాచ్ లు ప్రారంభమైనప్పటి నుంచి బెట్టింగ్ జాఢ్యం ఊపందుకుంది. దీనికి తోడు అగ్నికి ఆజ్యం పోసినట్లుగా ఐపిఎల్ యువతను మరింత కట్టి పడేసింది . ఎక్కువ మంది ఆదరించే క్రికెట్ పోటీలు ఒక వైపు, దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు మరోవైపు కొనసాగుతుండటంతో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా సందడి వాతావరణం నెలకొంది. గతంలో జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ కు బానిసై ఎంతో మంది యువత ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి ఒకే సీజన్ లో వరసగా సుమారు 90కి పైగా మ్యాచ్ లు జరుగుతుండటంతో .. బెట్టింగ్ ల జోరుకు అడ్డుకట్ట అనేదే లేకుండా పోయింది . ఏప్రిల్ 9వ తేదీ ఐపిఎల్ ప్రారంభం కావడంతో బెట్టింగ్ రాయుళ్ల హవా మొదలైంది. బెట్టింగ్ లకు బానిసలుగా మారిన చాలా మంది అమాయకులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా.. తమ కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. ఐపిఎల్ లో ప్రతి రోజు ఏదో ఒక క్రికెట్ మ్యాచ్ జరుగుతూనే ఉంది. కాబట్టి బెట్టింగ్ వ్యవహారం ముడుపువ్వులు ఆరు కాయలు అన్నట్లు సాఫీగా సాగిపోతుందని.. ఆనోట ఈ నోటా జనం చెప్పుకుంటున్నారు. అయితే ఈ బెట్టింగ్ లకు పాల్పడుతున్నవారిలో యువకులతో పాటు .. కొంతమంది ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులే ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి . ఆన్లైన్ ట్రాన్సక్షన్ వచ్చిన తరువాత నాలుగో కంటికి తెలియకుండా బెట్టింగ్ రాయుళ్ల పని మరింత సులువు గా మారినట్లుంది . సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా గుట్టు చప్పుడు కాకుండా క్రికెట్ బెట్టింగ్ వ్యవహారం సాగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారిచేస్తూనే ఉన్నారు. అయినా కొంత మంది మాత్రం బెట్టింగ్ లనే వృత్తిగా సాగిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ప్రధాన నగరాలైన ముంబై, హైదరాబాద్, వరంగల్, ఆంధ్రప్రదేశ్‌ల నుండి ఎక్కడిక్కడ గ్రూపులు ఏర్పాటు చేసి గతంలో బెట్టింగ్‌లకు పాల్పడిన వారితో వాట్సప్, ఆన్‌లైన్ లింక్‌ల ద్వారా ఈ బెట్టింగ్ దందా కొనసాగుతున్నట్లు సమాచారం. ఒక ప్రాంతానికి చెందిన వారికి లింకు పంపి వారికి అత్యంత నమ్మకమైన వ్యక్తులతో ఈ దందా కొనసాగిస్తున్నారు. రూ.1000 నుండి మొదలై లక్షల్లో బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే పలువురు బెట్టింగ్ లో జిల్లాలో పలువురు బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకున్నారనే గుసగుసలు వినవస్తున్నాయి. డబ్బు అత్యాశతో అప్పుల పాలవుతున్నారు. ఈ ఐపిఎల్ ముగిసే వరకు ఎన్ని కుటుంబాలు ఈ మాయకు బలవుతారోనని పలువురు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే..**

డిజిటల్ సేవలను మంచి పనులకు ఉపయోగించుకోవల్సింది పోయి చెడు మార్గానికి వినియోగించుకునేందుకే యువత మొగ్గు చూపుతోంది. మ్యాచ్‌కు సంబంధించిన ప్రతీ వ్యవహారం అంతా వాట్సప్, హైక్, మెసెంజర్‌ల రూపంలో ఆన్‌లైన్‌లోనే సాగుతోంది. మ్యాచ్ ప్రారంభమైన 20 నిమిషాల ముందే ఆయా జట్ల బలాబలాలపై రేటింగ్స్‌పై కాసేందుకు బుకీలకు సంబంధించిన ఏజెంట్లు యువతకు విషయాన్ని చేరవేస్తున్నారు. దీంతో యువత చిల్లిగవ్వ లేకపోయినా అప్పుగానో, వస్తువులు తాకట్టు పెట్టో డబ్బును బెట్టింగ్‌లో పెడుతున్నారు. పందెంలో గెలిచినా ఓడినా సరే డబ్బు కూడా ఆన్‌లైన్ లోనే బదిలీ అవుతోంది. ముఖ్యంగా ఆన్‌లైన్ సర్వీస్‌లు అయిన గూగుల్‌పే, పేటీఎం, ఫోన్‌పే యాప్‌ల నుంచి నగదును ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. క్యాష్‌లెస్‌గా ఈ వ్యవహారం జరుగుతుండడంతో ఎక్కడ ఏ చిన్న అనుమానం రాకుండా గుట్టుగా వ్యవహారం కొనసాగుతోంది. కాగా పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేస్తే ఇలాంటి బుకీల ఆటలు కట్టించడం పోలీసులకు కష్టమేమీ కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఐపిఎల్ క్రికెట్ టోర్నీ సందర్భంగా బెట్టింగ్ పై నిఘా**
**రాహుల్ హెగ్డే ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట**



ఐపీఎల్ క్రికెట్ నిర్వహణ సందర్భంగా జిల్లాలో బెట్టింగ్ లాంటి వాటిపై పోలీస్ శాఖ నిఘా ఉంచాం. బెట్టింగ్ అనేది ఒక విష సంస్కృతి అని దీనివల్ల జీవితాలు ఆర్థికంగా నష్టపోయి, కుటుంబాలు నాశనం అవుతున్నాయని, బెట్టింగ్ సంస్కృతికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలి. ముఖ్యంగా యువత బెట్టింగ్ మాఫియా మాయలో పడవద్దు. ఇది అత్యంత ప్రమాదకరమైనది వ్యసనం. పౌరులను, యువతను, విద్యార్థులను ఎవరైనా బెట్టింగులకు ప్రోత్సహించిన, బెట్టింగులు పెట్టడానికి ప్రలోభాలకు గురిచేసిన అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం. బెట్టింగ్ లకు పాల్పడేవారి, బెట్టింగ్ నిర్వాహకులు, మధ్యవర్తులు ఎవరైనా ఉంటే వారి సమాచారం స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు, సూర్యాపేట జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 8712686026 కు సమాచారం ఇవ్వాలి.

## హిందీ సదస్సు నిర్వహించిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర



(ఎడమ నుండి కుడి వరకు) డాక్టర్ రాజేంద్ర శ్రీవాస్తవ, డిజియంబీ కె. రాజేష్ కుమార్, జియంబీ ఆశీష్ పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రబీ అన్నులి ఆర్య, సెక్రటరీ, రాజభాష, హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వంబీ చిత్రదాటర్,జియంబీ సలీల్ విశ్వనాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎల్ఐసి మరియు హరి శంకర్ వాట్స్, జోనల్ మేనేజర్, ఢిల్లీ జోన్.

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** దేశ లోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మరియు భీమా కంపెనీల కోసం 'ఫ్యూచర్ బ్యాంకింగ్' అనే అంశంపై ఢిల్లీలో హిందీ సదస్సును నిర్వహించింది. కేంద్ర హెూం వ్యవహారాల శాఖ, రాజభాషా విభాగం కార్యదర్శి అన్నులి ఆర్య, ఐ.ఎ.ఎస్ ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశీష్ పాండే ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర జనరల్ మేనేజర్ చిత్రా దాటార్, జనరల్ మేనేజర్ (హెచ్ఆర్ %ు% రాజభాషా) కె. రాజేష్ కుమార్, ఢిల్లీ జోన్ జోనల్ మేనేజర్ శ్రీ హరి శంకర్ వాట్స్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (రాజభాషా) డాక్టర్ రాజేంద్ర శ్రీవాస్తవ్ లు పాల్గొన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ, ఆర్థిక సేవలు విభాగం డైరెక్టర్ జగజీత్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ధర్మబీర్ లు ఈ సదస్సుకు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. అనేక మంది ఉన్నతాధికారులు మరియు అన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మరియు బీమా సంస్థల హిందీ అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ముఖ్య అతిథి అన్నులి ఆర్య, ఐ.ఏ.ఎస్, ప్రసంగిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు వెన్నెముక అని అన్నారు. బ్యాంకులు బ్యాంకింగ్ సేవల ద్వారా ప్రభుత్వ పథకాలను కూడా అమలు చేస్తున్నాయని ఆమె చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంకింగ్‌లో హిందీ మరియు ప్రాంతీయ భాషల వాడకం చాలా ముఖ్యమైనదని, దూర ప్రాంతాల నుండి వచ్చే వినియోగదారులు కూడా దీని ద్వారా లబ్ధి పొందుతారని ఆమె అన్నారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మరియు ఇతర సంస్థలు ఈ విషయం లో చేస్తున్న ప్రయత్నాలను ఆమె అభినందించారు. జనరల్ మేనేజర్ (హెచ్ఆర్ , రాజభాషా) కె. రాజేష్ కుమార్ పాల్గొన్న అందరికీ స్వాగతం పలికారు. సదస్సులో "ఫ్యూచర్ బ్యాంకింగ్" అనే అంశంపై సెషన్లు మరియు ప్యానెల్ చర్చ జరిగాయి. బ్యాంక్ ఇన్ హౌస్ మ్యాగజైన్ "మహాబ్యాంక్ ప్రగతి" మరియు దాని బ్రెయిలీ వెర్షన్‌ను వేదికపై ఉన్న ప్రముఖులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్యాంకుకు చెందిన పలు హిందీ మొబైల్ యాప్‌లను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నిర్వహించిన ఆల్ ఇండియా హిందీ వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశీష్ పాండే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బ్యాంకింగ్ భవిష్యత్తును ఊహించడం చాలా ఆసక్తికరంగా ఉందని అన్నారు. సాంప్రదాయ బ్రాంచ్ బ్యాంకింగ్ నుండి ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ మరియు సంభాషణ బ్యాంకింగ్ వరకు మనం చాలా దూరం వచ్చామని ఆశీష్ పాండే అన్నారు. బ్యాంకులు మరియు ఏఐ సంస్థలు, క్లౌడ్ కంప్యూటింగ్ మరియు మెటావర్స్ వంటి లేటెస్ట్ టెక్నాలజీలను అవలంబించడం ద్వారా మార్కెట్ మరియు కొత్త తరం కస్టమర్ల అంచనాలకు అనుగుణంగా తమ ఉత్పత్తులను మార్చుకోవడం తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. హిందీ మరియు ప్రాంతీయ భాషలు మన ఆలోచనలను మరియు మన పథకాలను సుదూర ప్రాంతాలకు చేరవేయడానికి శక్తివంతమైన మాధ్యమాలు అని ఆశీష్ పాండే అన్నారు. ఢిల్లీ జోన్ జోనల్ మేనేజర్ హరి శంకర్ వట్స్ కృతజ్ఞతలు తెలిపారు

## నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

**- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**
**- క్షేత్ర స్థాయిలో పలు లే అవుట్‌ల పరిశీలన**



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (నినాదం న్యూస్):** నిబంధనలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బల్దియా పరిధిలోని మడికొండ ధర్మసాగర్ ప్రాంతాలలో పలు లేఅవుట్లను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లే అవుట్ లు నిబంధనలకు లోబడి ఉండాలని, చట్టంలో పొందుపరిచిన నియమ నిబంధనలను పాటించాలని అన్నారు. అంతకు ముందు వరంగల్ నగర పరిధి లోని శివనగర్ పల్లవి హాస్పిటల్ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన క్రమం లో స్థానికులు కమీషనర్ కు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయగా వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈ ఈ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారి బషీర్, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, ఏ ఈ లు హబీబ్ మోజామిల్, తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ల కోసం ఉపాధ్యాయులను వేధిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వానికి టిపిటీఫ్ డిమాండ్ - ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సునిల్ కుమార్ చంద్రగిరి**



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (నినాదం న్యూస్):** విద్యార్థులకు విద్యను అందించడం కన్నా వ్యాపారమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ (టిపిటిఎఫ్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల కోసం ఉపాధ్యాయులను ఇంత మండు టెండలో ఇల్లిల్లూ తిప్పుతూ , ఉపాధ్యాయ వృత్తిని అగౌరవ పరచడమే కాక, ఉపాధ్యాయులకు అడ్మిషన్ల టార్గెట్ పెట్టి, జీతాలు ఇవ్వమని మానసికంగా, శారీ రకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 70 శాతానికి పైగా మహిళా ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. వారి బాధలు వర్ణనాతీతం. వసంత పంచమి పేరిట ఆనాడు మొదలైన ఈ అడ్మిషన్ల వేట జూన్ వరకు కొనసాగుతోంది. మండుటెండలో రోడ్ల వెంట ఇల్లిల్లూ తిరిగి విద్యార్థులను వారి పాఠశాలలో అడ్మిషన్ చేయించే బాధ్యత మీదే అంటూ యాజమాన్యాలు హుకుం జారీ చేస్తున్నారు. చేయకపోతే ఉద్యోగం ఉండదు, ఇంక్రిమెంట్లు ఉండవు, జీతాలు ఇవ్వమనీ బెదిరింపులకు పాల్పడుతున్నారు. కొందరు యాజమాన్యాలు నెలలో 30 కి 30 రోజులు రావాల్సిందే అని, ఒక్క పూట బడులు మొదలైన, పూర్తి స్థాయిలో పాఠశాలలు నడుపుతూ సెలవులు ఇవ్వకుండా, క్యాంపెనింగ్ పేరుతో హింసకు గురి చేస్తున్నారు. ఈ ప్రచారంలో ఉపాధ్యాయులు ఎన్నో అవమానాలకు గురౌతున్నారు, అంతే గాక వడదెబ్బ తగిలి అనారోగ్య పాలై మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులను నేడు రోడ్ల మీద మండు టెండలో ఇల్లిల్లూ, గల్లి గల్లి తిప్పుతూ మార్కెటింగ్ ఏజెంట్ల లాగా తయారు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నా యాజమాన్యాలు. ఏ టీచర్‌కు ఎలాంటి సమస్య వచ్చినా దానికి పూర్తి బాధ్యత ఆయా సంబంధిత పాఠశాల యాజమాన్యమే వహించాలని, ఇప్పటికైనా యాజమాన్యాలు ఇలాంటి ప్రచారాలను చేయకుండా ఉపాధ్యాయులను , ఉపాధ్యాయ వృత్తిని గౌరవించే విధంగా చూడాలని, తీరు వైఖరి మార్చుకోవాలి కోరుకుంటున్నాం. లేని యెడల అలాంటి యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసి, ఆయా సంబంధిత పాఠశాలల ముందు ధర్నా కు దిగి వాటి గుర్తింపును రద్దు చేసేవరకు, పోరాడుతామనీ తెలంగాణ ప్రైవేట్ టీచర్ ఫోరమ్ తరుపున హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్ (కోడ్-05172)
2వ అంతస్తు, టీఎస్ఆర్టీసీ కమ్యూటర్ ఎమెనిటీ సెంటర్ బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095.
ఫోన్: 040-24651352/1325. ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

**స్వాధీనతా ప్రకటన**
(రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నం. 3 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్, హైదరాబాద్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు తేది: 18.01.2024తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 18.01.2024 నాటికి రూ. 1,25,68,383/- (రూపాయలు ఒక కోటి ఇరవై ఐదు లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల ఎనభై మూడు మాత్రమే)** + తదుపరి వడ్డీ మరియు ఇతర వర్తించు ఖర్చులు & చార్జీలతో నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

**రుణగ్రహీతల పేరు: 1) శ్రీమతి మమత శెట్టివారి (అలియాస్)** చెన్నంశెట్టి మమత, **భర్త:** వెంకట సుబ్బయ్య చెన్నంశెట్టి, **నివాస చిరునామా:** సి నెం. 4, 2వ అంతస్తు, ఎం.ఆర్. టవర్స్, ఆరావలి ఎన్‌క్లేవ్స్, మనోవికాస్ నగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్-500009, **ఆఫీస్ చిరునామా:** శ్రీమతి మమత శెట్టివారి, మనోవికాస్ సైకో డయాగ్నస్టిక్ & కంపెనీ అన్‌సెల్లింగ్ సెంటర్, 104ఎ, 1వ అంతస్తు, పన్జామ్ బిజినెస్ సెంటర్, చెన్నై షాపింగ్ మాల్ ఎదురుగా, హైదరాబాద్-500073. **ఆస్తి చిరునామా: శ్రీమతి మమత శెట్టివారి (అలియాస్) చెన్నంశెట్టి మమత,** ఇ.నెం. 7-88/బి2/267, అపర్ణాస్ పామ్ గ్రోవ్, కొంపల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్-500014.

**2) శ్రీ వెంకట సుబ్బయ్య చెన్నంశెట్టి, తండ్రి:** చెన్నంశెట్టి నర్సింహులు, **నివాస చిరునామా:** సి నెం. 4, 2వ అంతస్తు, ఎం.ఆర్. టవర్స్, ఆరావలి ఎన్‌క్లేవ్స్, మనోవికాస్ నగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్-500009, **ఆఫీస్ చిరునామా: శ్రీ వెంకట సుబ్బయ్య చెన్నంశెట్టి,** గవర్నమెంట్ హాస్పిటల్ ఫర్ మెంటల్ కేర్, ముందయిట హైవే, ఎర్రగడ్డ, హైదరాబాద్-500038, **ఆస్తి చిరునామా: శ్రీ వెంకట సుబ్బయ్య చెన్నంశెట్టి,** ఇ.నెం. 7-88/బి2/267, అపర్ణాస్ పామ్ గ్రోవ్, కొంపల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్-500014.

సదరు రుణగ్రహీత/హామీదారులు బకాయి మొత్తము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు యాక్ట్‌లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని **తేది: 02 ఏప్రిల్, 2024**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెందవలసిన బకాయి మొత్తము **తేది: 02.04.2024 నాటికి రూ. 1,28,38,075/- (రూపాయలు ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల డెబ్బై ఐదు మాత్రమే)** + వర్తించు ఇతర ఖర్చులు మరియు చార్జీల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13 నందలి ఉపసెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలు/హామీదారుల దృష్టికి తేవడమైనది.

**స్థిరాస్తుల వివరణ**

ఎస్.ఆర్.ఓ., మేడ్చల్ వద్ద 1. **శ్రీమతి మమత శెట్టివారి (అలియాస్) చెన్నంశెట్టి మమత, భర్త: వెంకట సుబ్బయ్య చెన్నంశెట్టి, 2. శ్రీ వెంకట సుబ్బయ్య చెన్నంశెట్టి, తండ్రి: చెన్నంశెట్టి నర్సింహులు** పేరున నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1956/2020, తేది: 13 ఫిబ్రవరి, 2020 ప్రకారం తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్ గండిమైసమ్మ మం॥ (కొత్తది), కుత్బుల్లాపూర్ మం॥ (పాతది), కొంపల్లి గ్రా॥ & గ్రా॥ పంచాయతీ వద్ద హుడా ద్వారా ఆమోదించబడిన పర్మిట్ నెం. 38/MP2/HUDA/2002, తేది: 13.12.2022 మరియు ఫైనల్ లేఅవుట్ హుడా పర్మిట్ నెం. 22/MP2/HUDA/2002, తేది: 19.04.2003 మరియు లెటర్ నెం. 2150/MP2/PLG/H/2001, తేది: 10.10.2023 ప్రకారం ఆమోదించబడింది. కొంపల్లి గ్రా॥ & గ్రా॥ పంచాయతీలోని సర్వే నెంబ. 51 & 52లో 265.78 చ॥గజాలు లేదా 222.19 చ॥మీ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 267లో నిర్మించబడిన "అపర్ణాస్ పామ్ గ్రోవ్" నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో 1277.56 చ॥అ॥లు & 1వ అంతస్తులో 1277.56 చ॥అ॥ల (మొత్తం 2555.12 చ॥అ॥ల విస్తీర్ణము గల ప్లింత్ ఏరియా) విస్తీర్ణము గల ఇ.నెం. 7-88/బి2/267 కలిగిన (గ్రౌండ్ & 1వ అంతస్తు కలిగి ఉన్నది) యావదాస్తి. **ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** 60' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 266, **పడమర:** ప్లాట్ నెం. 268.

**తేది: 02.04.2024** — సం/- అధీకృత అధికారి
**ప్రదేశం:** హైదరాబాద్ — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఆర్‌బి, కోఠి, హైదరాబాద్


## ఎన్నికల ఖర్చుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 నినాదం న్యూస్ :** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్, వ్యయ నోడల్ అధికారులు, వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, మానిటరింగ్ సెల్, కాల్ సెంటర్, స్టాటిక్ సర్వే లైన్స్ బృందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ బృందాలు తహసిల్దారులు, ఎంపీడీవోలు, సెక్టార్ అధికారులు, నోడల్ అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎన్నికల విధులలో ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలెన్సు బృందాలు వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, మానిటరింగ్ సెల్, కాల్ సెంటర్, స్టాటిక్ సర్వే లైన్స్ బృందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ బృందాలు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహిస్తూ నిష్పక్షపాతంగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జరిగే సభలు, సమావేశాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలు పంపిణీ, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు వాటికి అయ్యే ఖర్చు వివరాలను నిషితంగా పరిశీలించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని అన్నారు. ఏప్రిల్ 18వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవబోతుండడంతో ప్రతి బృందం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అనుమానాలు ఉన్న జిల్లా ఎన్నికల అధికారిని సంప్రదించాలన్నారు. ఎంపీడీవోలు తమ మండల స్థాయిలో ప్రతిరోజు జరుగుతున్న వివిధ పార్టీల కార్యకలాపాల గురించి తెలియజేయాలని మద్యం, యువతకు క్రీడా సామగ్రి, బహుమతులు ఇతరత్రా వస్తువులు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాన్ని నిశిత తనిఖీ చేయాలన్నారు. ఎస్.ఎస్.టి, వి.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాలు ప్రభుత్వ అనుమతులు లేని అక్రమ ఇసుక రవాణా, రేషన్ బియ్యం రవాణా చేయు వాహనాలను సైతం తనిఖీ చేసి సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ప్రతి బృందం రోజువారి టైం టేబుల్ ప్రకారం తనిఖీలు చేపట్టి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్డీవో మంగీలాల్, డి.ఎస్ డిఎస్పీ సంపత్ రావు, నోడల్, సెక్టార్, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKJAGIRI DISTRICT, AT MALKAJGIRI**

OS NO 285 OF 2024

Between:
ABHIRAM JAMUNA
And others
… PLAINITFFS
**And**
ALL CONCERNED
And another
… DEFENDANTS
D-1 ALL Concerned

**NOTICE**

The Plaintiffs had filed the above suit for Declaration to declare them as the Legal Heirs of Late B.K.ABHIRAM who died on 14.02.2000 against the Defendants which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 24.04.2024 at 10.30 am. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law

Hence, this Notice

**[BY ORDER OF THE COURT]**
**KATTA SANKARAIAH,**
**V. JAYASIMHA**
Advocates,
Plot No. 19/1, Road No.25,
Vivekanandanagar Colony,
Kukatpally, Hyderabad - 500 072.

## సంపాదకీయం

# కరువుపై బిఆర్ఎస్ ఎన్నికల రాజకీయం !

పార్లమెంటు ఎన్నికల ప్రచారం ఇప్పుడు కరువు, రైతుల చుట్టూ తిరుగుతుంది.తెలంగాణలోని పలు జిల్లాల్లో కరువు కోరలు చాస్తోంది. చాలా ప్రాంతాల్లో రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు అడుగంటుతుండటంతో పంటలపై ప్రభావం పడుతోంది. కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ..విపక్ష బిఆర్ఎస్ ప్రచారం మొదలు పెట్టింది. ఓ వైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సీరియస్‌గా దర్యాప్తు సాగుతోంది. అందులో కెసిఆర్, కెటిఆర్‌ల పేర్లు ఉన్నాయంటూ లీకులు వస్తున్నాయి. ఈ క్రమంలో తమ పాపాలను పక్కన పెట్టి ప్రజల దృష్టి మళ్లించడానికి, ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బిఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. తెలంగ్మాణలోనే కాదు..దేశం యావత్తూ కరువుతో అల్లాడుతోంది. కర్నాటకలో మంచినీటికి అల్లాడుతున్నారు. మేడిగడ్డ కుంగిపోవడంతో అందులో నీళ్లు నింపడానికి లేకుండా పోయింది. ఈ క్రమంలో కాళేశ్వరం అవినీతిపైనా, మేడిగడ్డ కుంగుబాటుపైనా విచారణ సాగుతోంది. దీనినుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కరువు కలిసి వచ్చిందన్న సంతోషంలో బిఆర్ఎస్ ఉంది. దీనికితోడు పార్టీలో ఉన్న నేతలు జంప్ అవుతున్నారు. టిక్కెట్ ఇచ్చినా మాకొద్దీ టిక్కెట్ అంటూ జారుకుంటున్నారు. ఈ స్థితిలో బిఆర్ఎస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది. అందుకే పార్టీ మారిన వారిని చిల్లరగాళ్లు అంటూ విమర్శలు అందుకుంది. కరువు వస్తే నీళ్లు ఇవ్వడం లేదని, విద్యుత్ రావడం లేదనే పసలేని వాదనతో ప్రజల ముందుకు కెసిఆర్ ఆయన పరివారం బయలు దేరింది. ఇప్పుడు పంట చేతికి రావడంతో పాటు కొన్ని ప్రాంతాలలో పంటలు ఎండి పోయాయి. ఈఅంశాన్ని తెరపైకి తీసుకు వచ్చి కాంగ్రెస్‌కు అంటగట్టాలని బిఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. ఇప్పటికే ముఖ్యనేతలు ఎండిన పంటపొలాలను పరిశీలించారు. మాజీ సియం కెసిఆర్ మొన్నటికి మొన్న ఎండిన పంటపోలాలను పరిశీలించారు. అయితే నానా పాపాలు చేసిన బిఆర్ఎస్ తీరుపై అధికార పార్టీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది.ఎందుకంటే ఇప్పటికే లోకసభ ఎన్నికల వేడి మొదలైంది.. నామినేషన్లకు గడువు రాకున్నా నేతలు తమ ప్రచార అస్త్రాలన్నీ బయటికి తీస్తున్నారు. ఇప్పుడు పలు ప్రాంతాలలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. మరో పదిహేను రోజులలో పంటలు చేతికి రానున్నాయి. అయితే కండ్ల ముందే ఈ సమస్య ఉండడంతో దీనిపైనే బిఆర్ఎస్ నేతలు దృష్టి పెట్టాయి. దీనిని ఓ సమస్యగా చేస్తే రాజకీయ లబ్ది పొందవచ్చన్న దురాలోచనలో ఆ పార్టీ ఉంది. బిజెపి ,బిఆర్ఎస్ పార్టీల నేతలు ఎండిన పంటపోలాలని పరిశీలించారు. ఈ రెండు పార్టీలు కూడా సాగునీటి సమస్యపై ఆందోళనలు నిర్వహించాయి. ఇప్పుడు రైతు సమస్యలపై మరింత ఫోకస్ పెట్టారు బిఆర్ఎస్ అధినేత, మాజీ సియం కెసిఆర్ ఎన్నికల వేళ క్షేత్రస్థాయిలో పరిశీలనకి వెళ్తున్నారు. తొలివిడత జనగామ, సూర్యాపేట పర్యటనలు ముగియడంతో.. ఈనెల 5న కరీంనగర్ లోకసభ పరిధిలో వేములవాడ, సిరిసిల్ల, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎండిపోయిన పంటపోలాలను పరిశీలించ నున్నారు. ఈ రెండు పార్టీలు రైతుల సమస్యల అధారంగానే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. 10 రోజులలో వరి ధాన్యం ఐకెపి సెంటర్లకి రావడం, అమ్మడం లాంటి కార్యక్రమాలు కొన సాగుతాయి. అయితే అదనంగా క్వింటాల్ కి రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరెండు పార్టీలు గళం విప్పుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలకి ధీటుగానే అధికార పార్టీ సమాధానం చెబుతుంది. గత సంవత్సరం సరిగ్గా వర్షాలు లేకపోవడం, వేగంగా ప్రాజెక్టుల్లో నీటి మట్టం తగ్గిపోవడం కారణంగా కరువు ఏర్పడిరదని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల వేళా ప్రతిపక్ష పార్టీలు రైతు సమస్యలపైనా మాట్లాడుతున్నాయని చెబుతున్నారు. గత ప్రభుత్వం కారణంగానే రైతు సమస్యలు మరింత పెరిగాయని కాంగ్రెస్ నేతలు తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఈ మూడు పార్టీలు రైతుల వైపే చూస్తున్నారు. అయితే రాష్ట్రంలో కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఇటీవలే విమర్శించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పొలంబాట కార్యక్రమంలో పాల్గొన్న కేసీఆర్.. ఇది వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని మండిపడ్డారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోవడానికి, కరెంటు లో వోల్టేజ్ సరఫరాకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేసీఆర్ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటే ముందు ఎనిమిదేండ్లు తాము ఇవ్వగలిగినప్పుడు కరెంటు ఇప్పుడెట్ల మాయమైందని కేసీఆర్ ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు మిషన్ భగీరథతో నీళ్లు అందించామని.. ఇప్పుడు మళ్లీ ఖాళీ బిందెలు కనిపిస్తున్నాయని కేసీఆర్ ఆరోపించారు. ట్యాంకర్లు రావాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కరెంట్ వస్తూ పోతోంది కాబట్టే మోటార్లు కాలిపోతున్నాయన్నాయంటూ పేర్కొన్నారు. అసమర్థ కాంగ్రెస్ తెచ్చిన కరువంటూ కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలకు కౌంటరిచ్చారు తెలంగాణ మంత్రులు. కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమే అని.. ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. పదేండ్లుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యమే ప్రస్తుత పరిస్థితులకు కారణమన్నారు. అధికార, విపక్ష నేతల విమర్శలెలా ఉన్నా ప్రస్తుతం తెలంగాణలో భూగర్భజల మట్టం రోజురోజుకీ దిగజారుతూ గతేడాది కంటే మరింత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. దీనికి విరుగుడు కనిపెట్టాలి. వాననీటిని ఒడిసి పట్టే చర్యలకు పూనుకోవాలి. చెరువును పూడికతీసి పునరుద్దరించాలి. మిషన్ భగీరథ పేరుతో చెరువుల పూడికతీత పనులు ఉత్తిదే అని తేలింది. అది విచారించి దానిని తిరిగి చేపట్టాలి. శ్రీరాంసాగర్‌లో నీటిమట్టం పూర్తిగా తగ్గినందున పూడికత ఎత్తే పనిచేయాలి. దీనివల్ల వచ్చే వర్షాకాలంలో నీటి నిల్వలు పెంచుకునే అవకాశం ఉంటుంది. ఈ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎండాకాలం పనులకు పూనుకోవాలి.

## మాదిగలకు ఎంపి సీట్లలో అన్యాయం జరగొద్దు

### మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

హైదరాబాద్ : కాంగ్రెస్ మాదిగలను దూరం చేసుకోవద్దని మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. మంగళవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతోందని.. రేవంత్ పాలనపై ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా పాలన కొనసాగిస్తోందని చెప్పారు. మాదిగ సమాజం చాలా వెనకబాటులో ఉందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మాదిగలు కీలక పాత్ర పోషించారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు అన్యాయం జరిగిందని విమర్శలు వస్తున్నాయన్నారు. ఒక మాదిగ బిడ్డగా తనకు బాధగా ఉందని చెప్పారు. మాదిగల గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుందని అనుకుంటున్నానన్నారు. మాదిగల కోట మాదిగలకు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. కాంగ్రెస్ మాదిగలకు దూరం కాకూడదని... దీన్ని సరిచేయాలని కాంగ్రెస్ పెద్దలకు వేడుకుంటున్నానని చెప్పారు. ఒక జాతికి అన్యాయం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేయాలని కోరారు. రేవంత్ రెడ్డికి తెలియకుండా ఇది జరిగింది కాదని అందరికీ సమన్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ మాదిగల అభివృద్ధికి కట్టుబడి ఉన్న పార్టీ అని మోత్కుపల్లి నర్సింహులు అన్నారు.

# నా అనుకున్న వాళ్లను నాశనం చేశాడు

**హత్యా రాజకీయాలను ప్రోత్సహించాడు**

**ఇప్పుడున్న జగన్ నా అన్న కాడు**

**కడపలో పోటీ తనకు అంత ఈజీ కాదు**

**అయినా పోటీకి దిగక తప్పడం లేదు**

**వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ: నా అనుకున్న వాళ్లందరినీ సీఎం జగన్ నాశనం చేశాడని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తాజాగా సీఎం జగన్ మోహన్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. హత్యా రాజకీయాలను ప్రోత్సాహించాడని కుండ బద్దలు కొట్టారు. ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు గాను కాంగ్రెస్ అధిష్ఠానం తొలి అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన కొద్దిసేపటి తర్వాత ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. తాను కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నిలబడుతున్నానని, ఈ నిర్ణయం తనకు సులువైంది కాదని అన్నారు. ఈ నిర్ణయం తన కుటుంబాన్ని చీలుస్తుందని, వైఎస్సార్ అభిమానుల్ని గందరగోళంలో పడేలా చేస్తుందని, అయినా తప్పనిసరి పరిస్థితుల్లో కడప ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దిగాల్సి వస్తోందని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి తన అన్న అని, ఆయనంటే తనకు ద్వేషం లేదని, గత ఎన్నికల సమయంలో తనని చెల్లే కాదు బిడ్డ అని పిలిచాడని వైఎస్ షర్మిల గుర్తు చేశారు. కానీ.. సీఎం అయ్యాక జగన్ మారిపోయాడని, ఇప్పుడున్న జగన్ తనకు పరిచయడం లేదని బాంబ్ పేల్చారు. వివేకాను హత్య చేసిన వారికే కడపలో ఎంపీ అభ్యర్థిగా సీట్ ఇచ్చాడని, ఇది తెలిసి తాను తట్టుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య చేసిన వాళ్లకు శిక్ష విధించలేదని.. చేసిన వాళ్లు, చేయించిన వాళ్లు తప్పించుకొని తిరుగుతున్నారని ఉద్ఘాటించారు. అన్ని సాక్ష్యాలు ఉన్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. అధికారం వాడుకొని, జగనే వాళ్లని రక్షిస్తున్నాడని ఆరోపణలు గుప్పించారు. అవినాష్ రెడ్డిని వెనకేసుకు వస్తున్నాడని, మళ్లీ అతనికే సీట్ ఇచ్చాడని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం రక్తంలో మునిగిపోయిందని, వివేకా హత్యను రాజకీయం కోసం వాడుకున్నారని, ఈ విషయం తమకు చాలా ఆలస్యంగా అర్థం అయ్యిందని పేర్కొన్నారు. చిన్నాన్న వివేకానంద రెడ్డిని హత్య చేసిన వాళ్లకే జగన్ .. కడప ఎంపీ టికెట్ ఇచ్చారని షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేసే లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులను అధిష్ఠానం ప్రకటించిన అనంతరం ఇడుపులపాయలో ఆమె మీడియాతో మాట్లాడారు. మా చిన్నాన్న వివేకానందరెడ్డిని హత్య చేసిన వాళ్లను, చేయించిన వాళ్లను జగన్ వెనకేసుకొస్తున్నారు. హంతకులు తప్పించుకొని తిరుగుతున్నా శిక్ష పడకుండా జగన్ వారిని కాపాడుతున్నారు. చిన్నాన్నను హత్య చేయించిన అవినాష్ రెడ్డికి జగన్ వైకాపా టికెట్ ఇవ్వడం తట్టుకోలేక పోయానన్నారు. వైఎస్సార్, వివేకా రామ లక్ష్మణుడి లా ఉండేవాళ్లని.. తనని ఎంపీగా చూడాలన్నదే వివేకా ఆఖరి కోరిక అని షర్మిల పేర్కొన్నారు. తనని ఎంపీగా ఉండమని ఎందుకు అడిగారో ఆనాడు అర్థం కాలేదని, ఇవాళ అర్థం అయ్యిందని చెప్పారు. న్యాయం కోసం సునీత గడప గడపకు తిరుగుతున్నారని, న్యాయం కోసం ఆమె ఎక్కని మెట్టు లేదని అన్నారు. తాను హత్యా రాజకీయాలకు పూర్తి విరుద్ధమని పునరుద్ఘాటించారు. ఒక హంతకుడు పార్లమెంట్ మెట్లు ఎక్కకూడదనే తాను కడప ఎంపీగా బరిలోకి దిగుతున్నానని వివరణ ఇచ్చారు. ఒక్క అవకాశం అని చెప్పి రాష్టాన్ని ముంచారని.. రాజన్న రాజ్యమని చెప్పి రాక్షస రాజ్యం తెచ్చాడని తూర్పారపట్టారు. ఒక్క ఛాన్స్ ఇస్తే.. రాష్టాన్ని అప్పుల కుప్ప చేశాడని కడిగిపారేశారు. మద్యం ఏరులై పాలించాడని నిప్పులు చెరిగారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించి, వారి ఆశీస్సులు తీసుకున్నామన్నారు. వైఎస్సార్.. కాంగ్రెస్ పార్టీ నాయకుడని, కాంగ్రెస్ తరపున 10 ఎన్నికల్లో గెలిచారని, పదవులు లేకున్నా పార్టీలో నిలబడ్డాడని అన్నారు. ఏపీలో కాంగ్రెస్‌ను వైఎస్సార్ అధికారంలోకి తెచ్చారని.. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ఏర్పాటుకు తనవంతు సహకారం ఇచ్చారని షర్మిల తెలిపారు. వైఎస్సార్ బ్రతికి ఉంటే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేవారని, వైఎస్సార్ కల నెరవేరేదని అభిప్రాయపడ్డారు. తన తండ్రి ఆశయం కోసం తాను ఇవాళ పార్టీలో చేరానని, కాంగ్రెస్ గెలుపు కోసం పని చేయడానికి అందరం సిద్ధంగా ఉన్నామన్నారు. మంగళవారం 5 మంది ఎంపీలు,114 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల జాబితాను విడుదల చేశామని.. మరో రెండు, మూడు రోజుల్లో తుది జాబితా విడుదల అవుతుందని చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి జగన్ ఏనాడూ పని చేయలేదని, ఒక్క ఉద్యమం కూడా చేయలేదని అన్నారు. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే రాష్ట్రం ఎప్పుడో బాగుపడేదన్న ఆమె.. రాష్ట్రం ఇవ్వాళ దీన స్థితిలో ఉందన్నారు. విభజన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, విభజన హామీలు నెరవేరాలన్నా.. కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు



హైదరాబాద్: మెదక్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదయింది. బీఆర్ఎస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై కేసు నమోదయింది. మాజీ మంత్రి హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేశారు. ఈ మేరకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లోని ఈసీ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఇటీవల సంగారెడ్డిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. తన పేరు తీస్తే గుడ్డలూడదీసి కొడతానంటూ మాజీ మంత్రి హరీష్, కొత్త ప్రభాకర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డిలనుద్దేశించి కామెంట్ చేశారు. సంగారెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో పండబెట్టి తొక్కుతానంటూ వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలయ్యేంత వరకు రఘునందన్ అనే పేరు తీయొద్దంటూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు రఘునందన్ రావు. ప్రస్తుతం మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా ఉన్నారు. ఇక కాంగ్రెస్ నుంచి నీలం మధు ముదిరాజ్, బీఆర్ఎస్ నుంచి మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి పోటీ చేస్తున్నారు. ఇది లావుంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ మొదటి ముద్దాయిగా, హరీశ్ రావును రెండో ముద్దాయిగా చేర్చాలంటూ మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన రావు డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన బీఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు. ట్యాపింగ్‌లో దేవుడిని కూడా వదిలిపెట్టలేదన్నారు. యాదగిరి గుట్ట దేవాలయాన్ని కట్టడానికి బంగారం దుకాణ దారులను భయపెట్టినట్లు అనిపిస్తుందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో మొదటి ముద్దాయి కేసీఆర్, రెండో ముద్దాయి హరీశ్‌రావు, మూడో ముద్దాయిగా వెంకట రామిరెడ్డి, నాలుగో ముద్దాయిగా కేటీఆర్ పేరు చేర్చాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో మూడున్నర కోట్లు పట్టుకున్నా, రాజగోపాల్ రెడ్డి ఎందుకు ఫిర్యాదు చేయడం లేదని ప్రశ్నించారు. వివేక్ వెంకటస్వామి కూడా బాధితుడే కదా, మరి ఎందుకు ఫిర్యాదు చేయడం లేదని అడిగారు. ఎమ్మెల్సీ వెంకట రామిరెడ్డిని కొత్త వియ్యంకుడు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కాపాడుతున్నారా అని ప్రశ్నించారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో స్టీఫెన్ రవీంద్ర చెప్పిన రూ.30 కోట్లు ఎక్కడికి పోయాయన్న ఆయన, రేవంత్ రెడ్డి నోటుకు ఓటు కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారాన్ని పక్కన పెట్టి, మునుగోడు, దుబ్బాక ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ఎందుకు ప్రస్తావిస్తున్నారని నిలదీశారు.

# అరుంధతిలో పశుపతిలా చంద్రబాబు

**వదలబొమ్మాళి అంటూ వస్తున్నాడు**

**మేం మంచి చేశాం కనుకనే మాపై మూకుమ్మడి దాడి**

**కలసికట్టుగా వస్తున్నారు జాగ్రత్త**

**ప్రతి ఇంటికీ మంచి చేశాం..కనుకనే...**

**ఇంటింటికి వెళ్లి ఓట్లడిగే దమ్ము మాకుంది**

**175 అసెంబ్లీ..25 పార్లమెంట్ సీట్లు గెలుస్తాం**

**మదనపల్లి సభలో వైకాపా అధినేత జగన్**



చిత్తూరు: ఏపీలో ఎన్నికల ప్రచారంలో వైకాపా అధినేత, సిఎం జగన్ దూసుకు పోతున్నారు. మేమంతా సిద్ధం పేరుతో వైసీపీ అధినేత జగన్, ప్రజాగళం పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు, వారాహి విజయభేరి పేరుతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం చేస్తూ జనంలోకి వెళ్లిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల హడావిడితారాస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో మదనపల్లిలో ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో పాల్గొన్న జగన్ టీడీపీ అధినేత చంద్రబాబుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అరుంధతి సినిమాలో పశుపతిలాగా చంద్రబాబు బయటికి వచ్చాడని, ఐదేళ్ల తర్వాత బయటికి వచ్చిన ఈ పసుపుపతి వదల బొమ్మాళీ అంటున్నాడని ఎద్దేవా చేశారు. అన్నారు. జగన్ ఎవడికి భయపడడని, 2019 లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చన ప్రభుత్వం మనదని అన్నారు.ఇప్పుడు ప్రతీ కార్యకర్త గడపకు వెళ్లి మా పార్టీకి ఓటు వేయండి అని అడుగుతున్నారు అంటే అది మన పార్టీ దమ్ము అని అన్నారు.99 మార్కులు తెచ్చుకున్న స్టూడెంట్ పరీక్షలకు భయపడతాడా అని,10 మార్కులు కూడా తెచ్చుకొని స్టూడెంట్ కు భయపడతాడా అని అన్నారు.పేదల పక్షాన గెలుపు కోసం నేను సిద్ధమని,నా గెలుపు కోసం మీరంతా సిద్ధమేనా అన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ గెలవబోతుంది. ఎక్కడా ఒక్క సీటు కూడా తగ్గేందుకు వీలు లేదు.. డబుల్ సెంచరీ కొట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను.. మీరంతా కూడా సిద్ధమేనా’ అంటూ మదనపల్లిలో ’మేమంతా సిద్ధం’ బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.మదనపల్లిలో కనిపిస్తున్న ప్రజాభిమానం.. జనసముద్రంలా తలపిస్తోందన్నారు సీఎం జగన్. పేదల వ్యతిరేకులను, పెత్తందారులను, ప్రతిపక్ష కూటమిని ఓడిరచాలన్న సంకల్పంతో తరలివచ్చిన సమర యోధుల సముద్రంలా కనిపిస్తుందని తెలిపారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే మరో ఆరు వారాల్లో జరగబోయే కురుసంగ్రామంలో పేదల పక్షాన, పేదల భవిష్యత్తు కోసం భవిష్యత్తులో గొప్ప విజయం కళ్ల ఎదుటే కనిపిస్తుందన్నారు. మేమంతా సిద్ధం’ బస్సు యాత్రలో ప్రజాభిమానం పోటెత్తింది. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర ఆరోరోజు దిగ్విజయంగా సాగుతోంది. మంగళవారం చిత్తూరు జిల్లాలో దారిపోడవునా సీఎం జగన్‌కు జనం నీరాజనాలు పలికారు. ’మేమంతా సిద్ధం’లో భాగంగా మదనపల్లి బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశామని.. 99 శాతం వాగ్దానాలు నెరవేర్చి ఓట్లు అడుగుతున్నామని చెప్పారు. ఇంటింటికి మంచి చేశామని, ప్రతి గ్రామానికి మంచి చేశామని.. ఆ మంచిని ప్రతి గడపకు వివరించి ఓట్లు అడుగుతన్నామని తెలిపారు. అధికారం కోసం గుంపులుగా తోడేళ్లుగా జెండాలు జత కట్టి అబద్దాలతో వస్తున్నారని ప్రతిపక్ష కూటమిని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే దమ్ము, ధైర్యం ఏ ఒక్కరికీ లేదని దుయ్యబట్టారు. ఒక్కడిపై ఎంతమంది దాడి చేస్తున్నారో చూడాలని అన్నారు. ఇంతమంది జతకట్టి వచ్చినా వాళ్లకు తెలియని విషయం ఏంటంటే.. 99 మార్కులు తెచ్చుకున్న విద్యార్థి పరీక్షలకు భయపడుతాడా?. అటు వైపు గతంలో పరీక్షలు రాసి 10 మార్కులు కూడా తెచ్చుకొని వారు ఉన్నారు. ఇటు ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావించి 99 శాతం హామీలు నెరవేర్చిన మీ జగన్ ఉన్నారు. విలువలు, విశ్వసనీయత లేని వారు 30 పార్టీలు కలిసి వచ్చినా భయపడతామా. మేము మంచి చేయకపోతే ఇంతమంది కలిసి మాపై పోటీ చేస్తారా?. 10 శాతం హామీలు కూడా నెరవేర్చలేని చంద్రబాబు మా ముందు నిలబడగలరా. విపక్షాల పొత్తులు చూసి ఎవరూ భయపడటం లేదు. మనకు ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాలు అందించాం. ఇంటింటికి వెళ్లి ఓటు అడిగే నైతిక హక్కు మనకు మాత్రమే ఉంది’ అని పేర్కొన్నారు.

## హనుమాన్ ఆలయంలో 41వ మండల పూజా కార్యక్రమంలో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం125 డివిజన్ ఎన్టీఆర్ నగర్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన 41వ మండల పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ వారి ఆహ్వాన మేరకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ మాల ధారణ స్వాములకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నవాబ్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కేపీ వివేకానంద, డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన అనంతరం మిఠాయిలు పండు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, ఫైల్ నెంబర్ 6 (నినాదం న్యూస్):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి ని, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి లక్ష్మారెడ్డి, ఫణి పాల్గొన్నారు.

## వడ్డెరుల కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే కు వినతి

**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 2(నినాదం న్యూస్) :**



వడ్డెరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మంజల మల్లేష్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ 2023ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని,ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో 16కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కులాన్ని మర్చిపోవడం బాధాకరం అని ఆయన అన్నారు.వడ్డెర కులస్తులంతా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్రంలోని119మంది ఎమ్మెల్యేలు,మంత్రులకు వినతి పత్రాలు అందజేస్తున్నామని అన్నారు.పార్టీలు మారుతున్నాయి,పాలకులు మారుతున్నారు కాని వడ్డెర్ల జీవితాలు మాత్రం మారడం లేదన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టి ల జాబితాలో చేర్చుతామని బహిరంగ సభలో ప్రకటించారని గుర్తు చేశారు.తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డాక మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ కు తమ వడ్డెర కులాన్ని ఎస్టి ల జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు పలు సార్లు వినతి పత్రాలు అందజేసామని,అనేక మార్లు ఆయా జిల్లాల కలెక్టర్ లకు వినతి పత్రాలు అందజేసామని,అసెంబ్లి ముట్టడి చేసినా అయినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ 2023ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాయిస్తామని,అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలుమార్లు రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వడ్డెర్లను ఎస్టిలో చేర్చాలని అనేక సందర్భాల్లో ప్రస్తావించారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.లేనియెడల రానున్న పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర కులాస్తులంతా నామినేషన్ వేయడానికి సిద్ధమవుతారని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఐబి తాండూర్ మండల అధ్యక్షులు రేపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులలో అనుమానాలు నివృత్తి చేసుకోవాలి

- వెంకటేష్ దోత్రే, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్




**సిర్పూర్,ఏప్రిల్02(నినాదం న్యూస్):**
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధులలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల వివేకానంద డిగ్రీ కళాశాలలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), సిర్పూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దీపక్ తివారి, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి సురేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులతో పాటు ప్రతి ఒక్కరు ముఖ్యమేనని, ఎన్నికల ప్రక్రియలో సంబంధిత అధికారుల సమన్వయంతో చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు. పి. ఓ. డైరీ, 17సి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజున అవసరమయ్యే కవర్ లో సరైన సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, ఈ. వి. ఎం., వి. వి. ప్యాట్లపై ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండడం ముఖ్యమని తెలిపారు. శిక్షణ తరగతులలో మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను ప్రతి ఒక్కరూ ఏకాగ్రతతో నేర్చుకొని విధులలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున ఏదైనా సమస్య తలెత్తినట్లయితే వెంటనే సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, విధులు నిర్వహించే అధికారులు ఆత్మవిశ్వాసంతో పని చేయాలని, విధులలో ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ముందుగానే చేరుకొని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కేటాయించిన ప్రకారంగా సరిచూసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఏర్పాటుచేసిన కౌంటర్ల సంఖ్య పెంచడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు పి. పి. టి. లు అందిస్తామని, అందులో అన్ని విషయాలు క్లుప్తంగా చేర్చడం జరిగిందని తెలిపారు. వేసవి అయినందున ఉష్ణోగ్రత దృష్ట్యా పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల అయిన నాటి నుండి మే 13న పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ పూర్తయ్యే వరకు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించడమే పున్నారెడ్డి నైజం

- ప్రమాదవశాత్తు చెయ్యి కోల్పోయిన బాధితుడికి బాసటగా నిలిచిన సొంటి రెడ్డి పున్నారెడ్డి.
- కృత్రిమ చెయ్యిని బిగించుకొనుటకు ఆర్థిక సహాయం అందజేత



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):**
ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తము అందించి ఆదుకోవడమే టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి నైజం. తను చేస్తున్న వ్యాపారంలో ప్రమాదవశాత్తు చేయి కోల్పోయిన శ్రీనివాస్ రెడ్డికి బాసటగా నిలిచి ఆర్థిక సహాయం చేసి కృత్రిమ చేయుని బిగించుకోడంలో సొంటి రెడ్డి పున్నారెడ్డి తన వంతు పాత్రను పోషించారు. వివరాల్లోకి వెళితే కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ లో నిరుపేద కుటుంబానికి చెందిన వెంకట్ రెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి పానీ పూరి తయారు చేసి జీవనం సాగిస్తుండేవాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు పానీపూరి మిషన్ లో తన చేయి ఇరుక్కుపోవడంతో వైద్యులు తన చేతిని తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న సొంటిరెడ్డి పున్నారెడ్డి మానవతా దృక్పథంతో ఎలాగైనా ఆ కుటుంబానికి సహాయం చేయాలనే దృఢ సంకల్పంతో తన వంతు సహకారం చేయుటకు పూనుకున్నాడు. మిత్రులు హసన్ భాయ్ ,వెంకటస్వామి, వెంకటరామిరెడ్డి, బి.ఎల్ నాయుడు,రంజిత్ సింగ్ ,పోచెంధర్, సతీష్, యూనిస్, బంధుమిత్రుల సహకారంతో చేయి కోల్పోయిన శ్రీనివాస్ రెడ్డికి సాధ్యమైన మేర ఆర్థిక సహాయం చేసి కృత్రిమ చెయ్యిని బిగించి మళ్లీ కొత్త జీవితాన్ని ప్రసాదించడంలో తన వంతు పాత్ర పోషించి మానవత్వానికి మరో పేరుగా నిలిచిన సొంటి రెడ్డి పున్నారెడ్డి నిలిచాడని పలువురు ప్రశంసలు అందజేస్తున్నారు.

## అమ్మఒడి ఎన్‌జిఒ ఆధ్వర్యంలో అన్నదానం



**మంచిర్యాల ప్రతినిధి ఎప్రిల్ 2 (నినాదం న్యూస్):**
అమ్మఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్టు టెక్నోడాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.బెల్లంపల్లి పట్టణంలో ఆకలితో అలమటించే ఎంతోమంది ఆకలి తీరుస్తు 245వారాలగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.కిర్తిశేషులు జిల్ కర్ అనిల్ కుమార్ 3వ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య దామెర కవిత,కుమారులు కోడలు అరవింద్,సుప్రియ,అభిషేక్ కుటుంబ సభ్యులు డాక్టర్ జిల్ కర్ సంజయ్ కుమార్,ఆశాలత యాదగిరి,శ్రీలత తిరుపతి రావ్ ల సహకారంతో అన్నదానం నిర్వహించినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్,మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్,టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ లు మాట్లాడుతు అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టు ద్వారా ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు.దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య,కాంధారి ప్రభాకర్,గన్నెవరం తిరుమల చారి,యండి యూసఫ్,చెందుపట్ల లింగమూర్తి,శివ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు మహిళా నేతలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 24 వ డివిజన్ కు చెందిన కాంటెస్టెడ్ కార్పొరేటర్ జి.ధనలక్ష్మి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు ఎం.విజయలక్ష్మి లు వారి మిత్రబృందం 20 మంది మహిళలతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, మహిళల అభ్యున్నతికి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 24వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారి, నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి పార్టీలో చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో మునుపెన్నడూలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అట్టి పథకాలను ప్రతి ఒక్క మహిళకు అందేలా చూడాలని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లోని అనుమానాలను శిక్షణలో నివృత్తి చేసుకోవాలి

**-అదనపు కలెక్టర్ బి రాహుల్**

**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):**
రాబోయే లోక్ సభ నియోజకవర్గ ఎన్నికలలో విధులు కేటాయించబడిన అధికారులు,సిబ్బందికి విధులలో అనుమానాలు ఉన్నట్లయితే శిక్షణలో నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్,బెల్లంపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి రాహుల్ అన్నారు.మంగళవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులు,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు,సిబ్బందికి నిర్వహిస్తున్న 2వరోజు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తమ విధులలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే వారికి నిర్వహిస్తున్న శిక్షణ తరగతులలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ నెల18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల తరువాత నామినేషన్లు, పరిశీలన,ఉపసంహరణ,అభ్యంతరాల స్వీకరణ,పోటీలో ఉండే అభ్యర్థుల తుదిజాబితా విడుదల అవుతుందని తెలిపారు.అనంతరం మే13న పోలింగ్,జూన్ 4న కౌంటింగ్ కార్యక్రమాలు ఉన్నందున అధికారులు ఎన్నికల సంబంధించిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బంధీగా విధులు నిర్వహించాలని తెలిపారు.పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,పోలింగ్ రోజు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల విషయంలో ఇబ్బంది తలెత్తినట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని,ఫారం-12,పోస్టల్ బ్యాలెట్ ఓట్ల ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు.ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై నిత్యం ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు,వివి ప్యాడ్ ల పనితీరుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని మండలాల తహసిల్దార్ లు,ప్రిసైడింగ్ అధికారులు,సహాయ ప్రిసైడింగ్ అధికారులు,ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎండుతున్న వరి పొలాలు

- అవస్థ పడుతున్న అన్నదాతలు
- రైతన్నలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వినతి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో అవస్థలు పడుతున్న రైతన్నలను ఆదుకోవాలని కోరుతూ మంగళవారం ఉదయం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సచివాలయంలోని వారి చాంబర్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని పంటలను రూ. 500 బోనస్‌తో కొనుగోలు చేయాలని సీఎస్‌కు బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతులకు రూ.25 వేలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.సీఎస్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కేపీ.వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూధనా చారి, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, దండే విఠల్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

# మాలలకు కొమ్ము కాస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మాదిగలను కాంగ్రెస్ లో రాజకీయంగా సమాధి చేస్తున్న మల్లికార్జున్ ఖర్గే
- యం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ



**మంచిర్యాల ప్రతినిధి ఎప్రిల్ 2(నినాదం న్యూస్):**
రాష్ట్రంలోని 17పార్లమెంట్ సీట్లలో మాదిగలకు ఒక్క సీటు కేటాయించక పోవడం తమను మోసం చేసినట్లే అవుతుందని ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య అన్నారు.మంగళవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు తీరని అన్యాయం చేస్తుందని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడానికి మాదిగ జాతే కారణమని అనేక సందర్భాలలో ఆయనే ప్రస్తావించారని,తీరా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పూర్తిగా మాలలకు సరండర్ అయి వారిని తలపైకి ఎక్కించుకొని పాలన కొనసాగిస్తున్నాడని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా గలిగిన మాదిగలకు ఒక్క పార్లమెంటు సీటు కూడా కేటాయించకపోవడం బాధాకరంగా ఉందని ఆయన అన్నారు.నాడు కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కుటుంబ పాలన కోసం పోరాడాలని పిలుపునిచ్చిన సిఎం రేవంత్ రెడ్డి తీరా అధికారంలోకి వచ్చాక ప్రతి చోటా కుటుంబ పాలనే సాగిస్తున్నాడు అనడానికి అనేక కారణాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా ఉన్న బట్టి విక్రమార్క సోదరుడు మల్లు రవి ని నాగర్ కర్నూల్ ఎంపి అభ్యర్థిగా ప్రకటించడం,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,సోదరులు గడ్డం వివేక్ అయినటువంటి చెన్నూరు ఎమ్మెల్యే తనయుడు గడ్డం వంశీకృష్ణ ని పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం,నిన్నటి వరకు కాంగ్రెస్ పార్టీని కూలగొడతాం అని మాట్లాడిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను వరంగల్ ఎంపి గా ప్రకటించడం కుటుంబ పాలనకు నిదర్శనం అని అన్నారు.రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక సీటు కేటాయించకుండా మాలలకు 2 సీట్లు కేటాయించి ఊరికి ఒక్కరు కూడా లేనటువంటి బైండ్ల కులస్తులైన కడియం కావ్యను ప్రకటించడమంటే మాదిగలను రాజకీయంగా సమాధి చేయడమేనని ఆరోపించారు.రాష్ట్రంలో మాదిగలుగా కు అన్యాయం జరగడానికి ప్రధాన సూత్రధారి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అని అన్నారు.మాదిగల ఆకాంక్ష అయిన వర్గీకరణను పూర్తిగా కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడమే కాకుండా మాదిగలను రాజకీయంగా వెనుకకు నెట్టివేసే ప్రయత్నం చేస్తుండం దారుణమని అందుకే ప్రతి మాదిగ బిడ్డ కాంగ్రెస్ పార్టీని వీడి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా వేయొద్దని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఇంచార్జి కల్వల శరత్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా నాయకులు మంత్రి మల్లేష్ మాదిగ,యంఆర్పీయస్ బెల్లంపల్లి మండల అధ్యక్షులు కుషనపల్లి రాజలింగు మాదిగ,యంఆర్పీయస్ తాండూరు మండల అధ్యక్షులు సూనాని తరంగి మాదిగ,ఎంఎస్ఎఫ్ కో కన్వీనర్ ఇడిగిరాల అరుణ్ మాదిగ,నాయకులు జిలకర శంకర్ మాదిగ,గొగర్ల శంకర్ మాదిగ,కొప్పర్తి రాజలింగు మాదిగ,బొంకురి రాంచందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం ఎకరాకు 25వేలు ఇవ్వాలి : ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ ):**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో గ్రామాల వారీగా పంట నష్టం వివరాలు సేకరించి పరిహారం చెల్లించడం కోసం మంగళవారం రోజున స్థానిక ఎమ్మెల్యే కోవాలక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవాలక్ష్మీ మాట్లాడుతూ సాగు నీరు అందక ఎండిపోయిన పంటల పరిశీల కోసం అధికారుల బృందాలను ఏర్పాటు చేసి పంట నష్టం వివరాలను యుద్ధ ప్రాతిపదికన నమోదు చేసి బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ప్రతి ఎకరాకు 25 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట చేతికి వచ్చే దశలో వరి పోలాలు నీరందకా ఎండిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వలన పంట పొలాలకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వెంటనే కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులను ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో వరి పంటతో పాటు వివిధ పంటలకు మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ రూపాయలు 500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో బోనస్గా 500 రూపాయలు ఇస్తామని, వాగ్దానం చేశారని హామీని అమలు చేయాలని అన్నారు. ఖరీఫ్ పంటలకు బోనస్ ఇస్తామని ఇవ్వలేదన్నారు. యాసంగి పంటలకు బోనస్ చెల్లించేందుకు వెంటనే చర్యలు చేపట్టలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు వెంటనే చేయాలని అన్నారు. రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జెడ్పిటిసి అరగే ల నాగేశ్వరరావు,ఎంపిపి మల్లికార్జున యాదవ్, జెడ్పిటిసి అజయ్ కుమార్, సింగల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్,నాయకులు నిసార్,జీవన్ మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ వద్ద 7 లక్షల పట్టివేత!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( నినాదం న్యూస్ ):**
పార్లమెంటు ఎన్నికల నేపధ్యంలో ఎలక్షన్ కోడ్ అనుసరించి జిల్లా పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. మంగళవారం రోజున జైనూరు సిఐ సర్కిల్ పరిధిలోని ఉషగామ్ వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో ఉట్నూరు నుండి జైనురు కు బస్సులో ప్రయాణిస్తున్న జి. విజయ కుమారి అనే మహిళ వద్ద 7 లక్షల 30వేల రూపాయలు లభ్యమైనట్లు జైనూర్ సిఐ అంజయ్య తెలిపారు. ఆ డబ్బుకు సంబంధించి విజయ కుమారి ఎటువంటి పత్రాలు చూపకపోవడంతో స్వాధీనం చేసుకొని ఫ్లైయింగ్ స్క్వాడ్ కు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీలలో సిర్పూర్ (యు) ఎస్.ఐ.మాధవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి! కలెక్టర్ వెంకటేష్ దోత్రే!



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):**
ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యం కోసం వచ్చే రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది స్నేహపూర్వకంగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.మంగళవారం రోజున జిల్లా వైద్యాధికారి తుకారం బట్ తో పాటు కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోనే పలు వార్డులు రిజిస్టార్లు, రికార్డులను, మందుల నిల్వ లని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల మానవత్వంతో మెరుగైన సేవలు అందించాలని అన్నారు.రోగులకు అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సూచించారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు.వేసవి కాలం దృష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున అవసరమైన ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు,మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన కచ్చితంగా పాటించాలని అన్నారు.ఆసుపత్రిలోని రిజిస్టార్లు, రికార్డులు ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మి స్తున్న అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలించారు.పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కాగజ్నగర్ మండలం ఇస్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ దీపక్ తి వారితో కలిసి సందర్శించారు.ఆసుపత్రిని లోని రిజిస్టర్లు,రికార్డులు మందుల నిల్వలని పరిశీలించారు. ఆస్పత్రి సిబ్బంది ఆశ వర్కర్లతో వేసవికాలం దృష్ట్యా అందించవలసిన వైద్య సేవలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన మందు జాగ్రత్త చర్యలు వడదెబ్బ బాధితులకు అందించవలసిన సేవలపై అవగాహన కల్పించారు. సంభవిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాయిజమ్మ సాయి సేవాట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

**మంచిర్యాల ప్రతినిధి ఎప్రిల్ 2 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సనాతన ధర్మ బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో రాజేశ్వరి,శంకర్ ల సహకారంతో ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ పుట్టినరోజు సందర్భంగా గర్భిణులకు బాలింతలకు,రోగులకు,అన్నార్తులకు సాయి భోజన్ ద్వారా మంగళవారం అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అన్న దానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ట్రస్టు ద్వారా ఆకలితో ఉన్నవారికి సకాలంలో భోజనం అందజేయడానికి ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ట్రస్టు వ్యవస్థాపకులు అన్నారు.

# కొనసాగుతున్న ఎన్నికల కోడ్ !

- నియోజకవర్గంలో అధికారుల హడావుడి
- స్తబ్దతంగా ఉండిపోతున్న రాజకీయ పార్టీలు




**మణుగూరు ఏప్రిల్ 2 ( నినాదం న్యూస్) :**
పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చి 15 రోజులు గడిచిపోతుంది. నియోజకవర్గాల్లో మండలాల్లో అధికారులు హడావుడి కొనసాగుతుంది. కానీ పినపాక నియోజకవర్గం మహబూబాబాద్ పార్లమెంట్ స్థాయిలో అభ్యర్థులను అన్ని పార్టీలు కేటాయించింది. ఎన్నికల కోడ్ వచ్చినా మంకొనసాగుతుందిలేకపోవడంతో ప్రజల అయోమయానికి గురవుతున్నారు. అన్ని మండలాల్లో మామూలు పరిస్థితులే కొనసాగుతున్నాయి రాజకీయ పార్టీలు ఎన్నికల హడావుడి చేయకుండా స్తబ్దంగా ఉండిపోవటం కొత్త తరానికి నాంది పలుకుతున్నట్లు సూచనలు కనపడుతున్నాయి. ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు ముగిసి అద్భుత ఫలితాలను సాధించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టింది. ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్ పార్టీ మధ్య పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. తప్ప పార్లమెంటు ఎన్నికలపై దృష్టి పెట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పినపాక నియోజకవర్గం అన్ని మండలాల్లో ఎక్కడా కూడా ఫ్లెక్సీలు బ్యానర్స్ లేకపోవడం వింత పరిస్థితులను తలపిస్తుంది. అసలు పార్లమెంట్ ఎన్నికలు ఉన్నట్ల లేనట్లా అనే అభిప్రాయానికి ప్రజలు వచ్చినట్లు సమాచారం. అన్ని మండలాల్లో ప్రభుత్వ అధికారులు ఎన్నికల సిబ్బంది పోలీసులు హడావుడి చేస్తూ ఓటు హక్కు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధమని ర్యాలీలు నిర్వహిస్తున్నారు. తద్వారా ఎన్నికల నియమావళి పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఎక్కడ కూడా సభలు సమావేశాలు నిర్వహించకపోవడంతో ప్రజల్లో నిశ్శబ్ద వాతావరణం ఏర్పడింది. ఎన్నికలు అంటేనే గ్రామాల్లో సందడే సందడిగా ఉంటుంది కానీ ఆ పరిస్థితులు ఇప్పుడు కనిపించడం లేదు. అలాగే పోటీ చేసే అభ్యర్థులు ప్రజలతో మమేకం కావడం లేదు అనే విమర్శలు భారీగా అనిపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున డబ్బు మద్యం భారీగా పంపిణీ చేశారు. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు బూత్ కమిటీ కార్యకర్తల తో సమావేశాలు నిర్వహించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పంచిన డబ్బు మద్యం పార్లమెంటు ఎన్నికలు వచ్చేసరికి ఆ హడావుడి కనిపించక పోవడం లేదు. ఎందుకు ఆర్థిక పరిస్థితి ప్రధాన కారణమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దీంతో అసెంబ్లీ ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికలకు మధ్య భారీ వ్యత్యాసం కనబడుతుంది. ఎందుకంటే పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికలకు ఖర్చు భారీ మార్పు ఉండటమే ఎందుకు కారణమని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గాలివీస్తున్నట్లు తెలియడంతో ప్రతిపక్షాలకు చెందిన అభ్యర్థుల్లో రాజకీయ శూన్యత ఏర్పడుతున్నట్లు తెలుస్తుంది. నిన్న మొన్నటి వరకు అభ్యర్థులు లేక నానా అవస్థలు పడి అభ్యర్థుల ఖరారు చేసిన ప్రతిపక్ష పార్టీలు ఖర్చు విషయంలో వెనకంజు వేస్తున్నట్లు తెలుస్తుంది. కాగా అధికార కాంగ్రెస్ పార్టీలో టికెట్లు పోటీ ఖరారైన అభ్యర్థులు కూడా ఖర్చుకు వెనకం వేస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో దేశంలో రాష్ట్రంలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన ప్రతి పౌరుడికి వజ్రాయుధం. దీని ద్వారా నేతలు రాతలు మార్చేసే పరిస్థితి ఉంది, కానీ డబ్బు మద్యం కి దూరంగా ఉంటున్నట్లు తెలుస్తుంది. దీంతో పోటీ చేసే అభ్యర్థులు గాలిలో దీపం పెట్టి దేవుడిపై భారం వేస్తున్నట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో గెలుపు ఓటములు సర్వసాధారణం అందుకనే అభ్యర్థులు అంతా అధికారం కోల్పోయిన సొమ్ము మిగులుతుందని ఆడంబరాలకు పోతే మిగిలేది చిప్పే నని అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తుంది. ఇప్పుడు వరకు ఎన్నికల కోడ్ వచ్చింది దగ్గర నుంచి ఎన్నికలు చెక్పోస్ట్ లో తనిఖీలు చేసిన దగ్గర నుంచి ఒక్క రూపాయి కూడా దొరకలేదంటే దీనికి నిదర్శనం ఇట్లే అర్థమయిపోతుంది.

## పోలింగ్ బాధ్యతలపై అధికారులకు అవగాహన

**ఖమ్మం, ఏప్రిల్ 2, ( నినాదం న్యూస్):**
పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్ ల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, వైరా నియోజకవర్గ పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం



అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్ లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఇవిఎం యంత్రాలతో హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రం సింగ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మదన్ గోపాల్ తహశీల్దార్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

## నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు



**మణుగూరు ఏప్రిల్ 2 ( నినాదం న్యూస్) :**
ఎటువంటి పత్రాలు లేకుండా ఆధారాలు లేకుండా 6,50,000 నగదును తరలిస్తున్న వ్యక్తిని మంగళవారం సాయంత్రం మణుగూరు పోలీసులు వలపర్ని పట్టుకున్నారు. పోలీసులు తెలిపారు కమలాపురం గ్రామానికి చెందిన ఇట్టే పుల్లారావు ఐదు లక్షల రూపాయలు బైక్ మీద అధికారకంగా తరలిస్తుంటే వాహనాలు తనిఖీల్లో భాగంగా ఇతను బైకులో నగదు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు కాగా అదే ప్రాంతంలో కోటా అప్పారావు అనే వ్యక్తి దగ్గర బైక్ మీద 1,50,000 ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తుంటే పోలీసులు పట్టుకొని ఎలక్షన్స్ స్కాడికి ఈ నగదును అప్పజెప్పడం జరిగిందని మణుగూరు సతీష్ కుమార్ ఎస్సై రాజేష్ వారి సిబ్బంది తెలిపారు.

## ఉపాధి కూలీలు సేదతీరెందుకు నిలువ నీడ సౌకర్యం

### -నినాదం దినపత్రిక కథనానికి ఎఫెక్ట్



**ఆళ్లపల్లి ఏప్రిల్ 2 నినాదం న్యూస్:**
మండుటెండల్లో ఉపాధి హామీ పనులు,ఉపాధి కూలీలకు సేద తీరేందుకు నిలువ నీడ కానరాని నీరు కరువు అనే శీర్షిక కథనం నినాదం దినపత్రికలో ప్రచురితం కాగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి స్థానిక ఎంపిడిఓ రమాదేవి ఆదేశాల సారంగా ఈజీఎస్ సిబ్బంది ఏపీవో రఘునాథు ఫీల్డ్ అసిస్టెంట్లతో మాట్లాడి ఉపాధి పనులు చేపట్టే ప్రాంతాల వద్ద నిలువ నీడ పట్టాలు, నీటి సౌకర్యం కల్పించారు నినాదం దినపత్రిక ప్రతినిధికి ఉపాధి హామీ కూలీలు ధన్యవాదములు తెలిపారు .

## ఘనంగా సర్దార్ పాపన్నగౌడ్ వర్ధంతి



**ఖమ్మం ఏప్రిల్02( నినాదం న్యూస్ ):**
సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకుపోవాలని మాజీ ఎమ్మెల్సీ బాలసని లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద ఖమ్మం జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో జరిగిన బహుజన విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతిని పూలమాల లు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం పాపన్న చేసిన కృషి ఎవరు మర్చిపోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరగాని వెంకన్న గౌడ్ (పోలీస్) వడ్డెబోయిన నరసింహారావు గౌడ్ మంద రామారావు గౌడ్, బండి నాగేశ్వరరావు , బచ్చుల తిరుమలరావు జలగం వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాస్ మరికంటి వెంకట్ గౌడ్ మంద మోహన్ గౌడ్, వినోద్ రావు ఖమ్మం జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ సంఘం కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించుకోవాలి

- 5కె రన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గౌతమ్





**ఖమ్మం ఏప్రిల్ 02, ( నినాదం న్యూస్ ):**
ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. వివిధ వర్గాల వారు స్వచ్ఛందంగా 5కె రన్ లో పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటారు. వివిధ శాఖల అధికారులతో పాటు యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్ లో భాగస్వాములయ్యారు. 5కె రన్ విజయవంతానికి ముందస్తుగానే అధికారులు విస్తృత స్థాయిలో చేపట్టిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇచ్చాయి. సర్దార్ పటేల్ స్టేడియం నుండి చేపట్టిన 5కె రన్ ను జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెకర్స్ సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, జెండా ఊపి ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వివిధ వర్గాల వారు సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం పార్క్ వరకు పరుగు నిర్వహించారు. పరుగులో ప్రతిభ కనబరిచిన నలుగురికి జిల్లా కలెక్టర్ నగదు బహూకరించారు. అనంతరం అందరూ కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5కె రన్ లో వెయ్యి మంది యువత పాల్గొన్నారని, వీళ్ళందరూ కూడా తప్పనిసరిగా ఓటర్ గా పేరు నమోదు చేసుకోవాలని, నమోదు చేయడానికి ఏప్రిల్ 14 లాస్ట్ డేట్ అని, నమోదయిఉంటే ఓటు హక్కుని తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి మే 13వ తారీకు ఉపయోగించుకోవాలని సూచించారు. సి విజిల్ యాప్ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఈ యాప్ ని డౌన్లోడ్ చేసుకుని, రాజకీయ నాయకులు ప్రలోభాలకు గురి చేస్తే ఒక ఫోటోతీసి పంపిస్తే టీం వెంటనే అక్కడికి వెళ్లి వాళ్ళని అదుపులోకి తీసుకుంటుందని చెప్పారు.మునిసిపల్ కమిషనర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, 13వ తేదీన జరిగే ఎన్నికల్లో వినియోగించుకోవాలని కోరారు. ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా వారి ఓటు హక్కు ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చని, సి విజిల్ యాప్ ద్వారా అవినీతి అక్రమాలను అరికట్టవచ్చని చెప్పారు. 5కె రన్ లో పాల్గొన్న , శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, యూవరాజ్, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బండారు కవిత బీజేపీలో చేరిక



**కోదాడ టౌన్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
కోదాడ నియోజకవర్గానికి చెందిన బండారు కవిత అమరేందర్ రెడ్డి దంపతులు సోమవారం నాడు హైదరాబాదులోని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. నడిగుడెం మండలం బృందావనపురం గ్రామానికీ చెందిన కవిత విద్యాభ్యాసం అనంతరం కోదాడ లోని త్రివేణి, ఏం ఎస్ కళాశాలల్లో, వై వీ రెడ్డి కళాశాలలో అద్యపకురాలిగా పనిచేశారు. తర్వాత ఆస్ట్రేలియా కు వెళ్లి పది సవంత్సరాల పాటు ఉద్యోగం చేసి తిరిగి వచ్చి మాతృ భూమికి సేవ చేయాలన్న సంకల్పంతో సర్వేజనా ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. కరోనా సమయంలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఆన్లైన్ పుస్తకాలు పంపిణీ చేయడమే కాకుండా పాఠశాలలకు డిజిటల్ బోర్డులను కుడా పంపిణీ చేశారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం కూడా అందజేశారు. తమ సేవలను మరింత విస్తరించి ఎక్కువ మందికి సహాయం చేయటం కోసం, భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వం లోనే అది సాధ్యమని భారతీయ జనతా పార్టీలో చేరినట్టు తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్ అంతా బిజెపి దేనని రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్తోనే ఉద్యమ ఆకాంక్షలు నెరవేరుతాయని కవిత అన్నారు. తాము నిస్వార్థంగా కోదాడ ప్రజలకు సేవ చేయాలనే రాజకీయాల్లోకి వచ్చినట్టు, మహిళా శక్తి కి అండగా నిలిచిన ఏకైక పార్టీ బిజెపి అన్నారు. 75 సంవత్సరాల దేశ చరిత్రలో గడిచిన పదేళ్లలో జరిగిన అభివృద్దే భారత్ ను ప్రపంచ దేశాల సరసన నిలబెట్టింది అన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం మూడోసారి 400 కుపైగా సీట్లతో నరేంద్ర మోడీ అధికారంలో కి వచ్చి భారత్ ను తిరుగులేని శక్తిగా నిలబెట్టే కార్యం లో భాగస్వాములు అయ్యేందుకు ప్రజలు ఉత్సాహం తో ఉన్నారన్నారు. కోదాడ నియోజకవర్గం లో కూడా మార్పు కోసం బిజెపి లో చేరాలని తమకు ప్రజల ఆశీర్వాదం కావాలని అన్నారు. పార్టీలో చేరిన సందర్భంగా కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, నూనె సులోచన, మండల పార్టీ అధ్యక్షు లు కృష్ణ ప్రసాద్, దున్న సతీష్, బి. శ్రీనివాస్ నాయక్, మోదుగు శ్రీనివాస్ రెడ్డి , దేవరశెట్టి సత్యనారాయణ, సాతులూరి హనుమంతరావు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వరికోల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు



**పరకాల, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
నడికుడ మండలం వరి కోల్ గ్రామంలో గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పలువురు గౌడ కుల పెద్దలు సర్దార్ సర్వాయి భవన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. సర్దార్ సర్వాయి పాపన్న వారసులమని చెప్పుకునే విధంగా గౌడ కులస్తులకు అరుదైన గౌరవం తెచ్చిన అతి గొప్ప నాయకుడు గౌడ ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. గౌడ కులస్తులమందరం వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ముఖ్య నాయకులు పోశాల సమ్మయ్య గౌడ్. గోశాల అశోక్ గౌడ్ .తాళ్లపల్లి రాజు గౌడ్. తాళ్ల పెల్లి సంతోష్ గౌడ్ . సుదర్శన్ గౌడ్. మొండయ్య గౌడ్ .రామచంద్రగౌడ్. సదానందం గౌడ్. రాజు గౌడ్. మల్లయ్య గౌడ్. రఘు గౌడ్. రాములు గౌడ్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయుల నాటి శిల్పాలను పరిరక్షించుకోవాలి



**చింతపల్లి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
భావితరాలకు చరిత్ర పట్ల అవగాహన పొందడానికి కాకతీయుల నాటి శిల్పాలను పరిరక్షించుకోవాలని పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సీఈవో, ఈమని శివనాగిరెడ్డి అన్నారు. మండలంలోని గొడకొండ్ల గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాన్ని మంగళవారం ఆయన సందర్శించి , ఆలయంలోని శిల్పాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ కమిటీ చైర్మన్ అంగిరేకుల గోపాల్, కమిటీ సభ్యులతో మాట్లాడుతూ సుమారు 800 సంవత్సరాల నాటి కాకతీయుల శిల్పాలపై రంగుల వేసి ప్రాచీనతకు భంగం కలిగించవద్దని, రంగులు తొలగించి వాటి ఉనికిని రక్షించాలని అన్నారు. దేవాలయ ప్రాంగణంలోని సప్తమాతృకల శిలాఫలకం రెండు ముక్కలై, ఒకటి ప్రాకారం గోడకు బిగించి ఉండగా, మరొకటి మండప ద్వారానికి ఎడమవైపున బిగించి ఉన్నాయని, వాటిపై వేసిన నలుపు రంగు చరిత్రను చెరిపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. శిల్పాల చారిత్రక ప్రాధాన్యతను ఆయన సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇరుకుల రామ్మోహన్, కడారి జంగయ్య, గ్యార ఉమా యాదయ్య, తుగిరి వెంకటయ్య, వంగూరు శ్యాంసుందర్, అర్చకులు వైద్యుల ప్రవీణ్ శర్మ, బాపతు సత్యనారాయణ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం..

**పరకాల, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం దామెర మండలం లాదెళ్ల గ్రామంలో గ్రామీణ ఆరోగ్య కేంద్రం లో వృద్దులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్దలకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి ల ఆదేశానుసారం ఏర్పాటు చేసి బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహాకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్దులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందని, ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందని, ఇలాంటి




వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్దులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా . జె. కిషన్ రావు, డా. టి. మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, గంగాధర్, పవన్, నరసింహచారి, శ్రీకాంత్, సుమంత్, పోశాలు, గ్రామస్తులు మరియు వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా బీఆర్ఎస్ ఉద్యమ బాట

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల కరువు పరిస్థితులు ఏర్పడి, లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని.. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని నల్లగొండ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ , ఎమ్మెల్సీ కోటి రెడ్డి , నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి , కంచర్ల భూపాల్ రెడ్డి , నల్లబోతు భాస్కర రావు, చిరుమర్తి లింగయ్య లు ఆగ్రహం వ్యక్తంచేశారు.రెండు రోజుల క్రితం మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ పిలుపుమేరకు రైతులను ఆదుకోవాలని, ధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ హామీలు అమలు చేయాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వెళ్లగా.. వినతి పత్రం స్వీకరించడానికి జిల్లా ఉన్నతాధికారులు అందుబాటులో ఉండి తమను కలకపోవడంతో.. డిఆర్ఓ కు వినతిపత్రం అందజేశారు.ఇది ప్రజాస్వామ్య దేశమని.. రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తేవడానికి తాము కలెక్టరేట్ కు వస్తే తమను కలవకపోవడం మంచి పద్ధతి కాదని.. గతంలో కూడా ఇదే విధంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ ప్రజా సేవకులైన అధికారులు.. ప్రజల తరఫున ఎవరు వచ్చినా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుందని వారు అన్నారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ దున్నపోతుపై వర్షంలా రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే నీరు, విద్యుత్ నిర్వహణలో రైతులు ఆగమైతున్నారని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పార్టీ నాయకులను గుంజుకునే శ్రద్ధ రైతులపై లేదన్నారు. నీళ్లున్నా రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ



నిర్లక్ష్యాన్ని ఎండగడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు రామచంద్రు నాయక్. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి,కనగల్ ఎంపీపీ కరీం పాషా. సింగిల్ విండో చైర్మన్లు.వంగాల సహదేవరెడ్డి, ఆలకుంట్ల నాగరత్నం రాజు, దోటి శ్రీనివాస్‌లు. నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, నారబోయిన బిక్షం, బకరం వెంకన్న, తిప్పర్తి వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, నల్గొండ తిప్పర్తి కనగల్ పార్టీ అధ్యక్షులు. దేప వెంకట్ రెడ్డి పల్ రెడ్డి రవీందర్ రెడ్డి అయితగోని యాదవ్. పట్టణ పార్టీ కార్యదర్శి సంధినేని జనార్ధన్ రావు. మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్ రెడ్డి,మెరుగు గోపి.. నల్గొండ మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్..జి జంగయ్య. నాగరాజు విద్యార్థి నాయకుడు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నీటి సమస్య లేకుండా చూడాలి

**పరకాల, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ల ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో మంచి నీటి ఎద్దడి నివారణ కొరకు ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ముఖ్య అతిథిగా ఆర్డిఓ కే నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు వారానికి రెండు రోజులు తప్పని సరిగా గ్రామానికి వెళ్లి సమస్యలు గుర్తించి పరిష్కరించాలని అన్నారు. ఆర్.డబ్ల్యు.యస్ ఏఈ రమణ మాట్లాడుతూ ఎలాంటి నీటి సమస్య వచ్చినా వెంటనే



తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్ , గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మల్లికార్జున కార్గే, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**పరకాల, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు సీట్లు కేటాయింపులో మాదిగలను మోసం చేసింది .అని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి పరకాల నియోజకవర్గ ఇన్చార్జి మంద రాజు మాదిగ అన్నారు. మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూలి వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంకర్ మాదిగ. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో మల్లికార్జున కార్గే సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే తన సొంత మాలకులస్తులకే తెలంగాణ రాష్ట్రంలో ఎంపీ సీట్లు కేటాయిస్తున్నారని మాదిగలను సీఎం



రేవంత్ రెడ్డి అనుగదొక్కుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో 75% మాదిగ జనాభా ఉన్న ఒక ఎంపీ సీట్లు కూడా కేటాయించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాలల చేతిలో బంది అయ్యాడని ఎద్దేవా చేశారు.కడియం శ్రీహరి తన రాజకీయ జీవితము అంచలంచలుగా ఎదుగుకుంటూ ఇపుడు వరంగల్ పార్లమెంట్ ఎంపీ సీటు తన కూతురికి కావ్యకు ఇప్పించడం మాదిగలకు బాధాకరం మాదిగ కులస్తులు 100% కడియం కావ్యను మాదిగ పల్లెలలో మాదిగ గ్రామాలలో మండల కేంద్రంలో నియోజకవర్గంలో జిల్లా కేంద్రంలో రానీయమని ఓడించేందుకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్ .శంకర్. మురళి. పూర్ణయ్య. మధు. రవికుమార్ .రఘు. ప్రసాద్ .ప్రదీప్ .విజయ్. నాగరాజు. జయపాల్.మాదిగలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్



**కాటారం, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని కొత్తపెల్లి గ్రామంలోని లంబడి తండాకు చెందిన తేజావత్ సరోజన ఉదయం దేవునికి దీపం వెలిగించి కూలి పనికి వెళ్లడంతో ఇంటిలోని ఎలుకలు దీపాన్ని నెట్టడం వల్ల ఇల్లు మొత్తం కాలిపోవడంతో ఇంటిలోని సామాన్ మొత్తం కాలిపోయింది పేద కుటుంబానికి చెందిన తేజావత్ సరోజన భర్త కూడా కొన్ని సంవత్సరాల క్రితమే చనిపోయాడు దీనితో కొట్టుమ పోషణ కోసం కూలి పనికి వెళ్తుంది ఈమెకు ఒక కొడుకు ఉన్నాడు నిరుపేద కుటుంబం కావడంతో ఇద్దరు కలసి రోజు కూలి పనికి వెళ్లి ఇంటిని పోషించుకుంటున్నారు ఇంతలోనే వారి ఇల్లు మొత్తం కాలిపోవడంతో వీరి నిరుపేద కుటుంబం రోడ్డున పడాల్సి వచ్చింది విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఊరికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేసి బట్టలు, 25 కేజీ ల బియ్యం బస్తా, నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, ఇచ్చారు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు ఈ కార్యక్రమానికి సంబరాతి పోచన్న యూత్ ఇన్చార్జ్ చింతకింది రాజు, ఫౌండేషన్ డైరెక్టర్, పిడుగు ఓదెల్, మస్క శంకర్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏపీఎం రమాదేవి



**పరకాల, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
నడికుడ మండలం రామకృష్ణాపురం గ్రామంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మహేశ్వరి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఏపీఎం రమాదేవి హాజరై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాతలు పండించిన ప్రతి వరి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నదాతలు దళారులను నమ్మి మోసపోకూడదని ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2203,కామన్ గ్రేడ్ రూ.2183 చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో జమ వేస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం మార్కెట్ లో ఏ పంటకు విలువ ఉందో తెలుసుకొని దానికి అనుగుణంగా కృత్రిమ పంటలు వేసుకోవాలని తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బిక్షపతి .సిసి రాజు. వివో అధ్యక్షురాలు భారతి .హరిత.శోభ.రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి

**కోదాడ, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**



రక్తదానం చేయండి మరొకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు అన్నారు. మంగళవారం కోదాడ సిటీ హాస్పిటల్ లో మిరియాల రమాదేవికి అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం ఏర్పడడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామానికి చెందిన మంద నాగేంద్రబాబు బ్లడ్ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు మాతంగి సురేష్,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఆస్పత్రి, పోలింగ్ కేంద్రాల అకస్మిక తనిఖీ

**పరకాల, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**



పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పరకాల పట్టణ కేంద్రంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సుడిగాలి పర్యటన చేశారు. పట్టణ కేంద్రంలోని పోలింగ్ బూతులను మరియు ట్రైనింగ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు . అనంతరం ప్రభుత్వ సివిల్ ఆస్పత్రి సందర్శించి రికార్డులను పరిశీలించి ఆసుపత్రి విధివిధానాలపై సంబంధిత అధికారులను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ బూతుల వద్ద ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక పోలింగ్ బూత్ వద్ద చైర్ ద్వారా తీసుకు వెళ్ళడానికి ర్యాంప్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెక్ పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలని తెలియజేశారు. అనంతరంపరకాల పాలిటెక్నిక్ కళాశాల లో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణ చేపట్టేందుకు పిఓ, ఓ పిఓలకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పోలింగ్ అధికారులకు సిబ్బందికి ఎన్నికల విధివిధానాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే నారాయణ. తహసిల్దార్ ఏవి భాస్కర్. ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు. ఎన్నికల అధికారులు రెవెన్యూ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత బస్టాండ్ పున ప్రారంభం ఒక చారిత్రాత్మక విజయం

- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ను వినియోగంలో లేకపోవడం పట్ల ఆర్టిసి అధికారులు స్పందించి గతంలో ఐక్యవేదిక నినాదం దినపత్రికలో వరుస కథనాలతో కదిలిన ఆర్టీసీ యంత్రాంగం మంగళవారం ఆర్టీసీ అధికారులు పాత బస్టాండ్లను వినియోగంలోకి తీసుకొస్తామని అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను ఐక్యవేదిక అధ్యక్షులు విలేకరులతో వాపోయారు ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో కొనసాగుతున్నచైనా బజారు తీసివేయాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని. అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు హర్షం వ్యక్తం చేశారు వనపర్తిసంస్థానాధీశలురాజారామేశ్వరరావు ప్రజల కోసం బస్టాండ్ కై ఇచ్చిన స్థలాన్ని కొందరు ఆక్రమించగా దానిపై గత మూడు సంవత్సరాలుగా పోరాటం చేసి విజయం సాధించిన అఖిలపక్ష ఐక్యవేదిక. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి దిగి వచ్చి ప్రారంభం చేస్తానని చెప్పడంతో ఒక కొలిక్కి వచ్చినట్లు తెలిపారు తరువాత ఎలక్షన్లు వచ్చినయ్ ఇప్పుడున్న ప్రభుత్వం దాన్ని ముందుకు తీసుకువచ్చి ప్రజలకు మేలు చేస్తున్నందున దీనిపై శ్రమించిన ప్రతి ఒక్కరికి చేతులెత్తి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు. చెప్పారు ఆర్టీసీ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను విలేకరుల సమావేశంలో తెలుపుతూ రానున్న రోజులలో వనపర్తికి పాత బస్టాండు ఒక మైలురాయి అవుతుందని ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, గోపాల్ ,వైశాలి హెూటల్ ప్రభాకర్ రెడ్డి, రాములు, పాష, శివకుమార్,గంధం శ్రీను, గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఈవీఎంల వినియోగం, వీవీ ప్యాట్లపై అవగాహన పెంచుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఈవీఎంల వినియోగం, వీవీ ప్యాట్లు సహా ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల రోజున విధులను నిర్వర్తించడంపై ఆయన పలు సూచనలు చేశారు. పోలింగ్ సిబ్బంది శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని ఎన్నికల విధులపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ఎన్నికల విధులకు సంబంధించి ఏవైనా అనుమానాలు ఉంటే మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే సెక్టోరియల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం కోసం ఫామ్-12ను తప్పనిసరిగా నింపి సమర్పించాలని సూచించారు. సిబ్బంది ఈవీఎంల నిర్వహణపై చక్కటి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్ అనంతరం ఫారమ్ నింపే అంశంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా, జాగ్రత్తగా విధులు నిర్వహించేలా సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలని మాస్టర్ ట్రైనర్లకు కలెక్టర్ సూచించారు. ఎన్నికల మార్గదర్శకాలను సిబ్బందికి శిక్షణలో సవివరంగా తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ గురించి విద్యా శాఖ అధికారులను అడిగి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఎన్నికల అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఏబీ తండా దుర్గమ్మ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని ఏబి తండలో మంగళవారం దుర్గమ్మ పండుగ నిర్వహించడంతో ప్రజల గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలోత్ రవి, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జెడ్పిటిసి బానోత్ సింగ్ లాల్, ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, సావిత్రి, భాస్కర్ నాయక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి మోడీ రావడం ఖాయం

- బిజెపి పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి...



**కోదాడ, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
దేశంలో ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన కోదాడ నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పట్టణంలోని పెరిక హాస్టల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు గల్లి రాజకీయాలు కావని... ఢిల్లీ రాజకీయాలు అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి 40 సీట్ల కంటే ఎక్కువ రావన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉండి కూడా పంటలకు నీరు అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇరువురు మంత్రుల వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి శూన్యం అన్నారు. నల్లగొండ జిల్లాలో మూడు కుటుంబాల చేతిలోనే రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. ఫోన్ టాపింగ్, లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్టు తో టిఆర్ఎస్ ప్రతిష్ట పూర్తిగా దిగజారిపోయిందన్నారు. దేశంలో మోడీ గాలి వీస్తున్నదని, పదేళ్ల కాలంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మోడీ ఎన్నిక దేశాన్నికగా మారిపోయిందని, రానున్న ఎన్నికల్లో గణ విజయం సాధించి ఆయన మరోసారి ప్రధానమంత్రి అవటం ఖాయమన్నారు.. 500 ఏళ్ళు కలగా ఉన్న అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని ప్రధాని మోడీ తన పరిపాలన దక్షతతో ఎలాంటి అవాంతరాలు లేకుండా పూర్తి చేశారన్నారు. 370 ఆర్టికల్ రద్దుతో జమ్ము కాశ్మీర్లో ప్రజలు ప్రశాంతంగా జీవించగలుగుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను దారి మళ్ళించారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో రైతుల పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల పండించిన పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ అందించాలని, అమ్ముకునేందుకు ఐకెపి కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కోరారు. లేని పక్షంలో రైతుల సమస్యలపై తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. నల్గొండ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలంగా ఉందని ,ప్రజలు కూడా మోడీ పరిపాలన కోరుకుంటున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించి నల్గొండలో కాషాయ జండా ఎగరేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలిస్తే నియోజవర్గ వ్యాప్తంగా యువతకు ఉపయోగపడే విధంగా స్కిల్ సెంటర్లు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్, డ్రై పోర్ట్ ఏర్పాటు చేసి పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం అన్నారు. ప్రజల మరోసారి విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ఆశీర్వదించి బిజెపి పార్టీ కమలం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ విలేకరుల సమావేశంలో...జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి కోదాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కనగాల వెంకట్రామయ్య నూనె సులోచన కనగాల నారాయణ బోలిశెట్టి కృష్ణయ్య వంగవీటి శ్రీనివాసరావు ,యధా రమేష్ ,అక్కిరాజు యశ్వంత్, బండారు కవిత రెడ్డి ,డాక్టర్ అంజి యాదవ్, సాతులూరి హనుమంతరావు, ఓరుగంటి పురుషోత్తం, వంగాల పిచ్చయ్య, దుగ్గి వెంకటేష్, కొండ్లె రవికుమార్, చిలుకూరు శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలు నెరవేర్చిన తర్వాత ఓట్లు అడగాలి

**పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**



**మల్హర్‌రావు, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంథని నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధు తో కలిసి పాల్గొన్న మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కానీ ఉచిత హామీలు ఇచ్చి మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రంగు మూడు నెలల్లోనే బయటపడిందని అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఆ హామీని గాలికి వదిలేసారని , రైతులకు కనీసం రైతుబంధు కూడా వేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచిన ఇంకా గెలిచిన సంబరం లోనే ఉందని ఎండుతున్న పొలాలు, రైతుల కష్టాలు కాంగ్రెస్ మంత్రులకు నాయకులకు కనబడడం లేదని విమర్శించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో తాతలు తండ్రులు అనుభవించిన అధికారం చాలక ఇప్పుడు కొడుకు పెద్దపల్లి అభ్యర్థిగా ముందుకు వస్తున్నారని, ధనంలో పుట్టి ధనంలో పెరిగిన శ్రీమంతుడు కి పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ వందరోజుల పాలనలో అన్ని రంగాలలో విఫలమైందని ఆ విషయం ప్రజలు తెలుసుకున్నారని ముందు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అధిక సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి ఈ ప్రాంత కష్టసుఖాలు తెలిసిన నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని గత అసెంబ్లీ ఎన్నికలో మోసపోయిన ప్రజలకు నిజ నిజాలు తెలియజేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ చెప్పాల రామారావు, తాడిచెర్ల ఎంపిటిసి రావుల కల్పన, జిల్లా యువ నాయకులు జక్కు రాకేష్, మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి ,మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాసరావు, సింగిల్ విండో డైరెక్టర్లు మల్కా రాజేశ్వరరావు , మాచర్ల సురేష్,సుంకు రాము, సమ్మక్క -సమ్మయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాగిరి హరీష్, దేవర్నేం రాజేశ్వరరావు, వాలా యాదగిరిరావు, బూడిది సదానందం, నాగేశ్వరరావు, బండ రాజ్ కుమార్ మరియు తాజా మాజీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నయీంనగర్ నాలా అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని హనుమకొండ నగరంలో వరద ముంపు ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులతో నగరంలోని నయీం నగర్ వద్ద కరీంనగర్ రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. నగరం లో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేసి విధంగా కృషి చేయాలని అన్నారు. వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, గుంటి శ్రీనివాస్, తోట వెంకన్న, జక్కుల రవీందర్ యాదవ్, చీకటి శారద ఆనంద్, పోతుల శ్రీమాన్, మానస రాంప్రసాద్, మాజీ కార్పోరేటర్ వీరగంటిన రవీందర్, డాక్టర్ శ్రవణ్,రాహుల్ రెడ్డి, నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, నలుబోల సతీష్, మౌటం సత్యనారాయణ, పల్లె రాహుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్వాయి పాపన్న



**కోదాడ, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ కొండ సైదయ్య గౌడ్ ,ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు, గౌడ సంఘం సంఘం నాయకులు కారింగుల అంజన్ గౌడ్.. అన్నారు. సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదురుగా... సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో వారు ఇరువురు పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆయన పౌరుషాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. 300 సంవత్సరాలకంటే ముందే బహుజన రాజ్యం కొరకు గోల్కొండ కోటను అధిరోహించి గోల్కొండ సింహసనాన్ని వశపరుచుకున్న బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేసారు. పాపన్న గౌడ్ ఒక గౌడ కులానికే కాకుండా బీసీ సామాజిక వర్గానికి అన్ని కులాలకు సహకరించిన ధీరుడని, పెత్తందారులను ఎదురించి పెద ప్రజలకు అండగా నిలిచి ఆదుకున్నరని గుర్తు చేసారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం వ్యవసాయ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఉయ్యాల నరసయ్య గౌడ్ ,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లు మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్ , సంపేట ఉపేందర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ మరికంటి లక్ష్మణ్ గౌడ్, మొలుగురు నాగరాజు, మేకపోతుల సత్యనారాయణ గౌడ్, పుట్ట వెంకటేష్ గౌడ్ ,కౌన్సిలర్ అపర్ణ వెంకట గౌడ్, జర్నలిస్ట్ బండి శ్రీనివాస్ గౌడ్, కేశ గాని రమేష్ గౌడ్, సంపేట నరేష్ గౌడ్, మండవ నరసింహారావు గౌడ్ , విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు...



**కోదాడ, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో మంగళవారం గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న 313 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి, మహనీయుని జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నందుకు గాను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. సర్వాయి పాపన్న చేసిన సేవలను కొనియాడారు. అమరనాయుని వెంకటేశ్వరరావు. బాల బోయిన ఏడుకొండలు, బాల్యమైన రామారావు బాలేకపోయిన వేలాద్రి కాసాని పుల్లయ్య బాల బోయిన ధనమూర్తి వెంకయ్య నరసింహారావు ,మిరియాల అంజయ్య బాలబోయిన వెంకన్న గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎండల్లో తిరగొద్దు



**నూతనకల్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
ప్రస్తుతం ఎండలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో మండల ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం అన్నారు .మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అకస్మతిక ఆరోగ్య మహిళ కార్యక్రమానికి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తదనంతరం మాట్లాడుతూ ప్రజలు తీవ్రమైన ఎండల పట్ల జాగ్రత్తగా వడదెబ్బకు గురైన వారిని నీడ ప్రదేశానికి తరలించడం మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లు, వంటివి తాగించాలని తెలిపారు. దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరలించాలని సూచించారు. వేసవిలో ప్రజలు బయటకు వెళ్లే సమయంలో టోపీలు,గొడుగు వంటి వెంట తీసుకెళ్లాలని సూచించారు. చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, ఎండ పట్ల జాగ్రత్త ఉండాలని అవసరమైన ప్రయాణం చేయకూడదని సూచించారు. గ్రామాలలో ఆశలు ప్రజలకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పట్ల జాగ్రత్త చూపాలన్నారు. ఈనాటి కార్యక్రమంలో డాక్టర్ ఆశ్రిత,పీహెచ్ఎల్, సూపర్వైజర్లు, ఎంఎల్ హెచ్ పి, సిస్టర్ ,మేల్ స్టాఫ్, ఆశ, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో ఆటిజం అవగాహన దినోత్సవం

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల ఇండియన్ సైకియాట్రిస్ట్ అసోసియేషన్ , తెలంగాణ మెంటల్ హెల్త్ కమిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ అటిజం అవగాహన దినోత్సవాన్ని స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి , ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ మాట్లాడుతూ నవజాత శిశువు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో మాటలు సరిగ్గా రాకపోవడం బుద్ధి మా%శీ%ద్యం అలాగే పదేపదే మాట్లాడడం అలాగే విచిత్రంగా ప్రవర్తించడం లాంటి లక్షణాలు ఉండడాన్ని అటిజం బారిన పడ్డ పిల్లలుగా గుర్తించడం జరుగుతుందన్నారు. అయితే ఈ అటిజం బారిన పడడానికి చాలా రకాల కారణాలు ఉంటాయని ఆయన చెప్పారు. మహిళలు గర్భంతో ఉన్న సమయంలో సరైన పోషకాహారం తీసుకోకపోవడం అలాగే సరైన మందులు వాడకపోవడం అలాగే శరీరానికి పోషకాహారాలు లేని అనవసర ఆహార పదార్థాలు తీసుకోవడం అలాగే మత్తు పానీయాలు తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆర్టిజన్ బారిన పడతారని చెప్పారు. తల్లిదండ్రులు చిన్నప్పుడే ఈ విషయాన్ని గమనించి వారికి సరైన పోషక ఆహారం ఇవ్వడం వారిని ప్రోత్సహించే విధంగా వైద్యుల సలహాలతో ముందుకు వెళ్లినట్లయితే వారు ఉన్నత స్థాయికి ఎదగాగలరని తెలిపారు. ఇప్పటికే ఎంతోమంది అటిజం బారిన పడిన కూడా ఏదోరంగంలో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాలని వారు చెప్పారు.. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధికారి రసూల్ బి మాట్లాడుతూ ఆర్టిజం బారిన పడ్డ వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎలా పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి మానసిక వైద్యులు డాక్టర్ ఆకుల విశాల్ విషయాలు క్లుప్తంగా వివరించడం ఎంతో అభినందనీయమన్నారు. త్వరలో అటిజం బారిన పడ్డ పిల్లలకు వారి తల్లిదండ్రులకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అటిజం పట్ల అవగాహన కల్పించేందుకు సహకారం అందించాలని వైద్యులు డాక్టర్ విశాల్ ను కోరారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి స్నేహ సొసైటీ విద్యార్థులు, మరియు అటిజం భారిన పడిన పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# యాసంగి పంటకు ఐదు వందల బోనస్ ఇవ్వాలి

- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
ఆచరణకు సాధ్యం కానీ..అబద్ధాల హామీల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని...కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయడంతో పాటు యాసంగి పంటకు ఎప్రిల్, మే మాసాల్లో క్వింటాలుకు 500ల బోనస్ ఇవ్వాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.వేములవాడ నియోజకవర్గములోని కోనారావుపేట మండలం సుద్దాల, కనగర్తి, నిమ్మపల్లి, బావుసాయిపేట గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం 500లకు సిలిండర్, మహిళలకు 2500ల సాయం,కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, రైతుభరోసా ద్వారా 15000, వంటి హామీలు ఇచ్చారని ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజులు దాటినా కూడా అమలు చేయడం లేదని పేర్కొన్నారు.తెలంగాణ రాక ముందు నీళ్లు, విద్యుత్ కోసం రైతులు ఇబ్బంది పడేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 7778 మెగావాట్లు ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్నీ 26వేలకు పెంచడం జరిగిందన్నారు.తెలంగాణ రాక ముందు ఎక్కడ చూసిన రక్తపాతాలు జరిగేవని,యువకులను నక్సలైట్ల పేరుతో కాల్చి చంపేవారన్నారు. సాగునీళ్లు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారని పేర్కొన్నారు. తెలంగాణ వస్తే కరెంటు తీగలపై బట్టలు ఆరవేసుకోవాలని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారని ,కానీ పదేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ తెలంగాణ లో 26వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నిర్మాణం చేశారని పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని, తెలంగాణ ఏర్పాటయ్యాక కాళేశ్వరం ద్వారా సాగునీళ్లు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం చేసి వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వడం జరిగిందన్నారు. 1.61లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబర్ వరకు సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని.. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలను గుర్తించి ,ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లనే ఇప్పుడు సాగునీళ్లు లేక పంటలు ఎండుతున్నాయని మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన ఫిల్లర్ల వద్ద కాఫర్ డ్యాం నిర్మాణం చేసి ఉంటే ఇయ్యాల పంటలు నీళ్లు లేక ఎండిపోయే పరిస్థితి. వచ్చేది కాదన్నారు.కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఐదేళ్లలో ఐదు కొత్తలు తీసుకురాలేదని , బండి సంజయ్ గుడి తేలేదు..బడి తేలేదని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని, బీఆర్ఎస్ కార్యకర్తలందరికి పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, వేములవాడ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మేడ లక్ష్మీ నర్సింహరావు, ఎంపీపీ చంద్రయ్య గౌడ్,పీఏసీఎస్ చైర్మన్లు బండ నర్సయ్య, రామ్మోహన్ రావు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేవయ్య, శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రభాకర్ రావు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



**జగిత్యాల, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ వెల్లడించారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ఖబరస్థాన్‌ను శుభ్రం చేయించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఖబరస్తాన్‌ను మంగళవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు శుభ్రం చేయించారు. ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఖబరస్తాన్ లో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయించారు. ఈనెల 11వ తేదీన రంజాన్ పండుగ పురస్కరించుకొని ఖబరస్తాన్ లో పెరుకోపోయిన మొక్కలను,చెత్త తొలగింపు పనులను దగ్గరుండి మున్సిపల్ సిబ్బందితో చేయించారు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం లో ఉపవాస దీక్షలు ఉండి అందరూ సుఖసంతోషలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన కాల్వ సుజాత



**జమ్మికుంట, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ చైర్పర్సన్‌గా కాల్వ సుజాతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నుకోవడంతో వారిని హైదరాబాదులో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన జమ్మికుంట వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని రకాల కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమించడం సంతోషంగా ఉందని అందులో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కాల్వ సుజాతను నియమించడం మరింత సంతోషంగా ఉందని ఆమె అన్నారు. వైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన కాల్వ సుజాతను మంగళవారం హైదరాబాదులో కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించడం జరిగిందని ఆమె తెలిపారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయిస్తామనడం సంతోషంగా ఉందని కాల్వ సుజాత ఆధ్వర్యంలో వైశ్య కార్పొరేషన్ మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆమె తెలిపారు.

## దీక్షల పేరుతో రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్న బండి

- సర్దార్ రవీందర్ సింగ్ మాజీ మేయర్ మాజీ సివిల్ సప్లై చైర్మన్



**కరీంనగర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
బండి సంజయ్ రాజకీయ డ్రామాలకు తెర లేపడాని ఎన్నికలు వస్తేనే ఇలాంటి డ్రామాలు గుర్తు వస్తాయని, సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. మంగళవారం రోజున హోటల్ తారక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మేయర్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ,బండి సంజయ్ గత 5సంవత్సరాల నుండి కరీంనగర్ నియోజకవర్గ ప్రజల తరుపున ఎ ఒక్క పోరాటం చేసింది లేదని ఓట్లు దగ్గరికి రాగానే దీక్షలు, నిరసనలు, సొమ్మా సిల్లీ పడిపోవడం. యువతను రెచ్చగొట్టడం, కులాల మధ్య మత విద్వేషాలు తేవడం సంజయ్ కి అలవాటు అయ్యిందని ఏద్దేవా చేసిన రవీందర్ సింగ్ గత పది సంవత్సరాల కాలంలో ఒక్క పథకం మోడీ ప్రభుత్వం.తెలేదని నల్ల చట్టాలు తెచ్చి రైతుల నడ్డి వీరచిందని మండి పడ్డారు,పైగా ఉత్తర భారత దేశం లో రైతుల కొరకు వారి పక్షాన దీక్షలు చేసిన రైతలపై దాడులు చేయడం. వారిపై కార్లు ఎక్కించి చంపిన చరిత్ర మోడీ ప్రభుత్వం చేసిన ఘనత అన్నారు.సంజయ్ ఎన్ని డ్రామాలు వేసిన డిపాజిట్ గల్లంతు అవ్వడం ఖాయం అన్నారు. ఏనాడూ కరీంనగర్ ప్రజల పక్షాన పార్లమెంట్ లో మాట్లాడలేదని ఆయనకు నియోజకవర్గ ప్రజల పై మాట్లాడడానికి ఐదు నిముషాల టైమ్ లేదన్నారు. ఈ సారి ప్రజల కొరకు కొట్లాడే వ్యక్తి మేధావి,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ గెలవడం ఖాయం అన్నారు.చెంద్రబాబు ముసగులో తెలంగాణ లో రేవంత్ రెడ్డి పరిపాలన చేస్తున్నాడని ఇద్దరు కలిసి,తెలంగాణ లో పాలన సాగిస్తున్నారు వీరిది విడదీయారని బంధం. రేవంత్ రెడ్డి, మోడీది బడే భాయ్,చోటే భాయ్ స్నేహం అన్నారు.బండి సంజయ్ కి కరీంనగర్ ప్రజల పట్ల దీక్ష చేసే నైతిక హక్కు లేదని నియోజకవర్గ ప్రజలకు మోదటగా క్షేమపన చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, పొన్నం అనిల్ గౌడ్, కేంసారపు తిరుపతి, పెండ్యాల మహేష్, తుల భాస్కర్ రావు, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## అతి త్వరలో బీజేపీ ప్రజా మేనిఫెస్టో

- ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
సమాజంలోని అన్ని వర్గాల ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించి అతి త్వరలో బీజేపీ పక్షాన ప్రజా మేనిఫెస్టోను విడుదల చేస్తామని మేనిఫెస్టో కమిటీ సభ్యులు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి కుటుంబ పార్టీల మాదిరిగా నాలుగు గోడల మధ్య మేనిఫెస్టోను రూపొందించబోమని, ప్రజల నుండి నేరుగా అభిప్రాయాలను సేకరించిన తరువాతే ప్రజాకర్షక మేనిఫెస్టోను రూపొందించి విడుదల చేస్తామన్నారు.రైతన్నలారా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా అతి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేయబోతున్నాం. వ్యవసాయ రంగానికి సంబంధించి ఏ అంశాలను మేనిఫెస్టోలో చేర్చాలనే అంశంపై నేరుగా రైతుల నుండి అభిప్రాయాలను సేకరిస్తున్నాం... మీరేం కోరుకుంటున్నారో మీ అభిప్రాయాలను చెప్పండి' అంటూ కరీంనగర్ జిల్లా రైతులతో బీజేపీ జిల్లా రైతాంగాన్ని కోరారు. ఈరోజు మధ్యాహ్నం ఎంపీ కార్యాలయంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ తమ అభిప్రాయాలు వెల్లడించారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడంవల్ల వ్యవసాయం చేయడం చాలా ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్. కుమార్ మాట్లాడుతూ,ఇప్పటి వరకు యువత, రైతుల అభిప్రాయాలను సేకరించామని, ఈనెల 5లోపు కార్మికులు, మహిళలు సహా అన్నివర్గాల ప్రజల అభిప్రాయాల సేకరణను పూర్తి చేస్తామని తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు కొనసాగించాలి



**జమ్మికుంట, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు కొనసాగించాలని గౌడ సంఘం నాయకులు దేశిని కోటి, నేరెళ్ల మహేందర్ గౌడ్ కౌన్సిలర్ బొంగొని వీరన్న గౌడ్ అన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన వీరుడని కొనియాడారు. దళిత, బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప మహానీయుడని అన్నారు. రఘునాథపల్లి మండం ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశాడని అతడే మన బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పైడిపల్లి అయోధ్య గౌడ్, బొంగోని వీరన్న గౌడ్,నేరెళ్ల మహేందర్ గౌడ్ ఇతర గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ, సంక్షేమ హాస్టల్‌ల సమస్యలు పరిష్కరించాలి




**జమ్మికుంట, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
విద్యారంగ, సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటింగ్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అందుతున్న కానీ సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ఎందుకు మెస్ కాస్మోటింగ్ చార్జీలు పెంచడం లేదని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగం అనేక సమస్యలతో సతమతం అవుతుందని తెలిపారు. విద్యార్థులకు వేసవి కాలం ఈ మధ్య కాలం లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వారికి మధ్యాహ్నం మజ్జిక ఇవ్వాలని అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బన్నీ, భాను, సందేశ్ తధితరులు పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



**కరీంనగర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
కరీంనగర్‌లోని గీతా భవన్ చౌరస్తా లో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన,కార్యక్రమానికి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ హాజరై సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా గౌడ సంఘం నేతలు సర్దార్ పాపన్న చిత్ర పటానికి పూలమల వేసి ఘనంగా నివాళులు ,అర్పించినారు.అనంతరం మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 10 వేల సైన్యాన్ని ఏర్పాటు చేసి గోల్కొండ కోటకు రాజు అయిన మొదటి చక్రవర్తి ఆయన చేసిన సంస్కరణలు బహుజనుల కోసం ఎంతో ఉపయోగపడుతున్నాయి.అంతే కాక సర్వైపేట లో ఉన్న అతని స్థావరాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషితో టూరిజం ప్లేస్ చేసుటకు కృషి చేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు తాల్లపల్లి హరికుమర్ గౌడ్,జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మాచెర్ల అంజన్న గౌడ్, జిల్లా సర్పంచ్లు పోరం మాజీ అధ్యక్షులు అంతటి అన్నయ్య ,జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు, బుర్ర ముత్తయ్య గౌడ్,జిల్లా గౌడ సంఘం నాయకులు దూలం అంజన్న గౌడ్, కామనపూర్ మాజీ ఏంపిటిసి పంజాల శ్రీనివాస్ గౌడ్,పేరు మండ్ల గంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్లు బొమ్మ ఈశ్వర్ గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, పురుషోత్తం సుగునకర్ గౌడ్,మహేందర్ గౌడ్,నాగుల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రైతు దీక్షకు మద్దతు తెలిపిన జమ్మికుంట బీజేపీ నాయకులు...



**జమ్మికుంట, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
కరీంనగర్ పార్లమెంట్ రైతు కోసం – జంగ్ సైరన్ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో "రైతు దీక్ష"కు జమ్మికుంట బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు.కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు రైతు దీక్ష అనంతరం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బిజెపి నాయకులు ఆకుల రాజేందర్ పల్లపు రవి ఠాగూర్ రాజేష్ కైలాష్ కోటి గణేష్ తూడి రవిచందర్ రెడ్డి మేక సుధాకర్ రెడ్డి మోడం రాజు రాచపల్లి ప్రశాంత్ బూరుగుపల్లి రామ్ పత్తి జనార్ధన్ రెడ్డి యాంసాని సమ్మయ్య కొండ్ర పాపయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహానికి ప్రతీకగా నిలిచిన అల్ఫోర్స్ సమ్మోహనం



**కరీంనగర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
సంస్కృతి సాంప్రదాయాలకు భారతదేశం ఆదర్శం అని విద్యార్థులు సమాజంలో ప్రతిఒక్కరు సాంప్రదాయాలను విధిగా పాటించి ఆదర్శవంతంగా ఉండాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి స్థానిక రేకుర్తి లోని శుభమ్ గార్డెన్స్లో ఏర్పాటు,చేసిన అల్ఫోర్స్ సమ్మోహనం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై సంప్రదాయ బద్ధంగా వేదమంత్రోచ్ఛారణల మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి ప్రపంచంలో విద్యార్థులు అన్ని అంశాలలో పట్టు సాధించి ఉండాలని సమాజంలో అగ్రగామిగా కొనసాగించాలని, ప్రతి విద్యార్థి బాల్యదశ నుండే మేథాశక్తిని పెంపొందించుకొని విషయాలలో నిమగ్నమై ఇతరులతో పోటీపడి వారిలో ఉన్నటువంటి పోటీతత్వంతో పోల్చుకొని ఆదర్శవంతంగా ఉండాలని అభిప్రాయపడ్డారు.తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇష్టమూన రంగంలో వనరులు ప్రోత్సాహం అందించడంతో పాటు వారికి ఉపశమనం కలిగించటానికి పలు వినోద కార్యక్రమాలు పాల్గొనేలా చూడాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి అత్యుత్తమ లక్షణాలతో ఉత్తమంగా ఉండాలని చెప్పారు. నేడు మన భారతదేశానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు యావత్ ప్రపంచాన్ని వారి ప్రతిభతో శాసిస్తున్నారని ఇది ఎంతో గర్వనీయమని చెప్పారు. ప్రత్యేకంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎలువంటి ఒత్తిడి లేకుండా చదువుకునేందుకు వాతావరణం కల్పించాలని అన్నారు. నేడు తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తు కై ప్రణాళికలు రచించి తగిన విధంగా కొనసాగాలని వారి కోరికను అనుసరించి ప్రోత్సాహం అందించాలని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి 'గణపతి, గులాబి శరార, అమ్మ నాన్న ప్రాముఖ్యత , హైద్రాబాద్ రజాకర్ బానిసత్వం నుండి విముక్తి నృత్యాలు చాలా ఆకర్షణీయంగా నిల్చాయి. అదేవిధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు పరీక్షలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



### ప్యాషన్ ఫ్రూట్
## పోషకాల స్టోర్‌హౌస్

ప్యాషన్ ఫ్రూట్.. దీనినే కృష్ణా పండు అని కూడా అంటారు. ఈ రోజుల్లో దీని ట్రెండ్ ప్రజల్లో బాగా పెరిగింది. ఈ పాషన్ ఫ్రూట్ లోపల గుజ్జు, గింజలతో కూడి ఉంటుంది.దీని తొక్క మాత్రం గట్టిగా చూడటానికి కాస్త మారేడు కాయకు దగ్గరగా ఉంటుంది. ఇది రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ పండులో 500 కంటే ఎక్కువ రకాలు ఉన్నాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీన్ని తినడం వల్ల బ్లడ్ షుగర్, ఊబకాయం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ ప్యాషన్ ఫ్రూట్ వల్ల కలిగే ఇతర ప్రయోజనాలను తెలుసుకుందాం..

ప్రస్తుత రోజుల్లో కివీ, అవకాడో, బ్లూబెర్రీ వంటి అన్యదేశ పండ్ల వినియోగ ధోరణి ప్రజల్లో పెరిగింది. అదేవిధంగా ప్యాషన్ ఫ్రూట్ అంటే కృష్ణా పండుకి కూడా డిమాండ్ పెరిగింది. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పాషన్ ఫ్రూట్ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి..**

దయాబెటిక్ రోగులకు పాషన్ ఫ్రూట్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీని కారణంగా చక్కెర పెరగదు. దీనితో పాటు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ స్థాయిని అదుపులో ఉంచుతుంది.

**మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది..**

ప్యాషన్ ఫ్రూట్‌లో పొటాషియం, ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది కాకుండా, ఇందులో ఉండే ఫైబర్ మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది .

**రక్త ప్రసరణను ఆరోగ్యంగా ఉంచుతాయి..**

ఇటువంటి సమ్మేళనాలు పాషన్ ఫ్రూట్ విత్తనాలలో లభిస్తాయి. ఇవి సరైన రక్త ప్రసరణను నిర్వహిస్తాయి. ఇందులో ఉండే పిసెటానాల్, స్కిర్పుసిన్ బి అనే సమ్మేళనం గుండె జబ్బుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. రక్త ప్రసరణను సక్రమంగా నిర్వహిస్తుంది.

**బరువు తగ్గడంలో సహాయపడుతుంది..**

ప్యాషన్ ఫ్రూట్‌లో చాలా యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీన్ని తీసుకోవడం ద్వారా, శరీరంలోని జీవక్రియ వేగంగా జరుగుతుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది మరియు బరువును అదుపులో ఉంచుతుంది.


**రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి..**

పాషన్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ, సి మరియు బీటా కెరోటిన్ వంటి పోషకాలు ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి.

# డయాబెటిస్‌కు చెక్ పెట్టాలంటే...



**ఆహారంలో రెగ్యులర్‌గా చేర్చుకుంటే ఊహించని రిజల్ట్**



ప్రస్తుత కాలంలో డయాబెటిస్ సమస్య అందరిలో కనిపిస్తోంది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా చాలామంది మధుమేహం బారిన పడుతున్నారు. అయితే, డయాబెటిస్‌తో జీవించడం ఏ వ్యక్తికి అంత సులభం కాదు.. ఈ సమయంలో ఆహారం, పానీయాల గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలి.. ఏమి తినాలి..? ఏమి తినకూడదు..? అనే పూర్తి జాబితాపై అవగాహనతో ఉండాలి. అయితే, మధుమేహం సమస్యతో బాధపడుతున్న వారికి క్యాబేజీ వరం లాంటిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. క్యాబేజీ తినడం ద్వారా మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను పొందవచ్చు. పచ్చని ఆకు కూరలు ఎల్లప్పుడూ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. క్యాబేజీని తినడం ద్వారా, మీ శరీరానికి విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, ఫైటోన్యూట్రియెంట్లు లభిస్తాయి. ఇందులో ఉండే యాంటీ–ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అనేక వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తాయి.

**క్యాబేజీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు**

దయాబెటిస్‌లో ప్రభావవంతంగా ఉంటుంది: మీకు దయాబెటిస్ ఉన్నట్లయితే, గ్లూకోజ్ స్పైక్ భయం కొనసాగుతున్నట్లయితే.. మీ రెగ్యులర్ డైట్‌లో క్యాబేజీని తినడం ప్రారంభించండి. ఎందుకంటే ఈ కూరగాయలలో యాంటీహైపెర్గ్లైసీమిక్ ప్రభావాలు ఉన్నాయి. ఇవి చక్కెరను తట్టుకునే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇంకా ఇన్సులిన్ స్థాయిలను కూడా పెంచుతాయి. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది: క్యాబేజీ మన జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది. ఎందుకంటే ఇందులో ఫైబర్, ఆంథోసైనిన్లు, పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉంటాయి. మీకు మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ లేదా కడుపు సంబంధిత సమస్యలు ఉంటే ఈరోజు నుంచే క్యాబేజీ తినడం ప్రారంభించండి.మీ బరువును అదుపులో ఉంచుకోండి: ప్రస్తుత కాలంలో బరువు పెరగడం పెద్ద సమస్యగా మారింది. దీన్ని నివారించడానికి, మనం ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకుంటాము. అటువంటి పరిస్థితిలో క్యాబేజీ మీకు గొప్ప ఎంపిక.. ఎందుకంటే ఇది చాలా తక్కువ కేలరీలతో ఉండటంతోపాటు బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. దీనివల్ల మీ పొట్ట, నడుము ప్రాంతంలో కొవ్వు తగ్గుతుంది. ఇంకా కొవ్వు పెరగకకుండా బరువును నియంత్రణలో ఉంచుతుందోగనిరోధక శక్తి పెరుగుతుంది: మారుతున్న సీజన్‌లో ఇన్‌ఫెక్షన్ వచ్చే ప్రమాదం తరచుగా పెరుగుతుంది. దీని వల్ల జలుబు, దగ్గు, అనేక ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు మీ రెగ్యులర్ డైట్‌లో క్యాబేజీని చేర్చుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### మీరు మర్చిపోయి కూడా
## లెమన్ వాటర్ తాగకండి..!

లెమన్ వాటర్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. దాని ఆరోగ్య ప్రయోజనాల కారణంగా మనలో చాలా మంది ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాస్ లెమన్ వాటర్ తాగడం అలవాటుగా చేసుకున్నారు.ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేసి బరువు తగ్గడంలో సహాయపడు తుంది. నిమ్మకాయ నీటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అయితే నిమ్మరసం తాగడం వల్ల కొంతమందికి హాని కలుగుతుందని మీకు తెలుసా? అవును, లెమన్ వాటర్ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో అనేక సమస్యలు వస్తాయి ..కాబట్టి..ఎలాంటి వ్యక్తులు నిమ్మరసం తాగకూడదో ఇక్కడ తెలుసుకుందాం..

**ఎసిడిటీ సమస్య ఉన్నవారు..**

ఎసిడిటీ సమస్యలతో బాధపడేవారు లెమన్ వాటర్ ఎక్కువగా తీసుకోవడం మానుకోవాలి. వాస్తవానికి, ఇది పెద్ద మొత్తంలో సిట్రిక్ యాసిడ్ ను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో ఆమ్లతను మరింత పెంచుతుంది. దీని కారణంగా మీరు ఇతర కడుపు సంబంధిత సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

**దంత సమస్యలు ఉన్నవారు ..**

దంత సమస్యలు ఉన్నవారు లెమన్ వాటర్ తాగడం మానుకోవాలి. నిమ్మకాయల్లో ఉండే యాసిడ్ పంటి ఎనామిల్‌ను దెబ్బతీస్తుంది. ఇది దంతాలలో సున్నితత్వ సమస్యలను కలిగిస్తుంది. మీకు దంత సమస్యలు ఉంటే, దానిని తీసుకునే ముందు మీ దంతవైద్యుడిని సంప్రదించండి.

**ఎముక సంబంధిత సమస్యలు ఉన్నవారు**

ఎముక సంబంధిత సమస్యలతో బాధపడేవారు నిమ్మరసం తాగకూడదు. నిమ్మరసం ఎక్కువగా తాగడం వల్ల మీ ఎముకలు దెబ్బతింటాయి. వాస్తవానికి, ఇందులోని యాసిడ్ కారణంగా, ఎముకలలో కాల్షియం తీవ్రమైన కోతను అనుభవిస్తుంది. ఇది మూత్రం ద్వారా విసర్జించబడుతుంది.

# అవని

### మారేడు దళం..
## సర్వ రోగాలకు దివ్యౌషధం..!



బిల్వ పత్రం.. మారేడు దళం.. ఆ మహా శివుడికి అత్యంత ప్రితికరమైనది. పరమ శివుడిని ప్రసన్నం చేసుకోవాలంటే..చెంబు నీళు ,, ఒక్క మారేడు దళం సమర్పిస్తే చాలని భక్తుల విశ్వాసం.ఎటువంటి ఆడంబరాలు లేకపోయినా బిల్వదళం అర్పిస్తే ఆ పరమేశ్వరుడు సంతోషిస్తాడని అంటారు. అయితే ఈ మారేడు దళం కేవలం పూజకు మాత్రమే కాదు.. ఆరోగ్యానికి కూడా చాలామంచిదని ఆయుర్వేద నిపుణుల చెబుతున్నారు. మారేడులో విటమిన్లు ఎ, బి1, బి2, సి, ఖనిజాలు, కాల్షియం, పొటాషియం, ఇనుముతో కూడిన అనేక పోషకాలున్నాయి. ముఖ్యంగా వేసవికాలంలో ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో మారేడు ఆకులు తింటే బోలెడు ఆరోగ్యప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులోని ఔషధ గుణాలు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..

మారేడు ఆకులు.. ఆరోగ్య పరంగా ఎంతో మేలు చేస్తుంది. దీనిని తినడం వల్ల గుండె జబ్బులు, కాలేయ సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. ఖాళీ కడుపుతో బెల్‌పత్రి తింటే ఎన్నో ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో మారేడు ఆకులను తీసుకుంటే, అందులో ఉండే యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మారేడు ఆకులలో ధమనులు గట్టిపడకుండా నిరోధించే గుణం వుంది. ఇవి గుండెను వ్యాధుల నుండి రక్షిస్తాయి. బిల్వ పత్రంలో పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల రక్తపోటుతో బాధపడేవారికి మేలు చేస్తుంది. బిల్వపత్రంలో ఉండే ఐరన్ రక్తంలో ఎర్ర రక్త కణాలు, హిమోగ్లోబిన్ కౌంట్‌ను పెంచుతుంది. బిల్వ పత్రంలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండటం వల్ల ఇది శరీరానికి తగినంత శక్తిని అందిస్తుంది. మారేడుతో అధిక కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.తరచూ మీకు నోటిపూతతో ఇబ్బంది పడేవారు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో బెల్ పత్రి తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం మీరు నాలుగు మారేడు ఆకులు తీసుకుని పచ్చిగానే నమిలి తినవచ్చు. అంతేకాదు..మధుమేహం బాధితులకు సైతం ఇది మందుగా పనిచేస్తుంది. బిల్వ పత్రం అతిసార, మొలలు, చక్కెర వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు చేస్తుంది. దయాబెటిక్ పేషెంట్ ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో బెల్‌పత్రిని తీసుకోవచ్చు. ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ ఆకులు తినటం వల్ల గ్యాస్, అసిడిటీ, అజీర్ణం నుండి ఉపశమనం లభిస్తుంది.

# మార్కెట్

## రాబడే పరమావధిగా ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెడుతున్నారా?

**-ఈ జాగ్రత్తలు తీసుకోకపోతే మీ సొమ్ము ఫసక్**



పెట్టుబడిదారులు తమ పెట్టుబడికి మంచి రాబడి కావాలని కోరుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలో రాబడే పరమావధిగా ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఆశ్రయిస్తూ ఉంటారు. ఎఫ్‌డీలు చాలా కాలంగా రిస్క్ ఫేస్ చేయలేని పెట్టుబడిదారులకు ప్రాధాన్యతనిచ్చే పెట్టుబడి మార్గంగా ఉన్నాయి.ఇవి స్థిరత్వంతో పాటు హామీతో కూడిన రాబడిని అందిస్తాయి. అయినప్పటికీ అనేక ఎంపికలను నావిగేట్ చేయడం చాలా కష్టంగా ఉంటుంది. మార్కెట్ హెచ్చుతగ్గులపై విముఖత కలిగి ఉంటే లేదా మూలధన సంరక్షణకు ప్రాధాన్యతనిస్తే ఫిక్స్‌డ్ డిపాజిట్లు సరైన ఎంపిక అని మార్కెట్ నిపుణులు వివరిస్తున్నారు. వాహనం కొనడం లేదా విహారయాత్రకు నిధులు సమకూర్చడం వంటి చిన్న నుంచి మధ్యస్థ కాల ఆర్థిక లక్ష్యాలు (సాధారణంగా 1-5 సంవత్సరాలు) ఉంటే ఎఫ్‌డీలు మీ పొదుపును పెంచుకోవడానికి సురక్షితమైన మార్గాన్ని అందిస్తాయి. ఊహించని ఖర్చుల కోసం అత్యవసర నిధిని నిర్మించడం చాలా ముఖ్యం. ఎఫ్‌డీలు అకాల ఉపసంహరణకు అనుమతి ఇవ్వవనే కారణంతో కొంత మంది వాటిల్లో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడరు. అయితే ఎఫ్‌డీల్లో పెట్టుబడి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఓ సారి తెలుసుకుందాం.

**బ్యాంకు ఎంపిక**

ఎఫ్‌డీల్లో పెట్టుబడి సమయంలో మంచి బ్యాంకును ఎంచుకోవడం చాలా ముఖ్యం. అధిక విశ్వసనీయత కలిగిన బ్యాంకులను ఎంచుకోవాలని నిపుణులు చెబతున్నారు. భారతదేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు తరచుగా పోటీ వడ్డీ రేట్లు మరియు సురక్షిత పెట్టుబడి వాతావరణాన్ని అందిస్తాయి.

**వడ్డీ రేట్లు పోల్చడం**

వివిధ బ్యాంకులు అందించే వడ్డీ రేట్లను సరిపోల్చాలి. అధిక రేట్లు ఆకర్షణీయంగా అనిపించినప్పటికీ అవి మార్కెట్ ప్రమాణాలు, బ్యాంక్ స్థిరత్వానికి అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించుకోండి.

**బ్యాంకుల పరిశోధన**

ఎఫ్‌డీలను అందించే బ్యాంకుల జాబితాను కంపైల్ చేయండి. అలాగే వాటి ప్రస్తుత వడ్డీ రేట్లపై సమాచారాన్ని సేకరించాలి. కచ్చితమైన డేటా కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆర్థిక వార్తల పోర్టల్‌లను ఉపయోగించుకోవాలి. నేరుగా బ్యాంక్ వెబ్‌సైట్‌లను సందర్శించండి.

**పదవీకాలం**

వడ్డీ రేట్లు తరచుగా ఫిక్స్‌డ్ డిపాజిట్ కాలవ్యవధితో మారుతూ ఉంటాయి. సుదీర్ఘ పదవీకాలాలు సాధారణంగా అధిక రాబడిని ఇస్తాయి కానీ లిక్విడిటీ లేకపోవచ్చు. మీ ఆర్థిక లక్ష్యాలను అంచనా వేయాలి. మీ పెట్టుబడి హొరిజోన్‌కు అనుగుణంగా పదవీకాలాన్ని ఎంచుకోవాలి.

## మార్కెట్‌ను శాసిస్తున్న ఈవీ కార్లు

**స్పీడ్ అండ్ లుక్స్‌లో వీటికి ఏవీ సాటిరావంతే**



రిమాక్ నెవెరా సూపర్ ఈవీ కారు ఎలక్ట్రిక్ మోటార్లు 1,914 బీహెచ్‌పీ పవర్‌తో వస్తుంది. ఈ కారు 2,360 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 1.74 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది.అలాగే ఈ కారు 415 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకుంటుంది. రిమాక్ ఆటోమొబిలిటీకు సంబంధించిన క్రొయేషియన్ కార్ కంపెనీ ఈ కారు తయారు చేస్తుంది.పినిన్ఫారినా బాటిస్టా ఈవీ కారు 1877 బీహెచ్‌పీ పవర్, 2,300 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 1.89 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు గరిష్ట వేగం 350 కిలోమీటర్లుగా ఉంటుంది. ఈ కారు బ్యాటరీ ప్యాక్ రిమాక్ ద్వారా సరఫరా చేస్తుంది. ఈ కారు మొత్తం కార్బన్ ఫైబర్తో తయారు చేశారు. పినిన్ఫారినా బాటిస్టా ఓ స్టైలిష్ కారు అని ప్రపంచవ్యాప్తంగా పేరుంది.అమెరికన్ ఈవీ కార్ మేకర్ అయిన లూసిడ్ లూసిడ్ ఎయిర్ సఫైర్ పేరుతో మొట్టమొదటి ఈవీ కారును రిలీజ్ చేసింది. టెస్లా మోడల్ ఎస్‌కు పోటీగా ఈ కారును రిలీజ్ చేశారు. ఈ కారులో ఉండే శక్తివంతమైన ఎలక్ట్రిక్ మోటార్‌తో 1,234 బీహెచ్‌పీ పవర్, 1,939 ఎన్‌ఎం టార్క్ న్ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 1.89 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు 330 కిలో మీటర్ల గరిష్ట వేగంతో దూసుకుపోతుంది.పోర్స్చే టైకాన్ టర్బో జీటీ అనేది టైకాన్‌కు సంబంధించిన విప్లవాత్మక ఎడిషన్ టర్బో జీటీ కారు 1,019 బీహెచ్‌పీ పవర్‌తో 1,340 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 2.1 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు గంటకు 305 కిలో మీటర్ల వేగంతో దూసుకుపోతుంది.టెస్లా మోడల్ ఎస్ టెస్లాస్‌కు చెందిన ప్లాయిడ్ వెర్షన్ 1,020 బీహెచ్‌పీ పవర్‌తో 1,420 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇది కేవలం 2.1 సెకన్లలో 0-100 కిలో మీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ కారు గరిష్టంగా 320 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది.

## బ్యాంకింగ్ సమస్యలు వేధిస్తున్నాయా..?



వారికి ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కారం

ఇటీవల కాలంలో బ్యాంకింగ్ కస్టమర్లు విపరీతంగా పెరిగారు. కస్టమర్లు తరచుగా అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. వారి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కోరుకుంటారు.ఏటీఎం ఉపసంహరణలు, బౌన్స్ అయిన చెక్కులు, కనీస నిల్వలను నిర్వహించడంలో వైఫల్యం వంటి సేవలకు బ్యాంకులు విధించే అధిక రుసుములను కస్టమర్లు తరచుగా ఉదహరించే సాధారణ ఫిర్యాదులు ఉన్నాయి. కొన్ని ఫిర్యాదులు వ్యక్తిగత బ్యాంకులకు అంతర్గతంగా ఉంటాయి. బ్యాంకింగ్ ఇన్నర్ సర్కిల్స్ నుంచి పరిష్కారం అవసరం. ఇది సరిపోని కస్టమర్ సేవ వంటి సమస్యలను కలిగి ఉండవచ్చు. ఖాతాదారులు తరచూ బ్యాంకులు అందించిన సబ్‌పార్ కస్టమర్ సేవ గురించి బాధపడుతున్నారు. సుదీర్ఘ నిరీక్షణతో పాటు కస్టమర్ కేర్ నుంచి సరైన స్పందన రాకపోవడం వల్ల ఎవరికి చెప్పుకోవాలో? తెలియక ఇబ్బంది పడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో బ్యాంకింగ్ సమస్యలపై ఎవరికి ఫిర్యాదు చేసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం.అనధికారిక లావాదేవీలు, ఫిషింగ్, గుర్తింపు దొంగతనంతో సహా అనేక మోసపూరిత కార్యకలాపాలు కస్టమర్ల ద్వారా నివేదించారు. అదనంగా ఆలస్యమైన లేదా విజయవంతం కాని లావాదేవీలు, సరికాని బ్యాలెన్స్ డిస్‌ప్లేలు మరియు సిస్టమ్ లోపాలు వంటి ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవల్లో ఎదురయ్యే సాంకేతికపరమైన చిక్కులకు ఫిర్యాదులు విస్తరించాయి. అధిక వడ్డీ రేట్లు విధించడం, వెల్లడించని రుసుములు విధించడం, అయాచిత రుణాలను అందించడం వంటి బ్యాంకుల ద్వారా అన్యాయమైన రుణ విధానాలపై కస్టమర్లు ఫిర్యాదులు చేశారు. బీమా పాలసీలు, మ్యూచువల్ ఫండ్‌లు, క్రెడిట్ కార్డ్‌లతో సహా ఆర్థిక ఉత్పత్తులపై బ్యాంకులు తప్పుగా సూచించడంపై అనేక మంది కస్టమర్‌లు ఫిర్యాదులు చేశారు. ఇందులో నిబంధనలు మరియు షరతులకు సంబంధించిన పూర్తి సమాచారం అందించబడ లేదు. భారతదేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన అంబుడ్స్‌మన్‌కి ఫిర్యాదు చేయ డం, దాని స్థితిని పర్యవేక్షిం చడం సూటిగా, అప్రయత్నంగా మారిం ది. అంబుడ్స్‌మన్ నుంచి సహాయం కోరే ముందు మొదట సంబంధిత బ్యాంకులో ఫిర్యాదును దాఖలు చేయడం తప్పనిసరి అని కస్టమర్‌లు తెలుసుకోవాలి. ఫిర్యాదు చేసిన 30 రోజులలోపు బ్యాంకు నుంచి ఎలాంటి స్పందన రాకపోతే లేదా ఫిర్యాదు పూర్తిగా లేదా పాక్షికంగా బ్యాంకు తిరస్కరిస్తే తదుపరి చర్య కోసం దానిని అంబుడ్స్ మన్‌కు పంపవచ్చు. ఏదైనా బ్యాంక్ ఎన్‌బీఎఫ్‌సీ లేదా చెల్లింపు సిస్టమ్ పార్టిసిపెంట్‌పై మీ ఫిర్యాదును సంబంధిత ఎంటిటీ తిరస్కరిస్తే లేదా మీకు సంతృప్తికరంగా పరిష్కరించకపోతే మీరు ఇప్పుడు ఆర్‌బీఐ వెబ్‌సైట్‌లోని సీఎంఎస్‌కు ఫిర్యాదు చేయాలి.

### ద్విచక్ర వాహనాదారులకు పండగే..
## ఏప్రిల్‌లో ఆ టూ-వీలర్స్ లాంచ్



కొత్తగా బైక్ లేదా స్కూటర్ కొనాలనుకునే వారు ప్రతి నెలా ఏయే మోడల్స్ బైక్లు, స్కూటర్ లాంచ్ అవుతాయో? ఎదురుచూస్తూ ఉంటారు. ముఖ్యంగా ప్రతి ఏడాది మార్చి వరకూ కొత్త బైక్స్‌ను ఎవరూ కొనడానికి ఇష్టపడరు.

పాత ఇంజిన్ తయారీ సంవత్సరంతో వస్తుందనే భయంతో ఆ జోలికి వెళ్లరు. అయితే ఏప్రిల్ నుంచి ఇంజిన్ తయారీ సంవత్సరం అప్‌డేట్ అవుతందనే ఉద్దేశంతో కొనుగోళ్లకు ఆసక్తి చూపుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ నెలలో బైక్ తయారీ కంపెనీలు కూడా సరికొత్త బైక్స్‌ను లాంచ్ చేస్తూ ఉంటాయి. మారుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఎలక్ట్రిక్ స్కూటర్లను ప్రజలు ఇష్టపడుతున్నారు.కాబట్టి ఈ నెలలో వాటి లాంచ్‌లు కూడా ఆకట్టుకుంటున్నాయి. కాబట్టి ఏప్రిల్‌లో లాంచ్ అయ్యే ఎలక్ట్రిక్ స్కూటర్లతో పాటు బైక్‌ల గురించి వివరాలను తెలుసుకుందాం.

ఆంపియర్ ఎన్‌ఎక్స్‌జీ ఎలక్ట్రిక్ ఏప్రిల్‌లోనే లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ స్కూటర్ తక్కువ నిర్వహణతో అసాధారణమైన పనితీరును అందిస్తుంది.ఈ స్కూటర్‌ను ఒకే ఛార్జ్‌పై 100-120 కిలోమీటర్ల మైలేజ్ అందిస్తుంది. అందువల్ల ఆంపియర్ ఎన్‌ఎక్స్‌జీ పట్టణ ప్రజలకు అనువుగా ఉండేలా రూపొందించారు.వినూత్న ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు ప్రసిద్ధి చెందిన ఏథర్‌కు చెందిన ఏథర్ రిజ్టా కూడా ఈ నెలలో లాంచ్ చేస్తున్నారు. సొగసైన డిజైన్, ఆకట్టుకునే పనితీరు సామర్థ్యాలతో ఈ-స్కూటర్ ప్రీమియం ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్ల ప్రమాణాలను పునర్నిర్వచించటానికి సెట్ చేస్తుంది.ఈ స్కూటర్ ఇది రైడర్‌లకు మునుపెన్నడూ లేని విధంగా అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది.బీఎండబ్ల్యూ ఆర్ 1300 జీఎస్ కూడా ఈ ఏప్రిల్‌లో భారతీయ మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ బైక్ అడ్వెంచర్ టూర్స్ కోరుకునే వాళ్లను ఆకర్షిస్తుంది. రైడింగ్‌లో థ్రిల్ కోరుకునే ఈ బైక్ మంచి రైడింగ్ అనుభవాన్ని అందిస్తుంది.బజాజ్ కంపెనీ కూడా పవర్-ప్యాక్డ్ పల్సర్ 400ని ఈ నెలలోనే విడుదల చేసే అవకాశం ఉంది.అడ్రినలిన్-పంపింగ్ పనితీరుతో పల్సర్ 400 సెగ్మెంట్‌లో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేయడానికి సిద్ధంగా ఉంది. ఇది రైడర్‌లకు ఉత్తేజకరమైన ప్రయాణాన్ని అందిస్తుంది.కేటీఎం, రాయల్ ఎన్‌ఫీల్డ్ (ఊహిస్తున్న క్లాసిక్ 350 బాబర్‌తో), సుజుకి జీఎస్‌ఎక్స్-8ఎస్‌ను ఏప్రిల్ నెలలోనే ఆవిష్కరించే అవకాశం ఉందని నిపుణులు వివరిస్తున్నారు.



# పంట పొలాలు ఎండిపోతున్నా పట్టించుకోరా..?

- ఎస్సారెస్పీ అధికారులపై ఎంపీపీ బాలాజీ రావు గరం గరం
- రసబసగా కొనసాగిన మండల సభ..

**సుల్తానాబాద్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
దేశానికి అన్నం పెట్టే రైతన్న పండించే పంట పొలానికి నీళ్లు ఇవ్వక పంటలు ఎండిపోతున్న ప ట్టించుకోవడంలేదని ఎస్సారెస్పీ అధికారులపై ఎంపీపీ బాలాజీ రావు, ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం స్థానిక సమావేశ మందిరంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు అధ్యక్షతన నిర్వహిం చారు ఈ సందర్భంగా సమావేశంలో వివిధ సమస్యలపై అధికారులను ఎంపీపీ,ఎం పీటీసీలు నిలదీశారు.సుల్తానాబాద్ మండలం మీదుగా ఎస్సారెస్పీ నీరు ప్రవహిస్తున్న ఈ ప్రాం త పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని ఇక్క డి రైతాంగానికి నీరు అందించకుండా అధికారు లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహంవ్య క్తం చేశారు.చిన్నకల్వల పరిధి దాటి నీరుపార డం లేదని ఎంపీపీ అన్నారు,నారాయణపూర్ ఎంపీటీసీ మండల రమేష్ మాట్లాడుతూ పొలా లు ఎండుతున్న నీరు రావడం లేదని ఎన్నిసార్లు అధికారులకు వివరించిన స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు,మియాపూర్ ఎంపీటీసీ పకీర్ యాదవ్ మాట్లాడుతూ సముద్రం తలాపు కు ఉన్న చాప నీటి కోసం తపించినట్లు ఈ ప్రాం తంలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా శ్రీరాంపూర్ ఓదెల కు తరలించకుపోతున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆవేదన చెందారు 10



ఎల్ 11 ఆర్ నుండి నీరు రావడమే లేదని అన్నారు.సుల్తానా బాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పాము కాటుకు కు క్క కాటుకు ఇంజక్షన్ లేదని జాతీయ రహదారి ప్రక్కనఅధునాతనసౌకర్యాలతోహాస్పిటల్ ఉం దని ప్రమాదాలు జరిగినఏవేని సంఘటన లు జ రిగిన ఇక్కడ చికిత్స అందించే వైద్యులే లేరని కనీసం ప్రాథమిక చికిత్స కూడా అందించకుండా కరీంనగర్ తరలిస్తున్నారని ఇవి సరైన పద్ధతి కాదని వైద్యులపై విరుచుకుపడ్డారు, గృహజ్యోతి పథకంలో దరఖాస్తులు చేసుకున్న దాదాపు 50 నుండి 60 శాతం లబ్ధిదారులకు బిల్లులు వ చ్చాయని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నా రని వాటిని సరిచేసి గృహ జ్యోతిలో బిల్లులు మాఫీ చేయాలని సభ దృష్టికి తీసుకువచ్చారు విద్యుత్ అధికారులనుఅడిగితే మళ్లీ దరఖాస్తు లు చేసుకోవాలని అంటున్నారని ఎంపీటీసీలు పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు మాట్లాడు తూ ఎన్నికల అనంతరం దరఖాస్తులు చేసుకోవ చ్చని అప్పటివరకు బిల్లులు 200 యూనిట్ల లో పుఉన్నవారుచెల్లించాల్సిన అవసరం లేదని మా ఫీ అవుతాయని విద్యుత్ అధికారులు తెలిపా రు. ఈజీఎస్ సిబ్బందికి పనులు కల్పించకుండా అధికారులు నోటీసులు ఇవ్వడం ఏంటని నోటీ సులు ఇస్తే పనులు ఆపేస్తామా అని ఎంపీపీ ఆ గ్రహం వ్యక్తం చేశారు,ఎస్సారెస్పీలో చివరి ఆయ కట్టవరకు నీరు వెళ్లేందుకు ఉపాధి హామీ కూలీ లు పనులు చేపడుతున్నారని వాటిని ఎలా అ డ్డుకుంటారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చే శారు ఉపాధి హామీ కూలీలకు వేసవికాలంలోనే పని లభిస్తుందని అలాంటి పనిని ఆపి వేయడం సరికాదని అన్నారు ఈ విషయమై పెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృ ష్టికి తీసుకువెళ్లి పనులు యధావిధిగా కొనసా గేలా చూస్తామని అన్నారు గృహ అవసరాలకు మట్టిని తరలించుకునే వారిని అడ్డుకోవడం ఏం టని వేల ట్రిప్పులు అక్రమంగా మట్టి తరలించు కోపోతున్న వారిని ఎందుకు ఆపడం లేదని గృ హ అవసరాలకు మట్టి తీసుకుంటే అడ్డుకోవడం ఏంటని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి రైతు టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వ హించిన సందర్భంగా ఎంపిటిసిలకు సమాచారం ఇవ్వలేదని వ్యవసాయ అధికారులపై ఎంపిటి సిలు ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతరం సభ పలు అంశాలపై కొనసాగింది. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు,నాయబ్ తహసి ల్దార్ ఎం మహేష్ కుమార్ తోపాటు ఎంపిటిసి లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- మాజీ ఎంపీటీసీ మొలుగూరి అంజయ్య గౌడ్....



**సుల్తానాబాద్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
తెలంగాణ ఆత్మగౌరవానికిప్రతికగాసర్దార్ సర్వా యిపాపన్నగౌడ్ నిలిచాడనిమాజీ ఎంపీటీసీ మొ లుగూరి అంజయ్య గౌడ్ తెలియజేశారు.ఈ మే రకు మండలంలోని నారాయణరావు పల్లె శ్రీ రే ణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో గొల్లపల్లి గ్రామం లోని గీత కార్మికులు సర్దార్ సర్వాయి పాపన్న 3 14 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి సంఘం నాయకులు గొల్ల పల్లి మాజీ ఎంపిటిసి మొలుగూరి అంజయ్య గౌ డ్,సంఘం సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఎల్లయ్య, వడ్లకొండ రాములు,సత్తయ్య, శ్రీనివాస్ ,గుర్రం రమేష్ మల్లేశం, అంజయ్య, సంపత్,సాయి దీప్ హాజరై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు .గోల్కొండ ను జయించి, బలహీన వర్గాలను ఏకం చేసి కోటను జయించిన ఘనత సర్వాయి పాపన్నకు దక్కిందని గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు అంజయ్య గౌడ్ అన్నారు. అనంతరం జయంతి సందర్భంగా ఎల్లమ్మ గుడి ఆధ్వర్యంలో జరు పుకోవడం సంతోషకరమని వారన్నారు.

## ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌ను కలిసిన రామగిరి లావణ్య



**గోదావరిఖని, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ని కలిసిన మహిళ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలుగా రామగిరి లావణ్య ఇటీవల నూతనంగా నియమకమైన రామగిరి మండలం ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ని మర్యాద పూర్వకంగా రామగుండం ఎమ్మెల్యే ఆఫీస్ లో కలిశారు.అలాగే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ని శాలువాతో సన్మానించడం జరిగింది. ఎమ్మెల్లే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ లావణ్య ను అభినందించడం జరిగింది.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
గత కొద్ది కాలంగా బెల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో బెల్లంపల్లి పట్టణానికి చెందిన లింగాల యశ్వంత్, తోటమణి దీప్,నవీద్,ముజ్జు అనే నలుగురు యువకులు గంజాయి విక్రయిస్తున్నట్లు మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ తెలిపారు.మంగళవారం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు బెల్లంపల్లి పట్టణానికి చెందిన నలుగురు యువకులు చెడు అలవాట్లకి అలవాటై గత కొద్ది రోజులుగా మహారాష్ట్రలోని చంద్రపూర్,బల్లర్షా పట్టణాలలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి పెద్దఎత్తున గంజాయి తక్కువ ధరకు కొని తీసుకు వచ్చి బెల్లంపల్లి లోని యువతకి ఎక్కువ ధరకు అమ్ముకుంటు విలాసవంతంగా గడపడానికి అలవాటు పడ్డారని తెలిపారు.ఇదే క్రమంలో గత నెల 24న చంద్రపూర్ కు ఆ నలుగురు యువకులు కలసి వెళ్లి గంజాయి కొని తీసుకుని వచ్చి యశ్వంత్,మనిదీప్ లు 1100గ్రాముల గంజాయి అమ్మడానికి కొత్త బస్టాండ్‌కు ఒక కవర్ లో గంజాయి తీసుకువచ్చారని అదే సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న ఎస్ఐ రమేష్, సిబ్బంది నిందితులని పట్టుకున్నారని వివరించారు.ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి



రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా సత్ప్రవర్తన కలిగి బంగారు భవిష్యత్తు కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు.సంఘ విద్రోహ చర్యలపై,చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసు శాఖ నిఘా ఎప్పుడు ఉంటుందని,చట్ట వ్యతిరేక పనులు చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని డిసిసి హెచ్చరించారు.ఈ సమావేశంలో సిఐ దేవయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**సిర్పూర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు కాగజనగర్ పట్టణ కమిటీ అధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ గతంలో కాగజ్ నగర్ మున్సిపల్ కమీషనర్ కు పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని, అలాగే ఈఎస్ఐ, పిఎఫ్ బకాయిలు రూ.2 కోట్లు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. సకాలంలో జీతాలు చెల్లించాలని, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఈఎస్ఐ, పిఎఫ్, ఇతర బెనిఫిట్స్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ నెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలని అన్నారు. నెలల తరబడి వేతనాలు చెల్లించక పోవడంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయనీ అవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవచూపి సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శంకర్, జిల్లా కార్యదర్శి సంజీవ్, నాయకులు మల్లేష్, శంకర్, శంకరమ్మ, అర్జున్, రవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన యువ న్యాయవాది శివకృష్ణ



**సుల్తానాబాద్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
సుల్తానాబాద్ పట్టణానికి చెందిన యువ న్యా యవాది ఆవుల శివకృష్ణ మంగళవారం బార్ అ సోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆ ధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శివకృష్ణ కు ఎమ్మెల్యే చింతకుం ట విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్పార్టీ బలోపేతాని కి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు,అంతటి అన్నయ్యగౌడ్,ధన్నాయక్ దామోదర్రావు,న్యాయవాదులు వోడ్నాల రవీం దర్,ఆకారపుసరోత్తంరెడ్డి,దూడంఆంజనేయు లు,సామల రాజేంద్రప్రసాద్, వడ్లకొండ రవి కిర ణ్,మల్యాల కరుణాకర్ పాల్గొన్నారు.

## శిఖర ఆర్ట్స్ నంది అవార్డు స్వీకరించిన వికాస్ నాగండ్ల

**గోదావరిఖని, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
శిఖర ఆర్ట్స్ నంది అవార్డు స్వీకరించినారు "వికాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ నాగండ్ల రవి కుమార్. ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో బంగారు నంది అవార్డు విశిష్ట అతిథి దైవజ్ఞ శర్మ చేతులు మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ....రవీంద్ర భారతిలో రామగుండం ఎడ్యుకేషనిస్ట్ రవికుమార్ పేరు ప్రశంసలతో మారుమోగడం సంతోషకరమైన విషయమని కొనియాడారు. విద్యా సేవకుడిగా, సమాజ సేవకుడిగా గుర్తింపు పొందిన రవి కుమార్ బంగారు నంది ప్రతిభా పురస్కార్ ఆవార్డుకు పూర్తి అర్హులు అని ప్రశంసించారు. విద్యపై మమకారానికి నిదర్శనమే పురస్కారం అందుకోవడం అని స్పష్టం చేశారు. నిత్యం పేద విద్యార్థుల కోసం ఆలోచన చేసే సాధారణ కుటుంబం నుండి ఈ స్థాయికి ఎదిగిన విద్యావేత్త రవికుమార్ తెలంగాణ జాతి గర్వించదగిన ఆణిముత్యం అని అన్నారు. చదువు సంస్కారంతో పాటు భవిష్యత్తును నిర్మిస్తుంది అని గట్టిగా నమ్మిన వ్యక్తి రవికుమార్ అని అభినందించారు. సేవలను గుర్తించి అవార్డులను, పురస్కారాలను అందిస్తున్న శిఖర ఆర్ట్స్ కార్యక్రమ డైరెక్టర్ ఉప్పులేటి నరేష్



సేవలు ప్రశంసనీయమని తెలిపారు. జాతికి అంకితమైన సేవకులను ఘనంగా పురస్కరించుకోవడం శుభ పరిణామం అని, సమాజ పౌరుల యొక్క బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, జేకే భారవి (ప్రముఖ కథా రచయిత సినీ దర్శకులు), మౌనశ్రీ మల్లిక్ (ప్రముఖ సినీ కథా రచయిత), భవానీ రెడ్డి, కిరణ్ కుమార్, సుజాత, చక్రపాణి, శిఖర ఆర్ట్స్ సభ్యులు, అవార్డు గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**సుల్తానాబాద్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
సుల్తానాబాద్ కోర్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు.ఈ మేరకు ఇ టీవల బార్ అసోసియేషన్నూతన కార్యవర్గం ఎ న్నిక కావడంతో అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు మంగ ళవారం ఎమ్మెల్యే విజయ రమణారావు కు



పు ష్పగుచ్చం అందించి మర్యాద పూర్వకంగా కలి సారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీరాములు సుల్తానాబాద్ కోర్టు సమస్య లను ఎమ్మెల్యే దృ ష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, మిను పాల ప్రకాష్ రావు పాటు న్యాయవాదులు వో డ్నాల రవీందర్,ఆకారపు సరోత్తంరెడ్డి, దూడం ఆంజనేయులు,సామల రాజేంద్ర ప్రసాద్,ఆవుల శివకృష్ణ,వడ్లకొండ రవి కిరణ్,మల్యాల కరుణా కర్ పాల్గొన్నారు.

## ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో అవసరం

- సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి...




**సుల్తానాబాద్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో అవ సరమని సీఐ సుబ్బారెడ్డి,ఎస్ఐ శ్రావణ్ కుమార్ లు అమ్మాయిల తల్లిదండ్రులకు సూచించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సెయింట్ మేరీ హైస్కూ ల్ లో ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడ మీ కరాటేమాస్టర్బ్రుర ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యం లో శిక్షణ పొందిన విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులు గా సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి,ఎస్ఐ శ్రవన్ కుమార్,కరాటే చీఫ్ ఎ క్సమి నర్ వసంత్ కుమార్ లతోపాటు సెయింట్ మెరీస్ ప్రిన్సిపాల్ తుమ్మ జోసెఫ్ అశోక్,విద్యా ర్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భం గా సీఐ మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలు శారీరకం గా,మానసిక ఉల్లాసం,శారీరక దృ ఢంగా పెంపొందునని పేర్కొన్నారు. అలాగే అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుందని సూ చించారు.కరాటే ని ప్రొస్సహిస్తున్న తల్లితండ్రు లను అభినందించారు. అలాగే అన్ని ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు ఉచిత కరాటే శిక్షణ త రగతులు నిర్వహించాలని కోరారూ.ఎస్ఐ మా ట్లాడుతు పిల్లలు మొబైల్ కి దూరంగా వుండా లని, సోషిల్ మీడియా కి అడిక్ట్ కావద్దని సూ చించారు. ఈ కార్యక్రమంలో కరాటే బ్లాక్ బెల్ట్స్ సందీప్,వైష్ణవి, శరన్య,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి

**పెద్దపల్లి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
వేసవిలో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తమై ప్రజలకు త్రాగునీరు అందించాలని పెద్దపల్లి ఎంపీపీ బండారు స్రవంతి శ్రీనివాస్ గౌడ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల



ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మాట్లాడుతూ రానున్నటువంటి వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య రాకుండా అదేవిధంగా రోజు కూలి పనికి వెళు తున్నటువంటి ప్రజలు ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, గ్రామాలలో ఉన్న స్పెషల్ ఆఫీసర్లు అందరూ కూడా గ్రామాలలో సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలకు ఇబ్బంది కాకుండా వాటిని పరిష్కరించాలని అన్నారు. ఈజీఎస్ పనులలో అశ్రద్ధ చేయకుండా అధికారులు ప్రజలకు అవసరమైనటువంటి పనులను పూర్తిస్థాయిలో చేపించాలని అదేవిధంగా గత ప్రభుత్వం చేపట్టినటువంటి హరితార కార్యక్రమంలో నాటిన చెట్లను వేసవికాలంలో రోజుకు రెండుసార్లు నీటిని పోస్తూ చెట్లను పరిరక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ , వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య , పిఎస్ఎ చైర్మన్ , వివిధ గ్రామాల ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంట బోనస్ 500 యాసంగి నుండే ప్రారంభించండి

- అన్నం పెట్టే రైతును ఆదుకోవాలి..
- పంట నష్టపోయిన రైతులకు 25వేల సాయం అందించాలి
- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్)**
ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ పార్టీ ముందు చూపు లేక తెచ్చిన కరువు అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు ఈ యాసంగి సీజన్ నుండే కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా 500 రూపాయల బోనస్ వెంటనే ప్రకటించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అన్నం పెట్టే రైతు హరిగోస పడుతున్నాడని ఆరు కాలం కష్టపడి పంటలు చేతికొచ్చే సమయానికి నీళ్లు లేక ఎండిపోతున్నాయని వాపోయారు. ఇది కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం వల్లనే జరిగిందని కాళేశ్వరం పిల్లర్ కుంగిందని టిఆర్ఎస్ ని బదనాం చేసే పని మాత్రమే పెట్టుకున్నారు తప్ప దానివల్ల నీరు అంతా వేస్టేజ్ గా కిందికి వెళు తుందని ఆలోచన చేయలేకపోయారని అన్నారు. ఆ మూడు పిల్లర్లు తప్ప మిగతా ప్రాజెక్ట్ అంతటి నుండి నీటిని పైకి ఎత్తిపోస్తే జలాశయాలన్ని నిండుగా అలుగులు పారేవని అన్నారు. విద్యుత్ కోతలతో, చెరువులు జలాశయాల్లో నీరు లేక భూగర్భ జలాలు అడుగంటి వేసిన పంటలన్నీ ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్ట వేసి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని ఎకరాకు 25 వేల రూపాయల పంట నష్టపరిహారాన్ని రైతులకు అందించి ఆదుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో ఎంపీపీలు బండారు స్రవంతి, సంపత్ కుమార్, జడ్పీటీసీ గంట రాములు యాదవ్ నాయకులు రఘువీర్ సింగ్, శ్రీనివాస్ గౌడ్ దాసరి ఉష, వెంకట్ రెడ్డి, మార్కు లక్ష్మన్, ఉప్పు రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం | తెలంగాణ
3-4- 2024
www.ninadam.co.in

## కోర్టులలో సౌకర్యాలు కల్పించాలని వినతి



**కోదాడ,ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):** కోదాడలో నూతనంగా మంజూరైన సబ్ కోర్టు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో రెగ్యులర్ అధికారులను, సిబ్బందిని నియమించాలని, 4 కోర్టుల భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేలా సహకరించాలని హై కోర్ట్ చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ సాంబశివ నాయుడు, భవన నిర్మాణ కమిటీ జడ్జీలు జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డిలను కోదాడ బార్ అసోసి యేషన్ నూతన కార్యవర్గం కోరారు. ఇటీవల ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షుడు గట్ల నర్సింహారావు , ప్రధాన కార్యదర్శి చింత కుంట్ల రామిరెడ్డి, కార్యవర్గ సభ్యుడు దొడ్డ శ్రీధర్ లతో పాటు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దేవబత్తిన నాగార్జున రావు, హై కోర్ట్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పల్లే నాగేశ్వర రావు లు మంగళవారం చీఫ్ జస్టిస్ తో పాటు పలువురు జడ్జీలు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కోదాడ కోర్ట్ లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించాలని జడ్జీలు కోరారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు కోర్ట్ ఆవరణలో పురుషులు, స్త్రీలకు వేరు వేరుగా వాష్ రూం లను ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి జడ్జీలు స్పందించి వెంటనే వాటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కోర్ట్ లో పెండింగ్ లో వున్న సమస్యల్ని కూడా త్వరగా పరిష్కరిస్తామని, అదనపు జిల్లా కోర్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బార్ అసోసియేషన్ కార్యవర్గం తెలిపారు.

# ప్రజలకు ఇచ్చిన హామీల్లో బీజేపీ, బీఆర్ఎస్ విఫలం

- మోడి ప్రకటించిన పసుపు బోర్డు ఎక్కడ
- చక్కర కర్మాగారాన్ని మూసివేయించిందే ఎమ్మెల్సీ కవిత
- కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):** సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్ల ధనాన్ని వెలికి తీసి ప్రతి పేదవాడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు ఇస్తామని బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో హామీలు ఇచ్చి నెరవేర్చలేదని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ భవన్ లో విలేఖరులతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ పెద్ద నోట్ల రద్దు తో కూడా అవినీతి నిర్మూలించలేదు కాని పెద్ద నోట్ల రద్దుతో నల్లధనం వైట్ మనిగా మార్చుకునే అవకాశం కల్పించిందని సూప్రిం కోర్టు జడ్జీ వ్యాఖ్యనించారని గుర్తు చేశారు. బిజెపి రైతాంగాన్ని ప్రోస్తహించల్సింది పోయి రైతులను దేశ రాజదానిలో రోడ్డున పడేసింది.మద్దతు ధర కల్పించడం ప్రభుత్వం బాధ్యత దానికి చట్టబద్దత కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. గతంలో యూపీఏ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేసిందని,ప్రస్తుతం వ్యవసాయ కూలీలకు పని కల్పించేవిదంగ, ఉపాధి హామీ పనిని వ్యవసాయానికి అనుసంధానం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక రూపొందిస్తుంది ఆయన అన్నారు.అదేవిధంగా కేంద్రం లో అధికారంలోకి రాగానే దేశం మొత్తం రైతు రుణాలు మాఫీ చేసేవిందంగ కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక రూపొందిస్తుంది అన్నారు. 2001 లో చంద్రబాబు షుగర్ ఫ్యాక్టారిను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మితే,2015 కవిత వున్న చక్కెర ఫ్యాక్టరీలు ముసేయించింది అన్నారు. అరవింద్ పసుపు బోర్డుకు బాండ్ పేపర్ రాసి మోసం చేశాడు. నరేంద్ర మోడీ పసుపు బోర్డు ఎర్పాటుకు జీవో ఇచ్చి అరు నెలలు గడుస్తున్నా ఇప్పుడు వరకు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారో విది విధానాలు తెలియజేయలేదు, పసుపుకూ ధర లేక పసుపు సాగు విస్తీర్ణం తగ్గిందని, కేంద్ర ప్రభుత్వం పసుపుకు మద్దతు ధర ఇవ్వడంలో విఫలం అయిందని జీవన్ రెడ్డి అన్నారు . రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి అధికారంలోకి రాగానే పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో బోధన్ , మెట్ పల్లీ షుగర్ ఫ్యాక్టరీలు సందర్శించడం జరిగిందన్నారు.2025 చివరి నాటికి మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలు తెరిపించడం జరుగుతుందని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం బీడీలు చేసే ఆడబిడ్డలకు 2014 కట్ ఆఫ్ డేట్ పెట్టి పించం ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కట్ ఆఫ్ డేట్ లేకుండా ప్రతి ఒక్క బీడీలు చేసే ఆడబిడ్డలకు పించం అందిస్తుందని ఆయన తెలిపారు. కరీంనగర్ స్మార్ట్ సిటీగా గుర్తింపు పొందిన విధంగా నిజామాబాద్ కూడా స్మార్ట్ సిటీగా గుర్తింపు పొందే విధంగా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని,విద్య వైద్య ఉపాధి పరంగా మెరుగైన వసతులు కల్పించే ముందుకు వెళ్తామని, నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. విద్యార్థులకు అండగా,ఉద్యోగులకు అండగా, నిరుద్యోగులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు , పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్,నగేష్ రెడ్డి, ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణు రాజ్, నరాల రత్నాకర్, అంతిరెడ్డీ రాజారెడ్డి, అవెజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 2(నినాదం న్యూస్):** ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఎలాంటి సమస్యలు రాకుండా లోకసభ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో లోక సభ ఎన్నికల విధుల నిర్వహణకు నియ మించబడిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఎన్నికలను సజావుగా నిర్వహించే కీలక బాధ్యత ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులపై ఉంటుందని, ఎన్ని కల ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.శిక్షణ తీసుకుంటున్న ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈవీఎం మిషిన్ల నిర్వహణ, వివి పాట్ స్లిప్పుల లెక్కింపు విషయంలో జాగ్రత్తగా ఉండాలని, గత అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన అనుభవం ఉన్నప్పటికి ఈ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఇంకా చురుకుగా వ్యవహరించి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం స్థానిక నాగార్జున డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించి,సీసీ కెమెరాలు,, భద్రతపై నల్గొండ ఆర్డీవో కు పలు సూచనలు చేశారు. నాగార్జున కళాశాల మైదానంలో ఏర్పాటు చేయబోయే డీఆర్సీ సెంటర్ ని సైతం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నల్గొండ ఆర్డీవో రవి,ఎన్నికల శిక్షణా కార్యక్రమ నోడల్ ఆఫీసర్ వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, స్థానిక ఎమ్మార్వో ఎంఈఓ లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలోని వరుసగా పట్టుబడుతున్న అక్రమ నగదు

**రూ.34 లక్షల పైగానే విలువ ఉంటుందని అంచనా**



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నడి ఒడ్డున భారీగా బంగారం, నగదు పట్టుబడింది. ఓ వ్యక్తి నుంచి రూ.34.89 లక్షల సొత్తును ఒకటో టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒకటో టౌన్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ విజయ్ బాబు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి తనిఖీలు జరిపారు. నాందేవ్ వాడకు చెందిన యువకుడు గంగాప్రసాద్ నుంచి లెక్కచూపని రూ.6.89 లక్షల నగదు, 400 గ్రాముల బంగారం సీజ్ చేశారు. అయితే ఇటీవల ఇదే స్టేషన్ పరిధిలోని కుమార్ గల్లీలో కూడా నగదు పట్టుబడడం తో జిల్లా కేంద్రం నుండి నగదు లావాదేవీలు ఓటర్లను ప్రసన్నం చేసుకుండేందుకు రాజకీయ పార్టీలు కొత్త ఎత్తుగడ వేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ప్రతిష్టమైన పోలీసు నిఘా బందోబస్తు ఉండే జిల్లా కేంద్రంలో వరుసగా నగదు పట్టుబడడం చూస్తుంటే పోలీస్ నిఘా వైఫల్యమా లేక ఇతర ఏ కారణాలైన ఉన్నాయని అనుమానాలు తలెత్తుతున్నాయి. జిల్లా కేంద్రంలోని పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామాలు ప్రాంతాల్లో విచ్చలవిడిగా డబ్బు పంపిణీ జరుగుతుందనే చర్చ ఎదురవుతుంది. అనంతరం ఎన్నికల అధికా రులకు అప్పగించారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో ఈస్థాయిలో నగదు పట్టుబడటం ఇదే ప్రథమం.

# విజయవంతంగా కొనసాగుతున్న నందిని నాటకోత్సవాలు




**మిర్యాలగూడ , ఏప్రిల్ 2(నినాదం న్యూస్):** మిర్యాలగూడ మినీ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించు పద్య పౌరాణిక సాంఘిక నందినీ నాటకోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు మంగళవారం కార్యక్రమానికి ముఖ్యఅతిథి మిర్యాలగూడ సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు వారణాసి ఆంజనేయశర్మ, ఖమ్మం జిల్లా సీనియర్ రంగస్థలం నటులు రంగాచార్యులు, ముఖ్య అతిధి సీనియర్ మేకప్ ఆర్టిస్ట్ అడవి శంకర్ లు జ్యోతి వెలిగించి నాటకోత్సవాన్ని ప్రారంభించారు. నాటకోత్సవాల ప్రారంభానికి ముందుగా కమిటీ సభ్యులు విచ్చేసిన ప్రేక్షకులు మిర్యాలగూడ వాసి ప్రముఖ ఆర్టిస్టు, సాహితీవేత్త, కార్టూనిస్టు, దాసి చిత్రానికి జాతీయ అవార్డు పొందిన పిట్టంపల్లి సుదర్శన్ అకాల మరణానికి చింతిస్తూ సంతాపాన్ని తెలియజేసి ఒక నిమిషం మౌనం పాటించారు. ఉదయం 10 గంటలకు ఖమ్మం కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి విశ్వామిత్ర విజయం పద్య నాటకం ప్రదర్శించారు. విశ్వామిత్ర విజయం కథా సారాంశం...అపరిమిత ఆహారాన్ని, సిరులను అందించగల నందిని అనే కామధేనువు తనకు కావాలని పట్టుబట్టి వశిష్ట మహర్షినుండి ఆశభంగం పొందిన గాధి మహారాజు అనేక అవాంతరాలను ఎదుర్కొని అరిషట్ వర్గాలను జయించి విశ్వామిత్రునిగా మారి చివరకు బ్రహ్మర్షి విశ్వమిత్రునిగా మారిన పౌరాణిక నాటకం విశ్వమిత్ర విజయం ప్రేక్షకులను ఆకట్టుకుంది. సాయంత్రం 6 గంటలకు కర్నూలు లలిత కళా సమితి టీజీ కళాక్షేత్రం వారి శ్రీ కృష్ణకర్ణార్జునీయం పద్య నాటకం ప్రేక్షకుల హర్షద్వానాలతో మినీ రవీంద్రభారతి మారు మ్రోగింది. నాటికల అనంతరం అతిధుల చేతుల మీదుగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కళాకారులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదును అందజేసి అభినందించారు. నందినీ నాటకోత్సవాలకు తిలకించటానికి పట్టణ పరిసర ప్రాంతాల నుండి రోజు రోజుకు ప్రేక్షకులు అధిక సంఖ్యలో వస్తున్నందుకు కమిటీ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు, అధ్యక్ష కార్యదర్శులు బి.భుజంగరావు పులి కృష్ణమూర్తి శర్మ, గ్యార సాయిలు, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, చంద్రశేఖర రావు జానకిరామ శర్మ, ఎండీ. ఇనాయతుల్లా, దుర్గి శ్రీనివాస్ శర్మ, పరిమి రామావతారం, మామిడాల ఉపేందర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గీతగోవిందంలా బ్లాక్‌బ్లస్టర్ కావాలి

**ఫ్యామిలీ స్టార్ మూవీ ప్రీరిలీజ్ వేడుకల్లో దిల్ రాజు**





విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా మరో నాలుగు రోజుల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ , నిర్మాత దిల్ రాజు, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ పాల్గొన్నారు. 'ఫ్యామిలీ స్టార్' సినిమా హైలైట్స్ ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. ఫ్యామిలీ స్టార్ సినిమా విషయంలో ప్రతి అంశం పాజిటివ్ గా కనిపిస్తోంది. పాటలు, ట్రైలర్ మీరు చూశారు మీ అందరికీ నచ్చింది. అందుకే మీలోనూ ఆ హ్యాపీనెస్ కనిపిస్తోంది. పరశురామ్ ఈ కథ చెప్పగానే అందులోని పాయింట్ నన్ను ఎగ్జైట్ చేసింది. స్టోరీని డెవలప్ చేశాక మేమంతా ఇంప్రెస్ అయ్యాం. విజయ్, పరశురామ్ కలిసి గీత గోవిందం లాంటి బ్లాక్ బస్టర్ చేశారు. ఈ సినిమా కూడా వాళ్ల కాంబినేషన్ లో సక్సెస్ అవుతుందనే నమ్మకం ఏర్పడింది. ఫ్యామిలీ స్టార్ కు విజయ్ క్యారెక్టరైజేషన్ వెన్నెముక లాంటిది. విజయ్ నవ్విస్తాడు, ఏడిపిస్తాడు, ÷ట్ చేస్తాడు, ఫ్యామిలీ కోసం ఆలోచిస్తాడు, అమ్మాయిని ప్రేమిస్తాడు, ఆమెను ద్వేషిస్తాడు, రొమాన్స్ చేస్తాడు..ఇలా అన్ని షేడ్స్ హీరో క్యారెక్టర్ లో ఉన్నాయి. విజయ్ ఈ సినిమాలో 360 డిగ్రీస్ క్యారెక్టర్ చేశాడని చెప్పవచ్చు. ఇది కేవలం ఫ్యామిలీ స్టోరీ మాత్రమే కాదు లవ్ స్టోరీ కూడా ఉంటుంది. 30 పర్సెంట్ ఫ్యామిలీ స్టోరీ, 70 పర్సెంట్ లవ్ స్టోరీ ఉంటుంది. మృణాల్ లక్కీ హీరోయిన్. సీతారామం, హాయ్ నాన్న సక్సెస్ తర్వాత ఫ్యామిలీ స్టార్ తో ఆమె హ్యాట్రిక్ అందుకోబోతోంది. దర్శకుడు పరశురామ్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడుతున్నాడు. ఇప్పుడు కూడా డబ్బింగ్, మిక్సింగ్ వర్క్స్ చేయిస్తున్నాడు. మా సంస్థలో విజయ్ తో తను చేస్తున్న సినిమాను సక్సెస్ చేయాలనే తపన పరశురామ్ లో ఉంది. ఈ సినిమాకు పనిచేసిన టెక్నికల్ టీమ్ కూడా ఎంతో ఇన్వాల్వ్ అయ్యింది. సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, ఎడిటర్ మార్తాండ్ వెంకటేష్, ఆర్ట్ ఏఎస్ ప్రకాష్, మ్యూజిక్ డైరెక్టర్ గోపీసుందర్..ఇలా వీళ్లంతా తమ బెస్ట్ ఇచ్చారు. మా సంస్థలో ఎన్నో ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ వచ్చాయి. ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ విషయంలో నా గురి తప్పలేదు. ఒక్క శ్రీనివాస కల్యాణం సినిమా మాత్రమే అనుకున్నంత ఫలితం రాలేదు. మన ఇండియన్ కల్చర్ లోనే ఫ్యామిలీ అంటే మనకొక విడదీయని అనుబంధం ఉంటుంది. అలాంటి కుటుంబానికి తను అండగా నిలబడి అభివృద్ధిలోకి తీసుకొచ్చేవారు ఎందరో ఉంటారు. అలాంటి వారంతా ఫ్యామిలీస్టార్స్ అని చెప్పడమే ఈ సినిమా ఉద్దేశం. అమెరికా లాగ మనం పదహారేళ్లకు పిల్లల్ని వారి దారిన వారిని వదిలేయం. రెండు మూడు తరాలు కలిసి ఉంటాయి. ఆ ఫ్యామిలీ వ్యాల్యూస్ ఈ సినిమాలో కనిపిస్తాయి. ఏప్రిల్ 5 నాకు ఎంతో స్పెషల్. ఆ రోజుతో దిల్ సినిమా రిలీజ్ తో నేను రాజు నుంచి దిల్ రాజు అయ్యాను. అప్పటి నుంచి మొన్నటి బలగం సినిమా వరకు మీరూ, ప్రేక్షకులూ ఎంతో సపోర్ట్ చేశారు. ఆ సపోర్ట్ ఇకపైనా కొనసాగాలి. మీడియా మిత్రులు వారి కుటుంబ సభ్యులతో ఒక గెట్ టు గెదర్ ఏర్పాటు చేస్తున్నాం. అలాగే మీడియా మిత్రుల ఫ్యామిలీస్ కోసం ఫ్యామిలీ స్టార్ స్పెషల్ షో అరేంజ్ చేస్తున్నాం. సినిమా ప్రమోషన్ లో భాగంగా ఎనర్జిటిక్ గా పాటలు పాడుతున్నా, డ్యాన్సులు చేస్తున్నా. అంతేగానీ స్క్రీన్ మీద నటించే ఆలోచన లేదు. విజయ్ హీరోగా మా సంస్థలో ఓ భారీ పాన్ ఇండియా మూవీ ఉంటుంది. దానికి స్క్రిప్ట్ రెడీ అయ్యింది. ప్రీ ప్రొడక్షన్ వర్క్ కు టైమ్ పట్టేలా ఉంది.

# మాస్ జాతర షురూ.. పుష్ప 2 అప్డేట్ వచ్చేసింది



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ మూవీ పుష్ప.. ది రూల్ సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా చెప్పినట్టే ఇవాళ సాయంత్రం 4:05 గంటలకు మాస్ జాతర షురూ అంటూ టీజర్ డేట్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 8న అల్లు అర్జున్ బర్త్‌డే సందర్భంగా చిత్ర టీజర్‌ను విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ పుష్పరాజ్ కాలి పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ ప్రకటనతో బన్నీ ఫ్యాన్స్ తెగ ఖుషీ అవుతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ తెరకెక్కిస్తున్న సీక్వెల్ ప్రాజెక్టులో కన్నడ భామ రష్మిక మందన్నామరోసారి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. శ్రీవల్లిగా డీగ్లామరైజ్‌డ్ రోల్‌లో కనిపించనుంది . పార్టు 2లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మరోసారి ఫస్ట్ పార్టును మించిపోయేలా అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేస్తున్నట్లు ఇన్ సైడ్ టాక్.




## కొత్త లుక్స్‌లో మహేశ్ బాబు

**రాజమౌళి సినిమా కోసమేనా అంటూ కామెంట్స్**



సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సెలబ్రిటీల్లో స్టార్ హీరో మహేశ్ బాబు ఒకరు. తాజాగా ఆయన షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇటీవలే 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన ప్రస్తుతం తదుపరి సినిమా షూట్ కోసం సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే స్టైలిష్ లుక్‌లో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. వాటిని చూసిన ఫ్యాన్స్ రాజమౌళి సినిమా కోసమేనా ఈ లుక్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. దీంతో ఎస్ఎస్ఎంబి 29 హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లోకి వచ్చింది. మరోవైపు మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో వార్త కూడా షేర్ అవుతోంది. దీనికి రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ కథను అందిస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. 'నాకు, రాజమౌళికి దక్షిణాఫ్రికా రచయిత విల్బర్ స్మిత్ నవలలు చాలా ఇష్టం. ఆయన రాసిన చాలా పుస్తకాలు చదివాం. వాటి ఆధారంగా ఈ సినిమా స్క్రిప్ట్‌లో కొన్ని సన్నివేశాలు రాశాం' అని అన్నారు. దీంతో మహేశ్ ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు. యాక్షన్ మూవీ కావడంతో ఈ సినిమాకు ఎక్కువ రోజులు ప్రీ-ప్రొడక్షన్ వర్క్ చేస్తోన్నారు. సినిమా కథకు తగినవిధంగా పాత్రలు, వాటి స్కెచ్‌లను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే కథా నేపథ్యానికి సంబంధించిన సెట్స్ డిజైన్ పైనా కసరత్తు చేస్తున్నట్లు టాక్. ఇక ఈ సినిమాలో మహేశ్ ఎనిమిది లుక్స్‌లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వాటికి సంబంధించి స్కెచ్‌లు పూర్తయ్యాయని సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌కు 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. గుంటూరు కారం'చిత్రంతో అలరించిన సూపర్‌స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళితో ఃూఓః29 సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే మహేష్‌పై ఫొటో షూట్ కూడా జరిగింది. త్వరలో షూటింగ్ మొదలవుతుందని ఇటీవల మహేశ్ ఓ వేదికపై వెల్లడించారు. ఆర్టిస్టులను ఫైనల్ చేసే పనిలో ఉన్నారు.. ఇక రెండు మూడు నెలల్లో షూటింగ్ పనులు మొదలయ్యే అవకాశాలున్నాయి.

## కిరణ్ అబ్బవరంతో హనుమాన్ ఏకర్స్ మూవీ ?



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరంకు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తోంది. ఆయన హీరోగా వచ్చిన గత సినిమాలేవి ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. చివరగా ఆయన హీరోగా వచ్చిన మూవీ రూల్స్ రంజన్. తమిళ దర్శకుడు జ్యోతి కృష్ణ తెరకె క్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. నిజానికి ఈ సినిమాపై చాలా ఆశలే పెట్టుకున్నాడు కిరణ్ కానీ, రిజల్ట్ మాత్రం మారలేదు. ఈ సినిమా విడుదలై ఆరు నెలలు గడుస్తున్నా మరో సినిమాను ప్రకటించలేదు కిరణ్. అయితే తాజాగా కిరణ్ అబ్బవరం సినిమా గురించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవు తోంది. హనుమాన్ మేకర్స్ అప్పట్లో కిరణ్ అబ్బవరంతో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్నారనే వార్తలు వైరల్ అయ్యాయి. ప్రీ ఇండిపెండెన్స్ బ్యాక్డ్రాప్ లో రానున్న ఈ సినిమాను భారీ తెరకెక్కించనున్నారు అనే టాక్ నడి చింది. కానీ, ఈ ప్రాజెక్టుపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఈ సినిమా ఉంటుం దా? ఉండదా? అనే అనుమానాలు తలెత్తుతు న్నాయి. ఇక హనుమాన్ మేకర్స్ విషయానికి వస్తే.. ప్రస్తుతం వారి చేతుల్లో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వాటిలో హనుమాన్ సీక్వెల్ జై హనుమాన్, అధీర సినిమాలు ఉన్నాయి. వీటితోపాటు మెగా హీరో సాయిధరమ్ తేజ్, నితిన్ లతో కూడా వరుస సినిమాలు ప్లాన్ చేస్తున్నారు. దీంతో ఇప్పట్లో కిరణ్ అబ్బవరం సినిమా ఉండకపోవచ్చు అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741